
fmpb

# మిత్రుల మిషనరీ సమాచారం

Volume 15 Issue 12 డిసెంబర్ 2025





# ప్రథమ పంక్తి

## వెలిగించడానికి వెలిగింపబడ్డాం

చీకటి లోకంలోనికి వెలుగు ప్రవేశించిన క్రీస్తు మొదటి రాకడైన క్రిస్మస్ ను మనం  సంతోషభరిత క్రైస్తవ సంప్రదాయాలతోనూ వేడుకగా జరుపుకుంటాం. ఈ తరుణంలో మనం వెలిగించే దీపాలు, ఈ లోకానికి వెలుగుయైన (యోహాను 8:12) క్రీస్తును ప్రతిబింబిస్తాయి. అలాగే, మన సత్క్రియల ద్వారా క్రీస్తు వెలుగును ప్రకాశింపచేయడానికి కూడా మనం పిలవబడ్డాం (మత్తయి 5:14-16). ఉపాధ్యాయ, శాస్త్రవేత్త, ప్రభుత్వ - ప్రైవేటు ఉద్యోగ, క్రీడా రంగాలకు చెందిన అనేకమంది వృత్తినిపుణులు  తరచుగా క్రైస్తవ సాక్షాన్ని బహిరంగపరిచే అవకాశాలను వినియోగించుకుంటూ ఉంటారు. అటువంటి వారిలో 2000 సెప్టెంబర్ 5వ తారీఖున బండప్ లో జన్మించిన జమీమా జెస్సికా రోడ్రిక్స్ కూడా ఒకరు. ఈమె తన సహోదరులైన హానోకు, ఏలీ తో కలిసి ముంబై మహానగరంలో పెరిగి, స్థానిక సెయింట్ జోసెఫ్ కాన్వెంట్ హై స్కూల్‌లోనూ, రిజ్వి కళాశాలలోనూ విద్యాభ్యాసం చేశారు. జూనియర్ క్రికెట్ కోచ్‌యైన తన తండ్రి శిక్షణలో అనేక ఆటల్లో ప్రావీణ్యాన్ని పొందారు. ఈమె క్రికెట్ ను ఎంచుకోవడానికి ముందు హాకీ ఆటలో రాష్ట్రస్థాయి క్రీడాకారిణి. ప్రస్తుతం ఈమె ముంబై జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తూ ఉంది మరియు ఢిల్లీ క్యాపిటల్స్ లో కూడా క్రికెట్ ఆడారు. 2022 ఆసియా క్రీడల్లో బంగారు పతకం సాధించిన, కామన్వెల్త్ క్రీడల్లో వెండి పతకం సాధించిన, 2022 మహిళా ఆసియా కప్  క్రికెట్ జట్టులో సభ్యురాలిగా ఉంటూ మన దేశానికి ప్రాతినిధ్యం వహించారు.

2024 వ సంవత్సరంలో బాంబే జింఖానా మైదానంలో నిర్వహించబడిన మతమార్పిడిల వ్యవహారంలో తన తండ్రికి సంబంధించి ఎటువంటి రుజువులు లేకపోయినా, అనేక సమాచార మాధ్యమాలలో బెదిరింపులు, అనుచిత వ్యాఖ్యలకు గురయ్యారు. తద్వారా ఎంతో భావోద్వేగాలకు, మానసిక వేదనలకు గురయ్యారు. అయినప్పటికీ ఆమె 2025 మహిళా క్రికెట్ ప్రపంచ కప్ సెమీఫైనల్ మ్యాచ్‌లో మిడిల్ ఆర్డర్ బ్యాటర్‌గా ఎంతో కీలక పాత్ర పోషించి జట్టుకు విజయాన్నందించారు. ఇదంతా అనేకుల నిశ్శబ్ద ప్రార్థనల ఫలితంగానే సంభవించింది. మ్యాచ్ అనంతరం ఆమె తన బృందానికి, కోచ్‌లకు, కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలుపుతూ బృందం నుండి తీసివేయబడిన సందర్భంలో తాను అనుభవించిన వేదనను, తాను ఎదుర్కొన్న బీదరికాన్ని, ఘనతలను బహిరంగంగానే అందరితో పంచుకున్నారు. తాను అలిసిపోయిన సందర్భంలో నిర్గమ 14:14 నుండి ప్రేరణను, బలాన్ని పొందానని ఆట అనంతరం కన్నీళ్లు విడుస్తూ సాక్ష్యమిచ్చారు. ఆ సందర్భంలో ఆమె -“నన్ను నేను మోసుకోలేని సందర్భంలో ఆయన నన్ను మోసారు”, “సాయంకాలమున ఎడ్పు వచ్చి రాత్రి యుండినను ఉదయమున సంతోషము కలుగును” అనే వాక్యాలను కూడా ఉటంకించారు. ఈ చీకటి ప్రపంచంలో జెమీమా లాంటి వ్యక్తుల ద్వారా క్రీస్తు వెలుగు ఆయన మహిమార్థమై సాక్ష్యంగా ప్రతిబింబిస్తూనే ఉంటుంది. జాతి కొరకు వెలుగుగా ఉండేటందుకు క్రీస్తు మనల్ని పిలిచారు కాబట్టి, ప్రతీ విశ్వాసి - ఎక్కడున్నా ఏం చేస్తున్నా, ఆయన మహిమార్థం తప్పక వెలగాలి. సవాళ్లు ఎదురుగా నిలిచి మన శాంతి సమాధానాలకు భంగం వాటిల్లినప్పుడూ, ఈ ప్రపంచంలోనికి ప్రవేశించిన ఆ దైవిక స్వరం నేటికీ మనల్ని బలపరుస్తూ మనల్ని నడిపిస్తుందనే ధైర్యాన్ని మనం కలిగి ఉండాలి. మరియు దేవుని కృపా వెలుగు వైపుకు మరొకసారి చూస్తూ, ఆయనయందు స్థిరమైన ధైర్యంతో కూడిన నిబద్ధతను నిలుపుకుంటూ, సంతోషానందాలతో ఈ శుభతరణాన్ని వేడుకగా నిర్వహించుకుందాం. తద్వారా మన చుట్టూ ఉన్న వాళ్ళందరూ క్రీస్తు అందించనున్న పరలోక జీవాన్ని, సంతోషభరిత నిరీక్షణను మనలో చూడగలుగుతారు.

– **మెర్సీ సెల్విన్**, సమాచార విభాగం

**మేమాయనవలన విని మీకు ప్రకటించు వర్తమాన మేమనగా- దేవుడు వెలుగై యున్నాడు; ఆయనయందు చీకటి ఎంతమాత్రమును లేదు.**
**I యోహాను 1:5**

**చిమ్మ చీకటితో నిండిన ఈ ప్రపంచానికి అత్యంత ప్రకాశవంతమైన వెలుగు, ఏకైక నిరీక్షణ- యేసుక్రీస్తు సువార్తయే**
**- డాల్లిన్ హెచ్ ఓక్స్**

**అంధకారములోనుండి వెలుగు ప్రకాశించును గాక అని పలికిన దేవుడే తన మహిమను గూర్చిన జ్ఞానము యేసుక్రీస్తునందు వెల్లడిపరచుటకు మా హృదయములలో ప్రకాశించెను.**
**2 కొరింథీ 4:6**

**దేవుడు సమస్తాన్ని వెలుగులోకి తీసుకొచ్చినప్పుడు, దేవుని ప్రణాళికలో నువ్వెంతటి ప్రాముఖ్యమైన వ్యక్తివో నీవే తెలుసుకుంటావు**
**- ఎ.డబ్ల్యు. టోజర్**

**మీరు పూర్వమందు చీకటియై యుంటిరి, ఇప్పుడైతే ప్రభువునందు వెలుగైయున్నారు. ఎఫెసీ 5:8**

## FRIENDS FOCUS

### Our Vision:

స్నేహితుల సౌవార్తిక ప్రార్థనా దళం ఒక స్వదేశీ సంస్థ. భారతదేశంలో సువార్త అందని ప్రజలకు ప్రభువైన యేసు సువార్తను ప్రకటించే ఒక మిషనరీ ఉద్యమం.

### Our Mission:

దేశమంతటా క్రైస్తవ సంఘం పక్షంగా సంఘ స్థాపనకై ఎఫ్.ఎమ్.పి.బి. కృషిచేస్తుంది. ఎఫ్.ఎమ్.పి.బి. వివిధ ప్రజా జాతులకు సంపూర్ణంగా సువార్త ప్రకటన చేస్తుంది. ఈ బృహత్తర లక్ష్యాన్ని సాధించడానికై సంఘాల, సంస్థల, కుటుంబాల, వ్యక్తుల ప్రార్థనా, ఆర్థిక సహకారాన్ని ఎఫ్.ఎమ్.పి.బి. ఆపేక్షిస్తుంది.

For remarks, recommendations and requests
feedbackfmpb@fmpb.org

FRIENDS FOCUS
*A monthly blossom of FMPB*

General Secretary
**Vijay Prasanna Isaac**

Publisher & Editor
**S. John Berlin**

**SUBSCRIPTION**
**Annual - Rs.100**
**Life - Rs.1500**

H.Q: 29, High School Road, Ambattur, Chennai - 600 053
Tel: +91-44-2657 0404 Fax: 2657 3353
Cell: 9444394342
E-mail: info@fmpb.org
Web site: www.fmpb.co.in

**Layout and Preparation:**
Communication Dept., fmpb

# ప్రధాన కార్యదర్శి కలం నుండి...

"నేను లోకమునకు వెలుగును, నన్ను వెంబడించువాడు చీకటిలో నడవక జీవపు వెలుగు గలిగియుండును". యోహాను 8:12

మన అంధకార లోకంలోకి పరలోక వెలుగు అడుగిడింది అని క్రిస్మస్ ప్రకటిస్తుంది. ఇదేదో కవితాత్మక భావుకత కాదు, ఇది మార్పులు తీసుకువచ్చే సత్యం. "మా హృదయాలు నీలో సేదదీరే వరకు మాకు విశ్రాంతి లేదు" అని ఆగస్టీన్ చెప్పిన మాటల్ని మనకు ఇవి గుర్తు చేస్తాయి. క్రీస్తు రాకడ ఇచ్చే విశ్రాంతి, ఏదో తళుక్కుమని ఒకసారి ప్రకాశించే కాంతిలా కాక, నిత్యత్వపు నిరంతర ప్రకాశం వలె నిరంతరం సేదదీరుస్తుంది ( యోహాను 1:9,14)

## 1 ఒక ప్రత్యక్షత, ఒక విమోచనలా అంధకారంలోకి చొచ్చుకు వచ్చింది ఆ వెలుగు.

వెలుగైన క్రీస్తు, మొదట తనను తాను ప్రత్యక్షపరచుకుంటాడు ఆ తరువాత విమోచిస్తాడు. ఆయన మన అంతరంగాలలో దాగున్న భయాందోళనలు, గర్వం, దురాశ, అవమానాల ను మొదట తేటతెల్లం చేసి, ఆ తరువాత తన కృపతో స్వస్థతనిస్తారు. అంధకారంలో జీవించడం అంటే వెలుగుకు దూరంగా ఉండే నిస్సహాయక గైర్హాజరు కాదనీ, అది చురుకైన బానిసత్వమని లేఖనాలు తెలియజేస్తాయి. "ఆ వెలుగు చీకటిలో ప్రకాశించుచున్నది గాని చీకటి దాని గ్రహింపకుండెను. " యోహాను 1:5. యెషయా అయితే ఆ నిరీక్షణా వెలుగుని ముందుగానే చూసాడు– "చీకటిలో నడుచు జనులు గొప్ప వెల ుగును చూచుచున్నారు. మరణచ్ఛాయ గల దేశనివాసుల మీద వెలుగు ప్రకాశించును." యెషయా 9:2.

భారతదేశంలో అయితే, ఈ ప్రత్యక్షత కుల ఆధారిత అణచివేత, లింగ ఆధారిత దోపిడీ, పేదరికం, ఆత్మీయ గందరగోళాలను గురించి శక్తివంతంగా తెలియజేస్తుంది. సి.యస్ లూయిస్ గారు దీని గురించి ఎంతో స్పష్టంగా– "నేను చూడడం వల ననే సూర్యుడు ఉదయించలేదు, నేను సమస్తాన్నీ చూడాలని సూర్యుడు ఉదయించాడు. క్రైస్తవ్యం కూడా అలాంటిదే అని నేను నమ్ముతున్నాను" అని ఎంతో స్పష్టంగా అన్నారు. మనల్ని సిగ్గుపరచడం కోసం క్రీస్తు మనలోని పాపాన్ని బహిరంగపరచరు, ఆయన మనల్ని తిరిగి సమకూర్చటానికి, క్రొత్తగా సృష్టించడానికి, పైకెత్తడానికి మాత్రమే ఆ విధంగా చేస్తారు (కీర్తన 107:14; లూకా 4:18).

ఈ విధమైన మిషన్ పిలుపు ఎంతో సరళమైంది మరియు గంభీరమైంది. అంధకారంలో మ్రగ్గిపోతున్న ప్రజల బాధను వింటూ, దయతో వారికై స్పందిస్తూ, వారికి క్రియారూపంగా– వాక్యసహితంగా సేవ చేస్తూ, వారికి మెల్లగా క్రీస్తు రక్షణా శక్తిని చూపడమే మిషన్ పిలుపు.

## 2 నిర్వహణ స్థాయి నుండి మిషన్ ను ఒక ఉద్యమ రూప గుర్తింపు స్థాయికి తీసుకువెళ్లాలనే పిలుపునిచ్చే వెలుగు

వెలుగును పొందినప్పుడు దాన్ని తప్పక ప్రసరింప చేయాలి. యేసు ఈ రెండు క్రియల్నీ విభజించలేనంతగా చేశారు. "మీరు లోకమునకు వెలుగైయున్నారు; వారియెదుట మీ వెల ుగు ప్రకాశింప నియ్యుడి." మత్తయి 5:14-16. భవంతుల్లో లేక వివిధ కార్యక్రమాల్లో వెలిగించే వెలుగు, ఆ వెలుగుని దాచిపెట్టే ఉద్దేశంతో వెలిగించినవి కావు. ఎప్పుడైతే విశ్వాస సంబంధిత సమాజాలు నిర్వహణారీతిలోకి వెళ్తాయో, అప్పుడు దేశాలు క్రీనీడల్లోకి వెళ్లిపోతాయి.

సౌఖ్యాల హద్దులను దాటి- పంపుతూ, క్రమశిక్షణ కలిగి ఉంటూ, ఉద్యమానికి సేవ చేసే విశ్వాసుల అవసరం మిషన్‌కు ఎంతో ఉంది. అంటే, సువార్త అందని జిల్లాలలో లేఖన ప్రాధాన్య బోధలకు సంబంధించిన లేక నాయకత్వ ఏర్పాటుకు సంబంధించిన సందర్భోచిత సంఘాలను స్థాపించాలి. ఎందుకంటే, అక్కడ క్రమ పద్ధతిలో అంధకారం వేళ్లూనుకుని ఉంది. కాబట్టి, దయాసహిత పరిచర్యతో ఆ ఆదిమ, దళిత సమాజాలను బలపరచవలసిన అవసరం ఎంతైనా ఉంది. మిషన్ ఎంపికలతో కూడిన పరిచర్య కాదు, అది క్రీస్తు పిల ుపని నిజంగా మోస్తున్న వారు అతి సహజంగా వ్యక్తపరిచే క్రియా పూర్వక సేవ.

## 3 సౌఖ్యాల హద్దుల్ని రూపాంతరత, ధైర్యం, దయలతో సవాలు చేసే వెలుగు

యేసు, శరీరధారియై అంధకార లోకంలోకి ప్రవేశించారు (యోహాను 1:14). ఆయన రూపాంతరతా పిలుపు, విరిగినలిగిన అణగద్రొక్కబడిన, ఏమాత్రం జ్ఞాపకానికి రాని సమాజాల చెంతకు మనం వెళ్లాలని తెలిపే దైవిక అసౌకర్యాత్మక పిలుపు.

దీని గురించి బోన్ హోఫర్ గారు ఇలా అన్నారు– "యేసు ఒక వ్యక్తిని పిలిచాడు అంటే, తనకై చనిపోవడానికి రమ్మని అతన్ని ఆహ్వానించినట్లే". దీనిని భారతదేశానికి వర్తింప చేసుకుంటే, అతి హింసాత్మక ప్రదేశాల్లోనూ, కళాశాల ప్రాంగణాలు, విద్యార్థుల మధ్య లేక వృత్తిపరమైన ప్రదేశాలలోనూ సాక్షులుగా నిలుస్తూ, అక్కడున్న అణగారిన వర్గాల ఉద్ధరణకై మన నైపుణ్యాలను వినియోగించి వారి ఉద్ధరణకై పరిశ్రమించడం.

నిజమైన సాక్ష్యం, ధైర్యం (1 పేతురు 3:15), దయ (యాకోబు 1:27) లతో కూడినదై ఉంటుంది. సువార్త వినబడడానికి ముందు– దయ, త్యాగం, ఆదరణ, నీతి న్యాయాలతో కూడినదై మొదటిగా కనపడాలి.

## 4 భారతదేశ భిన్నత్వంతో దర్శనాన్ని ఐక్యపరిచే వెలుగు

క్రీస్తు వెలుగు, భిన్నత్వాన్ని ఆదరిస్తుంది; అది సమస్తాన్నీ మార్చివేస్తుంది. ప్రకటన గ్రంథం ఒక ఆరాధనా దృశ్యాన్ని మన ముందుకు తీసుకొస్తుంది– "ప్రతి జనములోనుండియు ప్రతి వంశములోనుండియు ప్రజలలోనుండియు, ఆయా భాషలు మాటలాడువారిలోనుండియు..." ప్రకటన 7:9. భారతదేశం విభిన్న సంస్కృతులు, సాంప్రదాయాలు, భాషలు కలిగిన దేశం. అయినప్పటికీ అది సువార్తకు ఏమాత్రం ఆటంకం కాదు – అది రంగురంగుల సుందర క్రీస్తు చిత్రపటమౌతుంది.

సువార్త– ప్రతి భాష, ప్రతి సాంప్రదాయక రీతిలోనూ, ప్రతీ లయ, ప్రతీ జాతి ఆరాధన లోనూ పరిభాషయై ఉండాలి. ఎప్పుడైతే తెలుగు, తమిళ, హిందీ, బెంగాలీ భాషలకు చెందిన వివిధ తెగల విశ్వాసులు క్రీస్తుని ప్రతిబింబిస్తారో అప్పుడు ఏ సామాజిక– రాజకీయ స్ఫూర్తులూ వివరించనవసరం లేని సరిచేయనవసరంలేని ఐక్యతా సాక్ష్యం సాధ్యపడుతుంది.

## 5 ఒడిదుడుకుల్లో ఉన్న ఉద్యమానికి నిరీక్షణా ఊపిరిలూదే వెలుగు

హేరోదు క్రూరత్వం, మతపరమైన హింసలు మరియు అనేకుల మరణశిక్షలు సైతం క్రీస్తు వెలుగును ఆర్పలేకపోయాయి. "చీకటి ఆ వెలుగును అణచలేకపోయింది (యోహాను 1:5). రాజకీయ, మత– సమీకరణలు, పరపరిస్థితి, విపరీత భావోద్వేగాలు నిండి ఉన్న నేటి తరుణంలో వెలగాలన్నది ఆశా ప్రేరకం కాదు, అది నిశ్చయ రూపకం. "మన పని వెలగటం, దేవుని పని అంధకారాన్ని పారద్రోలడం" అని వాచ్మెన్ నీ గారు ఎంతో అందంగా తెలియజేశారు.

ఈ పిలుపు, ఓర్పుతో కూడిన సాక్షానికి, విఫలమైన చోట పశ్చాత్తాపం చెందటానికి, చూడలేని ఫలం కొరకు స్థిరంగా దేవుని వద్ద ప్రార్థించడానికైన వెలుగు సంబంధిత పిలుపు. మన స్థిర నమ్మిక, సంఖ్యల మీదనో లేక ప్రభావితం చేసే పరిస్థితుల మీదనో కాక క్రీస్తు విమోచన మరియు కదల్చజాలని ఆ నిజ దైవ రాజ్యం పైన ఉంచాలి.

## 6 మిషన్ సహిత క్రిస్మస్ అంటే, మనం వెలగాలి; ఎందుకంటే మనం వెలుగును సృష్టించలేం కాబట్టి.

ఈ వెలుగుని మనం స్వంతంగా తయారుచేయలేం.ఎందుకంటే, యేసే – "నాకు వేరుగా ఉండి మీరు ఏమీ చేయలేరు" (యోహాను 1 5:5) అని అన్నారు. మనలో ఉండే వెలుగు, రేడియం వెలుగు లాంటిది. ఎప్పుడైతే వెలుగు ఆ రేడియంపై పడుతుందో, అప్పుడే అది ప్రకాశిస్తుంది. ఆయన వెలుగు మనపై ప్రసరించినప్పుడే మనము తేజరిల్లగలం (యెషయా 60:1).

సమర్పించుకున్న జీవితాల ద్వారానే నిరంతరం నిలిచి ఉండే ఫలాలు ఫలిస్తాయని ఎమీ కార్ మైకేల్, కోరి టెన్‌బూమ్ ల జీవితాలు మనకు సాక్షమిస్తాయి. సుదూర రహస్య ప్రదేశాలలో, ప్రార్థనలో, వాక్యంలో, పరిశుద్ధతలోనే మిషన్ ప్రారంభమవుతుంది. వెలుగును గ్రహించినప్పుడే మనం ఆ వెలుగు సంబంధిత స్వస్థత, నీతి న్యాయాలు, బోధన, ప్రత్యక్షతల ను ప్రతి గ్రామానికి ప్రతి తెగకు, ప్రతి తరానికి ప్రసరింపచేయగలం. ఆ వెలుగును గూర్చి వారికి తెలియజేయగలం (యెషయా 49:6; హబక్కూకు 2:14)

భారతదేశం వెలుగును పొంది, నిరీక్షణని వేడుకగా నిర్వహించుకోబోతున్న ఈ తరుణంలో – "ఆ స్వేచ్ఛా స్వర్గంలోనికి నా దేశాన్ని జాగృతం చేయి ప్రభూ" అంటూ విలపించిన ఠాగూర్ ప్రార్థనను జ్ఞాపకం చేసుకుందాం. భయరహిత, సత్య కాంక్ష జాగృత దేశం కై ఠాగూర్ కలలు కన్నాడు. వెలుగు ఇప్పటికే వచ్చి ఉన్నది కాబట్టి, ఈ జాగృతి నిజరూపం దాల్చనున్నదని క్రిస్మస్ ప్రకటిస్తోంది.

వెలుగుకై ఆకాంక్షిస్తూ విలపించిన ఠాగూర్ కవితా దీపాన్ని, నిరీక్షణకై గుసగుసలాడుతున్న ప్రతీ మానవ హృదయాన్నీ నిజ వెలుగైన క్రీస్తు నిండు వెలుగుతో తప్పక నింపుతారు. విద్య రూపుమాపలేని, రాజకీయాలు తీసివేయలేని, ఆచారాలు శుద్ధి చేయలేని ఆ అంధకారాన్ని– క్రీస్తు వెలుగు పారద్రోలుతుంది.

మనమిందాక చెప్పుకున్నట్లు, మనం వెలుగును సృష్టించలేము కాబట్టి, ఆ వెలుగును ప్రతిబింబింపజేద్దాం మరియు ఈ క్రిస్మస్ తరుణంలో ప్రతి క్రీస్తు అనుచరుడూ తన కుటుంబాల్లో, తన వృత్తి ప్రదేశాలలో, తమ గ్రామాలు, పట్టణాలలో సువార్త అందని ప్రతీ వ్యక్తి వద్ద తన వెలుగును తప్పక ప్రకాశింపజేయాలి.

మన హృదయాంతరాల్లో ఉన్న కోరికలు, భారతదేశ రక్షణ కై చేస్తున్న పరిశోధనలు, లేఖనాల వాగ్దానాలు ఒక్కపశ్చాత్తాపంతో నెరవేరును గాక!


సంవత్సరాంతపు చిట్టచివరి రోజుల్లో నిలిచి ఉన్న మనం, మన హృదయాలను ఒక్క క్షణం కృతజ్ఞతాపూర్వక భయభక్తులతో నిలిపి ఉంచుదాం. మన కన్నీళ్లు, కష్టాలు, శోధనలు, విజయాల మధ్య దేవుడు తన విశ్వసనీయతను, భద్రతను, కాపుదలను, పోషణను  ఎఫ్ఎంపిబిపై వెదజల్లుతూ తన కృపాహస్తాలతో ముందుండి నడిపించారు. ఎబినేజరు, మన సాక్ష్యమైయి ఉన్నాడు. “యింతవరకు యెహోవా మనకు సహాయము చేసెను”(1 సమూ 7:12)

సువార్త పరిచర్యలో నా ప్రియ భాగస్తులారా, మీ నిరంతర ప్రార్థనలు, త్యాగభరిత సమర్పణలు, అచంచల సహాయ సహకారాలు అందించిన మీ అందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మన మిషనరీలకు, వారున్న కష్ట సమయంలో మీరు చూపిన ప్రేమయే నిజంగా వారికి వెన్నుదన్నై ఉంటోంది. వారు కలిసిన ప్రతీ ఆత్మ, అడుగు పెట్టిన ప్రతీ గృహం, మార్చిన ప్రతీ గ్రామం మీ, మన అందరి విశ్వాస ఫలమై ఉన్నది. ఇక ఇప్పుడు క్రిస్మస్ తరుణం ఆసన్నమైనందున, అది మనందరిని అంధకారంలోకి ప్రవేశించిన వెలుగైన క్రీస్తైనందున, అది మనమందరనీ మరలా తగ్గింపు అనే ఆ పశువుల తొట్టి వద్దకు తీసుకుని వస్తోంది. ఆ వెలుగు మన హృదయాలను, మన ఇళ్లను నింపును గాక! ఆయన శాంతి సమాధానాలు మీ అందరికీ కావలి ఉంటూ మిమ్మల్నందరిని సంతోషాలతో బలపరుచును గాక!

మన దేశంలో పరిచర్య చేస్తున్న ప్రతీ మిషనరీ తరఫున మీకు, మీ కుటుంబ సభ్యులందరికీ లోతైన మరియు ప్రార్థనాపూర్వక హృదయపూర్వక క్రిస్మస్ మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. 2026వ సంవత్సరంలో అడుగుపెట్టబోతున్న మనకు-“”యెహోవా నిన్ను నిత్యము నడిపించును. క్షామకాలమున ఆయన నిన్ను తృప్తిపరచి నీ యెముకలను బలపరచును” (యెషయా 58:11) అనే వాగ్దానం ప్రకారంగా, అపజయ మెరుగని ఆ క్రీస్తు వెలుగు మనల్ని నడిపించడం మాత్రమే కాక, లోతైన విధేయతతో ఆయన మిషన్ పట్ల నిబద్ధతకై మనల్ని బలవంతం చేయను గాక! ఆ వాగ్దానం ప్రకారమే, పరిచర్యలో మనం ఎదుర్కొంటున్న అతి క్లిష్టమైన పరిస్థితులు మరియు విపత్కర ప్రాంతాల్లో సైతం దేవుడు ఫల భరితమైన మరియు శాంతి సమాధానాలతో కూడిన పరిచర్యనూ మనకు అనుగ్రహించును గాక! మన మిషనరీలు అందరి కొరకు నిరంతరం మీ ప్రార్థనలను కోరుతున్నాను.

“నిజమైన వెలుగు ఉండెను; అది లోకములోనికి వచ్చుచు ప్రతిమనుష్యుని వెలిగించుచున్నది.” (యోహాను 1:9)

ఆయన సేవలో,



**రెవ విజయ్ ప్రసన్న ఐజక్**
ప్రధాన కార్యదర్శి

## మిషనరీ ప్రతిష్టాపన



**2025 అక్టోబర్ 26వ తారీఖున, కాకినాడలోని ఇమ్మానుయేల్ బెన్నీ గారి చర్చి నందు భారతదేశంలోని మారుమూల ప్రాంతాల్లో పరిచర్య చేస్తున్న 5 గురు మిషనరీలను దైవ మహిమార్థం పరిచర్యకై ప్రతిష్టించడం జరిగింది. ఈ మిషనరీలకు సహాయ సహకారాలు అందించడానికి ముందుకు వచ్చిన చర్చిలకు, వ్యక్తిగత సహకారులను బట్టి దేవుని స్తుతిస్తున్నాం.  దేవునికే మహిమ కలుగును గాక!**

**– పాస్టర్ శామ్ బెన్ని, గౌరవ మొబిలైజేషన్ కార్యదర్శి, కాకినాడ**

# కటిక చీకటిలో నుండి

# ఆశ్చర్యకరమైన ఆయన వెలుగులోకి

"నా జీవితం తెరిచిన పుస్తకం"అని చాలామంది అనడాన్ని మనం వింటూ ఉంటాం. దేవుని సేవకులు, విశ్వాసులలో సైతం అనేకమంది తమ పారదర్శక, యదార్థ జీవితాల గురించి నొక్కి వక్కాణించడం కోసం ఇటువంటి మాటల ను ఎంతో ధైర్యంగా పలుకుతూ ఉంటారు. ఆయా వ్యక్తుల జీవితాలు పైకి ఎంతో పవిత్రంగా, పరిశుద్ధంగా కనపడుతూ ఉన్నప్పటికీ వారి హృదయాంతరాల్లోని మారుమూల ప్రాంతాలలో చిమ్మ చీకటి ఇంకా ఉండే ఉంటుంది.

మన జీవితమనే పుస్తకంలోని కొన్ని పేజీలను చదవడానికి మనము ఎవరినీ అనుమతించం-అవి ఎంతో బాధాకరమైన, విఫలమైన, నిరాశాకర లోతైన జ్ఞాపకాలు. మన హృదయంలోని చీకటమయ మూలలకు వాటిని తోసేస్తాం. సిగ్గు, జిగుప్స లు కలిగించే పాపభరిత రహస్యాలను మనం మన ప్రియులు నుండి కొన్నిసార్లు దేవుడు నుండి సైతం దాచి వేయడానికి ప్రయత్నిస్తాం. కొన్నిసార్లు ఆ నల్లటి నీడలున్న ప్రదేశాలు, దైవ వాక్యం బయటపరిచే వరకు మనకు సైతం తెలియవు. ఎప్పుడైతే దైవ వాక్యం వాటిని చూపిస్తుందో, అప్పటికి హృదయాంతరాల్లో లోతుగా వేళ్లూనుకున్న ఆ అపవిత్ర వైఖరులు అలవాట్లను పెకలించివేయడం ఎంతో కష్టతరమౌవుతుంది.

వంకర తిరిగిన విలువలు, అప్రధాన అంశాలకు విలువనిచ్చే ఈ ప్రపంచంలో మానవజాతి మరింత చీకట్లోకి వెళ్ళిపోతూ ఉంది. ఒకానొక సందర్భంలో మ్యాక్స్ లుకాడ గారు, మానవజాతిని ఒక లోతైన గుహలో జీవించే సంఘంగా అభివర్ణిస్తూ, "వారు మిణుకు మిణుకుమని వెలిగే ప్రతీ వెలుగురేఖకూ దూరంగా వెళ్లిపోయే సమాజమనీ తెలిపారు. అయినప్పటికీ దేవుడు తన నిబంధనా కృపలో చీకటిని పారద్రోలడానికి అన్నట్లుగా నీతి న్యాయాలతో నిండి ఉన్న స్త్రీ- పురుషులు, ప్రవక్తలు అనే వెలుగు శిఖలనూ పంపిస్తూ ఉన్నారు. అయితే ఆ చీకటి గుహలో ఉన్న సమాజం ఆ వెలుగును నిరాకరిస్తూ, వారిని హింసిస్తూ, వారిని చంపుతూ ఉంది. చిట్టచివరికి ఆ వెలుగు, తానే ఆ చీకటిలోకి దిగి వచ్చింది" అని అన్నారు.

వెలుగనేది లేకపోతే, ఎదుగుదల, పరిశుద్ధత దిశ, స్పష్టతలు ఉండవు. దేవుని వాక్యంలో వెలుగు సత్యానికి, పరిశుద్ధతకు, పారదర్శకతలకు గుర్తుగా సూచించబడుతూ ఉంటుంది. చీకటైతే- పాపానికి, అజ్ఞానానికి దేవుని నుండి వేరుపరచటానికీ గుర్తుగా వాడబడుతూ ఉంటుంది.

యేసు ఈ లోకానికి వెలుగును తీసుకురాలేదు, ఆయనే వెలుగు. ఆయనే ఆత్మీయ వెలిగింపుకు పరిపూర్ణ వనరు.

వెలుగైన యేసు, పాపం అజ్ఞానంతో కప్పబడిన ఈ ప్రపంచంలోనికి ప్రవేశించి, అంధకారం నుండి బయటకు వచ్చి సత్యమనే వెలుగులో నడవమని ప్రజలకు పిలుపు నిస్తున్నారు. అయితే విషాదకరమైన విషయం ఏమిటంటే, "ఆయన తన స్వకీయులయొద్దకు వచ్చెను; ఆయన స్వకీయులు ఆయనను అంగీకరింపలేదు." యోహాను 1:11. అంటే నిజమైన వెలుగు వెలుగుతూ ఈ లోకంలోకి వచ్చినప్పటికీ అంధకారం దాన్ని గ్రహించి స్వీకరించలేదు.

అపో. యోహాను తన సువార్తలో యేసు, నేనే అని ఏడుసార్లు చెప్పిన గొప్ప విషయాలను నమోదు చేశారు. వాటిలో యోహాను 8:12 లో యేసు ప్రకటించిన- "నేను లోకమునకు వెలుగును, నన్ను వెంబడించువాడు చీకటిలో నడువక జీవపు వెలుగుగలిగి యుండునని వారితో చెప్పెను" అన్నమాట ఒకటి. బైబిల్ వ్యాఖ్యానకర్తయైన జాన్ స్టాట్ గారు యోహాను పత్రికల్లోని ఈ మాటను, ప్రకటన గ్రంథంలోని దేవుని వెలుగుతో అనుసంధానించారు.



“దేవుని గూర్చిన అనేక అత్యద్భుతమైన సూచన, ప్రకటనల్లో నేను వెలుగును అని చెప్పిన వాటికంటే అత్యున్నతమైన ప్రకటన ఏదీ లేదు. ఎందుకంటే, దేవుడు కలిగియున్న వెలుగు అనే ఆ స్వభావమంతటి సత్యమంతటి సత్యం ఏదీ లేదు. ఎందుకంటే వెలుగు నిరంతరం వెలుగుతూనే ఉంటుంది, ఆ వెలుగు వెలిగే తత్వం ఆయన నుండి పరిపూర్ణ పవిత్రతను, ఉచ్చరింపశక్యం కాని ఆయన మహాత్మ్యాన్ని ప్రచురపరుస్తూ ఉంటుంది.

గుడారాల పండుగ సందర్భంలో సొలోమోను మండపంలో నిల్చున్న సమయంలో యేసు ఈ మాటలు పలికారు. ఆయన ఈ మాటలు పలుకుతున్నప్పుడు యెరుషలేం దేవాలయంలోని గొప్ప దీపాలు ఆయన చుట్టూ ప్రజ్వలిస్తూ ఉన్నాయి. అయితే అరణ్య ప్రాంతంలో నుండి, చీకటిలో నుండి ఇశ్రాయేలీయుల ను నడిపిన గొప్ప వెలుగు ఆయన. అందుకే యేసు మీ పితరులను నడిపించిన వెలుగును నేనే అని అర్థమిచ్చే రీతిగా ఈవిధంగా ప్రకటించాడు.

క్రీస్తు, మన అంధకారంలోకి ప్రవేశించి, మనల్ని నడిపించే వెలుగు జ్యోతి అయ్యారు. మన గందరగోళంలో మనల్ని కలుసుకుని, మన పాపాలు, మన బాధల్ని గ్రహించి “రా, నన్ను అనుసరించు” అని మనల్ని పిలిచారు. నేను మీ గందరగోళంలో మిమ్మల్ని అర్థం చేసుకుంటాను, మిమ్మల్ని పాపం నుండి నీతిమత్వం వైపుకు, అంధకారం నుండి వెలుగు వైపుకు, బాధల నుండి మహిమ వైపుకు మళ్ళిస్తాను అని అంటున్నారు. ఆయన వెలుగు రేఖల వెలుగు నుండి ఏ లోతైన చీకటీ తప్పించుకోజాలదు.

ఎప్పుడైతే మనం ఆ వెలుగులో స్థిరపడతామో– పాపాపరాధ బాధల నుండి విమోచకులమవుతామో, అప్పుడు కృప చేత నూతనీకరించబడి ఇతరుల కొరకు వెలుగును ప్రతిబింబించే వారమవుతాం. మత్తయి 5:14 మనకు “మీరు లోకమునకు వెలుగై ఉన్నారు” అని తెలియజేస్తుంది కదా! ఇది ఎంతటి అసాధారణమైన ఆధిక్యతయో కదా!! మనం వెలుగుకు మూలం కాదు, మనం వెలుగుచేత వెలిగింపబడిన చిరు దీప వెలుగు ప్రతిబింబాలం. ఆయన చేసిన గొప్ప కార్యాలు, నీతిమంతులుగా జీవిస్తున్న మన జీవితాలు, సత్యం పట్ల మనకున్న ప్రేమల ద్వారా చీకటితో నిండిన ఈ ప్రపంచంలో వెలుగు దివ్వెల వలె ప్రకాశిస్తూ ఆయనకు మహిమ తెచ్చే చిరుదివ్వెలమే మనం.

క్రీస్తులో నడుస్తూ, ఆయన నుండి బలాన్ని పొందుతూ, వెలుగుకు మూలమైన ఆయన్నుండి వెలుగును పొంది వెలిగి ంపబడుతూ, ముందుకు కొనసాగుతున్న మనం, ఆయన పరిశుద్ధ సౌందర్య వెలుగుతో వెలిగించబడితే మనం సైతం ద్విగుణీకృతంగా వెలుగొందుతాం.

చివరిగా, ఆయన పిల్లలుగా ఆధిక్యత పొందిన మనం, ఆయన గొప్పతనాన్ని కూడా ప్రకటించడానికి పిలవబడ్డాం. పేతురు 2:9 – “అయితే మీరు చీకటిలో నుండి ఆశ్చర్యకరమైన తన వెలుగులోనికి మిమ్మును పిలిచిన వాని గుణాతిశయములను ప్రచురముచేయు నిమిత్తము, ఏర్పరచబడిన వంశమును, రాజులైన యాజకసమూహమును, పరిశుద్ధ జనమును, దేవుని సొత్తయిన ప్రజలునై యున్నారు” అని మనకు జ్ఞాపకం చేస్తూ ఉంటుంది.

చీకటి నుండి ఆశ్చర్యకరమైన ఆయన వెలుగులోకి పిల వబడ్డ మనం, ఆ వెలుగుని మనతో మాత్రమే దాచుకోక, మనం మాట్లాడే ప్రతిమాట, క్రియలలో ఆ వెలుగును ప్రకాశింపచేద్దాం. మనలో ఉన్న ఆయన వెలుగును మన చుట్టూ ఉన్న వారిలో పట్ల కూడా ప్రకాశపనిద్దాం. తద్వారా బాధలలో ఉన్న వారికి స్వాంతనను, తప్పిపోయిన వారికి తండ్రి ఇంటి మార్గాన్ని చూపించే వెలుగు అవుదాం. ఎప్పుడైతే అలా నడుస్తామో, మనము ఆ వెలుగుని ప్రతిబింబించడం మాత్రమే కాక నేను ఈ లోకానికి వెలిగై ఉన్నాను అని చెప్పిన క్రీస్తుకు సజీవ సాక్షులమవుతాం.

క్రిస్మస్ తరుణం అతి సమీపంగా ఉన్న నేటి సమయంలో, బెత్లెహేము నగరంలో చీకటిని తరిమిన ఆ వెలుగును జ్ఞాపకం చేసుకుందాం. చీకటి, నిరాశతో నిండిన ఈ ప్రపంచాన్ని తరిమివేసింది ఆకాశంలోని నక్షత్రాలు కాదు – పశువుల తొట్టిలో పడుకుని ఉన్న దైవ వెలుగైన యేసుక్రీస్తే. ఆ బాల యేసు ఒకానొక రోజున ఈ లోకానికి వెలుగు నేనే అని చెప్పనున్నాడు.ఆయన ఈ ప్రపంచ మానవ చరిత్రలోకి మెల్లగా వచ్చి, మహిమలో కాక పొత్తి గుడ్డలలో చుట్టబడి ఉన్నాడు. ఆకాశం వెలుగుతో నింపబడి ఉంటాన్ని పశువుల కాపరులు చూశారు – జ్ఞానులు వెలుగుతున్న తారను వెంబడించారు. దేవుని వెలుగు మన మధ్య వశించడానికి వచ్చిందనడానికి చిహ్నాలు ఇవే. క్రీస్తు వెలుగు అందలేని ఎత్తులోనో లేక సుదూరంగానో లేదు అది ఎంతో దగ్గరగా, వ్యక్తిగతంగా అందుకోగల దగ్గరగా ఉంది. ఎంతో శక్తివంతంగా అది మన హృదయాంతరాల్లోని ప్రతి చీకటినీ తరిమివేగలదని క్రిస్మస్ అనే క్రీస్తు వెలుగని మనకు జ్ఞాపకం చేస్తుంది. క్రీస్తు పుట్టుకను వేడుకగా నిర్వహించబోతున్న మనం, బెత్లెహేములోని ఆ వెలుగును చూసి ఆనందించడం మాత్రమే కాక, దాన్ని వ్యక్తిగతంగా స్వీకరిద్దాం! అలాగే మన జీవితాల్లో వెలుగుతున్న ఆ క్రీస్తు వెలుగును పాపభీతి మరియు చీకటిలో ఉంటూ నిరీక్షణతో ఎదురుచూస్తున్న ఈ ప్రపంచానికి మన ద్వారా ఆ వెలుగును ప్రతిబింబించి మనమూ చిరు క్రీస్తులై వెలుగుదాం.

**– కె. ప్రశాంత్ కుమార్,** విశ్రాంత మిషనరీ, ఎఫ్ఎంపిబి

# చర్చ్ ఆఫ్ నార్త్ ఇండియా మోడరేటర్ మరియు ఉప మోడరేటర్ గార్లతో భేటీ



2025 నవంబర్ 6వ తారీఖున, చర్చ్ ఆఫ్ నార్త్ ఇండియా సంచాలకులైన ఘన రెవ డాక్టర్ పారితోష్ కాన్నింగ్ గారిని సిఎన్ఐ ప్రధాన కార్యదర్శి రెవ అజిత్ కుమార్ గారితో కలిసి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. సంఘం మరియు మిషన్‌ల మధ్య సన్నిహిత సంబంధబాంధవ్యాలని పెంచాలని గొప్ప దర్శనం, జిజ్ఞాసులను వారిద్దరు కలిగి ఉన్నారు. సిఎన్ఐ ఉన్నత బాధ్యతలలో ఉన్న వీరిద్దరూ ఉత్తర భారత దేశంలోని ఎఫ్ఎంపిబి మరియు ఇతర మిషన్లకు సంబంధించిన క్రైస్తవులను బలపరచడానికి ఎంతో ఆసక్తి చూపారు. కాన్నింగ్ గారు సీఎన్ఐ-కలకత్తా బిషప్ గా పరిచర్య చేస్తూ ఈ సంవత్సరం సీఎన్ఐ సంచాలకులుగా నియూతులయ్యారు. కలకత్తాలోని ఆక్స్ఫర్డ్ బ్రదర్ హుడ్ మినిస్ట్రీ లో పుట్టి పెరిగిన వీరు, క్రైస్తవ విశ్వాసం, సేవ, పరిచర్యలను క్రైస్తవ ఆచార సంబంధిత క్రమశిక్షణలను ఎంతో కాలం ముందుకు కొనసాగించగలరని భావిస్తున్నాం.

భారతదేశమంతటా, సమాజంలో అణగారిన వర్గాలలో జీవిస్తున్న అనేకమంది జీవితాలను స్పృశిస్తూ ఉత్సాహవంతంగా ముందుకు కొనసాగుతున్న ఎఫ్ఎంపిబి పరిచర్యను, దాని ప్రభావాన్నీ వారు ఎంతో కొనియాడారు. ఉత్తర భారత దేశంలో ఎఫ్ఎంపిబి వారు చేస్తున్న పరిచర్యలో సహభాగస్వామ్యంగా ఉండాలనే ఆకాంక్షను ఎప్పటినుండో తాను కలిగి ఉన్నానని వారు తెలియజేశారు.



వ్యవస్థీకృత అవగాహన ద్వారా ఎఫ్ఎంపిబి మరియు సిఎన్ఐలు పరిచర్యలో మరింత సన్నిహితంగా ముందుకు కొనసాగగల అనేక అంశాల గురించి మేము చర్చించాం. పరిచర్యను మరింత విస్తరించేందుకై ఎఫ్ఎంపిబి వారు మిషనరీ దర్శనాన్ని సీఎన్ఐ ఆధ్వర్యంలో ఉన్న అన్ని సంఘాలలో వివరించడం ద్వారా దైవిక పరిచర్యను ముందుకు తీసుకువెళ్లేందుకై ఒకరితో ఒకరం ప్రాథమిక అంగీకారానికి వచ్చాం. ఎఫ్ఎంపిబి నాయకులు, సీఎన్ఐ పాస్టర్లు మరియు ఇతర మిషన్లకు చెందిన నాయకులతో కలిసి క్రైస్తవ నాయకుల కాన్ఫరెన్సులను క్రమంగా నిర్వహించాలని ప్రణాళీకరిస్తున్నాం, తద్వారా ఉత్తర భారత దేశంలో పరిచర్య మరియు సంఘాల శక్తి సామర్థ్యాలు ఇనుమడించగలవు.

అలాగే, నేను సిఎన్ఐ గుజరాత్ డయోసిస్ బిషప్ గారు మరియు ఉప సంచాలకులైన ఘన రెవ డా సిల్వాన్స్ ఎస్ క్రిస్టియన్ గారిని కూడా ఫలభరితమైన భేటీలో కలవడం జరిగింది. గుజరాత్ రాష్ట్రంలో ఎఫ్ఎంపిబి పరిచర్యను మరింత గొప్పగా ముందుకు తీసుకువెళ్లడానికై ఆయన ఎంతో ఆసక్తిని చూపారు. గుజరాత్ రాష్ట్రంలో ఎఫ్ఎంపిబి వారి 200 చర్చిలను గుజరాత్ సిఎన్ఐ డయోసిస్‌లో ఏకీకరణ చేయాలనే గొప్ప నిర్ణయాన్ని ఇప్పటికే ఎఫ్ఎంపిబి వారు తీసుకోవడం జరిగింది. గుజరాత్ రాష్ట్రంలో ఎఫ్ఎంపిబి వారి 50 సంవత్సరాల పరిచర్యా వార్షికోత్సవాన్ని వేడుకగా నిర్వహించబోతున్న ఈ తరుణంలో, సీఎన్ఐ గుజరాత్ డయోసిస్ వారితో అనేక సహ భాగస్వామ్య కార్యక్రమాలను నిర్వహించాలనుకుంటున్నాం. ఉపసంచాలకుల వారు, మిషన్ భాగస్వామ్యం మరియు సామాజిక మార్పులు తీసుకురావడంలో నిబద్ధత గల ఆచారయోగ్య, ఉపయుక్తకరమైన వ్యక్తి.

ఎఫ్ఎంపిబి- సంఘాల ద్వారా ప్రార్థనాపూర్వక నిబద్ధతలతో కూడిన కార్యక్రమాలు నిర్వహిస్తూ మన దేశంలో అత్యద్భుత కరమైన మార్పులు తీసుకురావడానికి ఎంతో కృషి చేస్తూ ఉంది.

– **జాన్ సామ్యూల్**, అధ్యక్షులు ఎఫ్ఎంపిబి

# యవ్వనస్థుల కూడికలు

# మిషన్ ఫీల్డ్‌లలో

**వివిధ ప్రదేశాలలో నిర్వహించబడిన యవ్వనస్థుల ప్రార్థనా కూడికలను బట్టి దేవుని స్తుతిస్తున్నాం.**

## హుబ్లీ ప్రాంతం



ఇక్కడ నిర్వహించబడిన యవ్వనస్థుల కూడికలలో, సిబ్బంది మరియు ఇతరులతో సహా 240 మంది పాల్గొన్నారు. చేరివచ్చిన 190 మంది యవ్వనస్థులలో 22 మంది యవ్వనస్థులు తమను తాము పరిచర్యకు సమర్పించుకున్నారు.

## కోలార్ ప్రాంతం



ఇక్కడ నిర్వహించబడిన యవ్వనస్థుల కూడికలలో, సిబ్బంది మరియు ఇతరులతో సహా 140 మంది పాల్గొన్నారు. చేరివచ్చిన 110 మంది యవ్వనస్థులలో ఇద్దరు యవ్వనస్థులు తమను తాము పరిచర్యకు సమర్పించుకున్నారు.

## దుమ్కా ప్రాంతం



2025 అక్టోబర్ మొదటి వారంలో దుమ్కా లో నిర్వహించబడిన యవ్వనస్థుల ప్రార్థనా శిబిరానికి సుమారు 900 మంది యవ్వనస్థుల హాజరయ్యారు. వీరిలో అనేకులు తమను తాము సంపూర్ణకాల పరిచర్యకు సమర్పించుకున్నారు ఈ మధ్యకాలంలో నిర్వహించబడిన అనేక కార్యక్రమాలు మరియు ఈ యవ్వనస్తుల కూడికను బట్టి దేవునికి కృతజ్ఞతా స్తుతులు చెల్లిస్తున్నాం. కుమారి ఇన్లిత్, శ్రీ. ఆంటో(ఈసి సభ్యులు) చెన్నై నుండి వచ్చిన శ్రీ.ఇమ్మానుయేల్ గార్లు మరియు స్థానిక మిషనరీలు ఎంతో ప్రభావంత నాయకత్వ నడిపింపు, నిబద్ధతలతో నిర్వహిస్తున్న అనేక కార్యక్రమాలు మరియు ఈ యవ్వనస్థుల కూడికలను బట్టి దేవుని స్తుతిస్తున్నాం.

ప్రస్తుత పరిస్థితుల్లో రక్షణ అనుభవం మరియు సంపూర్ణకాల మిషనరీ నిబద్ధత కలిగిన అనేకమంది యవ్వనస్థుల అవసరత ఎంతో ఉంది. సంతాళ్ ప్రజా సమూహంలో దేవుని యందు భయభక్తులు, నిబద్ధత కలిగిన అనేక మంది విశ్వాసులు ఉన్నారు. వారి సమాజంలో సామాజిక- ఆర్థిక- ఆత్మీయ మార్పులు వచ్చుటకై దేవుని ప్రార్థించగలరు.

సంతాల్, మాల్టో ప్రజా సమూహాలలో- ఐఏఎస్, ఐపిఎస్, ఐఎఫ్ఎస్, డాక్టర్, ఇంజనీర్ మరియు ఇతర వృత్తులలో పనిచేస్తూ మిషనరీ పరిచర్య చేసే అనేకమంది యవ్వనస్థులను దేవుడు లేపుటకై ప్రార్థించగలరు. అటువంటి వారికి సహాయ సహకారాలు అందించడానికి ఎఫ్ఎంపిబి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంది.

## కప్రాడా (పెయింట్ ప్రాంతం)

అక్టోబర్ 21, 22 తారీకుల్లో నిర్వహించబడిన యవ్వనస్థుల కూడకకు ఆశించిన రీతికంటే మిన్నగా స్పందన వచ్చింది. ఈ యవ్వనస్థుల కూడికకు 613 మంది బాలికలు, 549 బాలురు మరియు యవ్వనస్తుల బృంద నాయకులతో కలపుకొని మొత్తంగా సుమారు 1200 మంది పాల్గొన్నారు. ఈ శిబిరం విజయవంతం అవ్వడానికి ఎంతో కృషి,





నిబద్ధతలు చూపిన పశ్చిమ ముంబై యవ్వనస్థుల బృందానికి శుభాభివందనలు తెలియజేస్తున్నాం. వారు చూపిన నిబద్ధత, చొరవ ఉత్తర భారత దేశంలోని అనేక మిషన్ ఫీల్డ్‌లలో, పట్టణాలలో, పల్లెల్లో పరిచర్య చేస్తున్న వాలంటీర్లకు, యవ్వనస్తులకు, స్త్రీ పురుషులకు, చిన్నారులకు, కిషోర ప్రాయులకు మాదిరిగా నిలిచింది. ఈ శిబిరంలో శక్తివంత దైవ వర్తమానాన్ని అందించిన శ్రీమతి ఝాన్సీ రాబిన్‌సన్, రెవ అబుభాయ్ వసావే గార్లకు వందనాలు తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమం ద్వారా 38 మంది యవ్వనస్థులు సంపూర్ణకాల పరిచర్యకు సమర్పించుకున్నారని తెలియజేయడానికి ఎంతో సంతోషిస్తున్నాం.

## సితార

నిర్వహించబడిన యవ్వనస్థుల ప్రార్థనా శిబిరానికి 200 మంది యవ్వనస్థులు పాల్గొనగా, వారిలో 12 మంది తమను తామును సంపూర్ణకాల పరిచర్యకు సమర్పించుకున్నారు. ఈ శిబిరం విజయవంతమవ్వడానికి అసాధారణంగా పరి శ్రమించిన రెవ సాల్మన్ జ్ఞాన శేఖరన్ (ఫీల్డు కార్యదర్శి) రెవ విజయన్ (ప్రాంతీయ కార్యదర్శి), రెవ విను (ప్రాదేశిక కార్యదర్శి), రెవ ఆర్థర్ జిబ్రాన్ (విశ్రాంత కార్యదర్శి) గార్లు మరియు స్థానిక మిషనరీలు సువార్తికులను ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నాం.

భారతదేశంలో పరిచర్య చేయడానికి 1000 మంది మిషనరీలను పంపాలనే మన నిబద్ధతకు ఇది ఎంతో ప్రోత్సాహకరమైన ఆరంభంగా నిలుస్తుంది. ఈ శిబిరాలు యవ్వనస్థులలో పునరుజ్జీవాన్ని తీసుకువస్తూ వారిని సంపూర్ణకాల పరిచర్యకు సిద్ధపరుస్తూ ఉన్నాయని రుజువు చేస్తున్నాయి. దేవుని పరిచర్యకు తమను తాము సమర్పించుకున్న వారందరి కొరకు నిరంతరం ప్రార్థిద్దాం. వీరిని ఆత్మీయంగా మేధోపరంగా వృత్తి విద్యాపరంగా దృఢపరచడంపై దృష్టి నిలుపుదాం. దైవచిత్తంలో ముందుకు సాగుతున్న అనేకమంది యవ్వనస్థులు పరిచర్యలో చురుకుగా పాల్గొంటూ భవిష్యత్తులో సంపూర్ణకాల పరిచర్యలో అడుగుపెట్టడం కోసం మీ అందరి ప్రార్థన ఇతోధిక సహాయ సహకారాలను ఆశిస్తున్నాం.


దేవుని కొరకైన గొప్ప కార్యాలను ఆశిద్దాం, ఆ గొప్ప కార్యాలకై ప్రయత్నిద్దాం. భారతదేశమంతటా సువార్తను చేర్చే కీలక పాత్ర పోషించడానికి ఎఫ్ఎంబి పిలబడింది, అది ఏ ప్రాంతంలో ఉన్నా ఆశీర్వదించబడుతూ ఉంది.

జాన్ సామ్యూల్, అధ్యక్షులు, ఎఫ్ఎంపిబి


## The Mirror of God

ద మిర్రర్ ఆఫ్ గాడ్ అనే ఈ శక్తివంతమైన, అంతర్దృష్టి ప్రేరక పుస్తకం, నేడు క్రీస్తుతో మనం కలిసి చేసే ఆత్మీయ పయనంలో ఎక్కడ నిలిచి ఉన్నామనే స్పష్టమైన ప్రతిబింబాన్ని చూపుతుంది. అపోస్తులుడైన యోహానుకు ప్రత్యక్షపరచబడిన ప్రకటన గ్రంథంలోని 2,3 అధ్యాయాల ప్రవచన సందేశాల ఆధారంగా రచించబడిన ఈ పుస్తకంలోని సందేశాలు ఆత్మీయ అద్దంగా నిలుస్తూ, దైవసత్య వెలుగులో విశ్వాసులు తమ అంతరంగ జీవితాలను పరిశీలించుకునేవిగా చేస్తాయి. ఆయా సంఘాలకు ఇవ్వబడిన ఆ సందేశం, విభిన్న- కాలాలు ఆత్మీయ పరిస్థితులు, కాలమాన స్థితుల్లో చెక్కు చెదరకుండా నిలబడి తన సందేశాన్ని ప్రతిబింబింపచేస్తూనే ఉంది.

ఈ పుస్తకంలో ఇవ్వబడిన అంతర్దృష్టి ప్రేరక అంశాలు, మీ ఆత్మీయాభివృద్ధికి మరియు ఆత్మీయ అంతస్తులోకి ఎదిగే మెట్టుగాను మరియు వ్యక్తిగతంగా మీరు దేవుడితో చేసే ప్రయాణంలోనూ, దైవరాజ్య విస్తరణలో మీరు అనేకులను నడిపించేందుకూ ఉపయోగపడతాయి ఈ పుస్తకం మీ పరిచర్యలోనూ, బృంద దైవ ధ్యానాల లోనూ విశేష వనరుగా ఉపయోగపడుతుంది.




Price
Rs.100/-

# గజోల్

## (హల్దీబాడీ ఫీల్డ్)
## పశ్చిమ బెంగాల్

MAP OF MALDA DISTRICT




### పశ్చిమ బెంగాల్ గురించి క్లుప్తంగా

పశ్చిమ బెంగాల్ రాష్ట్రం, భారతదేశ ఈశాన్య భూభాగంలో బంగాళాఖాతానికి ఆనుకొని ఉండే భారతదేశ నాల్గవ అతిపెద్ద రాష్ట్రం. భారత ఉపఖండంలోని బెంగాల్ ప్రాంతంలో ఉండే ఈ రాష్ట్రం తూర్పున బంగ్లాదేశ్‌తో, ఉత్తరాన నేపాల్‌తో సరిహద్దులు కలిగి ఉంటుంది. పశ్చిమ బెంగాల్ రాష్ట్ర రాజధాని కోల్‌కొత. ఈ నగరమే ఈ రాష్ట్రంలోని అతిపెద్ద పట్టణం.

ఈ రాష్ట్రాన్ని విభిన్న భౌగోళిక ప్రాంతాలుగా విభజించవచ్చు. అవి- హిమాలయ ప్రాంతాలతో కూడుకున్న డార్జిలింగ్ పర్వత ప్రాంతం, సారవంతమైన భూములు కలిగిన గంగా మైదాన ప్రాంతం, రాహ్ ప్రాంతం, సుందర్బన్ అటవీ ప్రాంతం మరియు బంగాళాఖాత తీర ప్రాంతం. ఈ రాష్ట్ర పశ్చిమ భాగాన ప్రపంచంలోనే అతిపెద్ద మడఅడవులైన సుందర్బన్ అడవులు ఉన్నాయి. ఈ రాష్ట్రంలో బెంగాలీ, హిందూ ప్రజా సమూహానికి చెందిన నిర్దిష్ట ప్రజా సమూహం వారు అత్యధిక శాతంలో నివసిస్తూ ఉంటారు.



*Rev. Anil Kumar Bisoyi & Mrs. Alice Bisoyi*

### గజోల్ (హల్దీబాడీ) గురించి క్లుప్తంగా

పశ్చిమ బెంగాల్లోని మాల్దా జిల్లాలోని ఒక ముఖ్య పట్టణం గజోల్. ఈ ప్రాంతం బరిండ్ అనే తూర్పు ప్రాంతం, తాళ్ అనే పశ్చిమ ప్రాంతం అనే రెండు భౌగోళిక విభాగాలుగా విభజించబడి ఉంటుంది.

బరండి ప్రాంతం- ఇతర భూభాగంతో పోల్చుకున్నప్పుడు కొంత ఎత్తైన మైదానంలో ఉంటూ గట్టి ఎర్రని చౌడు భూములతో - ఇనుమును కాల్చినంతటి గట్టి మట్టితో నిండి ఉండే ప్రాంతం.

పాల్ ప్రాంతం- మహానందా నదికి పశ్చిమ దిశగా ఉంటూ చిత్తడి నేలలు, లోయలు, సారంగాలు గుర్రపు డెక్క ఆకారంలో ఉండే నదీ ప్రవాహాలతో తరచుగా వరదలకు గురయ్యే ప్రాంతం. ఈ రాష్ట్ర అధికారిక భాష బెంగాలీ.

### గజోల్ (హల్దీబాడీ) లో ఎఫ్‌ఎంపిబి పరిచర్య

2022 ఆగస్టు 1వ తారీఖున రెవ.అనిల్ కుమార్ బిసోయి- శ్రీమతి ఆలీస్ బిసోయి అనే పథనిర్దేశక మిషనరీలు అడుగు పెట్టడం ద్వారా గజోల్ (హల్దీబాడీ) లో స్నేహితుల సార్వత్రిక ప్రార్థనా దళం (ఎఫ్‌ఎంపిబి) వారి పరిచర్య ఈ ప్రాంతంలో ప్రారంభమైంది. ఈ మిషనరీలు 30 కి పైగా గ్రామాలలో సర్వేలను నిర్వహించి రాజ్ బోంగ్షి (రాజ్ బన్షి) ప్రజా సమూహం మధ్య తమ పరిచర్యను ప్రారంభించారు.





రాజవంశీలు అనగా రాజరిక వంశావళులకు చెందినవారని అర్థం. గతంలో వీరిని కోచ్‌లు అని కూడా పిలిచేవారు. వీరు వ్యవసాయం, వ్యవసాయాధారిత కూలీలు లేక రోజువారీ కూలీలుగా జీవనోపాధిని కలిగి ఉండేవారు. వీరు ముఖ్యంగా వరి, మొక్కజొన్న, జనపనార పంటలను పండిస్తూ ఉంటారు. వీరు ఆహారంగా- వరి అన్నం, పప్పు, చేపలు, గుడ్లు, కోడి మాంసం, మేక మాంసం, కూరగాయలను తీసుకుంటారు. వీరి సమాజంలో పురుషులందరూ సహజంగానే మద్యాన్ని స్వీకరిస్తూ ఉంటారు.

ఈ ప్రజా సమూహం వారందరూ హైందవ ఆచారాలు, కట్టుబాట్లను అనుసరిస్తూ హైందవ దేవీ దేవతలను ఆరాధిస్తారు. ఈ కోచ్ రాజ్ వంశీ ప్రజా సమూహం వారు వ్యవసాయ, నృత్య, సంగీత, గాన, నాటువైద్యం, గృహ నిర్మాణం ఇత్యాది తమవైన సంస్కృతీ సాంప్రదాయాలను మౌఖికంగా తమ తర్వాతి తరం వారికి అందిస్తూ ఉంటారు.

## దైవ పరిచర్యా సవాళ్లు

అనేకమంది సువార్త వ్యతిరేకుల ద్వారా మన మిషనరీలకు ఎన్నో అవరోధాలు ఎదురౌతున్నాయి. ఆ ప్రజా సమూహంలోని కొందరు, క్రీస్తును అనుసరిస్తున్న వారిని నిరుత్సాహపరుస్తూ, గందరగోళాలను గురి చేస్తూ ఉంటారు. ఇటువంటి అనేక సవాళ్లు ఎదురవుతున్నప్పటికీ ఈ ప్రాంతంలో దేవుడు తన కృపలో ఆత్మల రక్షణా ఫలసాయాన్ని అందిస్తూ ఉన్నారు.

### శ్రీమతి నిరూపమా బర్మన్ గారి సాక్ష్యం

హరిరాం పారా గ్రామానికి చెందిన 53 సంవత్సరాల శ్రీమతి నిర్మలా బర్మన్ గారు, తన పెద్ద కుమారుడు కుమార్తె దురాత్మల బారినపడి ఇబ్బంది పడడాన్ని చూసి ఎంతో బాధపడుతూ ఉండేవారు. వారి స్వస్థత కొరకు అనేక ప్రదేశాలకు వెళ్లి, అనేకానేక పూజలు చేసినప్పటికీ వారికి ఆ దురాత్మల బారి నుండి విడుదల కలగలేదు.

అటువంటి దీన పరిస్థితుల్లో సహాయం కొరకు ఎదురుచూస్తున్న శ్రీమతి నిరుపమా గారికి ఎఫ్ఎంపిబి సంతాళ్ ప్రదేశంలో ఉన్న క్రైస్తవ ఆరాధన కేంద్రం గురించి తెలియడంతో, ఆమె అక్కడి ఆరాధనలకు హాజరవ్వడం ప్రారంభించారు సంతాళ్ విశ్వాసుల్లో ఉన్న ఘనవిశ్వాసం, వారి జీవనశైలి చూసి కదిలిపోయిన ఆమె, యేసుక్రీస్తును నమ్మడం ప్రారంభించారు. 2023 నవంబర్ 13 వ తారీఖున యేసుక్రీస్తు అంగీకరించిన ఆమె, ఈ ప్రాంత మొట్టమొదటి రక్షణా ఫలం అయ్యారు. ఆమె విశ్వాసం ద్వారా ఆమె కుమారుడు కుమార్తెకు దురాత్మల బారి నుండి విడుదల లభించింది. దానితో వారు కూడా క్రీస్తుని తన సొంత రక్షకునిగా అంగీకరించారు. నిరుపమా గారు, స్వీకరించిన కొత్త విశ్వాసాన్ని బట్టి ఎన్నో అవరోధాలు ఎదురవుతూ ఉన్నప్పటికీ ఆమె, ఆమె కుటుంబం స్థిర విశ్వాసంతో క్రీస్తులో బలంగా నిలబడి ఉంది.

### ప్రకాష్ సర్కార్ గారి స్వస్థత

ఫతేపూర్ గ్రామస్థుడైన 22 సంవత్సరాల శ్రీ ప్రకాష్ సర్కార్ గారు మరణకరమైన రోగంతో బాధపడుతూ మంచానపడి ఉండేవారు, అతని తల్లి అతని కొరకు ప్రార్థించమని కోరుతూ ఉండేది. ఆ తర్వాత శ్రీమతి నిరుపమా గారు ప్రకాష్ కొరకు ప్రార్థించుటకై మిషనరీలను ఆహ్వానించడం జరిగింది. అక్కడ ప్రార్థనలు జరుగుతూ ఉన్న సమయంలో, దేవుడు ప్రకాష్ సర్కార్ ను మెల్లమెల్లగా స్వస్థపరచటం ప్రారంభించారు.6 నెలల తర్వాత ప్రకాష్ మరియు అతని తల్లి బహిరంగంగా క్రీస్తుని అంగీకరించారు. 2023 మే 14 తారీఖున ప్రకాష్ ఎంతో సంతోషంతో క్రీస్తును అంగీకరించాడు.

ప్రకాష్ సాక్ష్యం ద్వారా బంగల్బరీ కమల్పూర్ గ్రామస్థుడైన 40 సంవత్సరాల శ్రీ కలువ దేబ్ శర్మ అనే ప్రకాష్ గారి బంధువు కూడా క్రీస్తును అంగీకరించడం జరిగింది. ఈ కుటుంబమంతా ఇప్పుడు ఎంతో ధైర్యంతో క్రీస్తు ప్రేమను ఆ గ్రామమంతా

చాటి చెప్తూ క్రీస్తు రక్షణకై వారందరి హృదయాలను సిద్ధపరుస్తున్నారు. ప్రకాష్ గారి కుటుంబం తమ ఇంటిని ఆరాధనా కార్యక్రమాలకై నిరంతరం తెరచి  ఉంచారు.

### ముగింపు

అనేక సాంస్కృతిక అడ్డంకులు, ఆత్మీయ అవరోధాలు, సామాజిక సవాళ్లు ఎదురవుతున్నప్పటికీ గజోల్ (హాల్దీ బాడీ) లో సువార్త జ్వాల స్థిర తేజస్సుతో వెలుగుతూనే ఉంది. నిరుపమ బర్మన్, ప్రకాష్ సర్కార్ వంటి విశ్వాసుల సాక్ష్యాలు, తన సేవకుల విశ్వసనీయ పరిచర్యల ద్వారా దేవుడు రాజ్ బన్సి ప్రజా సమూహం మధ్య తన రాజ్యాన్ని స్థాపించి విస్తరించుకుంటూనే ఉన్నారు.

క్రీస్తు కే మహిమ కలుగును గాక!

### ప్రార్థనాంశాలు

1. శస్త్ర చికిత్స అనంతరం నిలబడడానికి సైతం అవస్థలు పడుతున్న 3 సంవత్సరాల రషీద్ అనే చిన్నారి కొరకు- కూర్చోలేక,మాట్లాడలేక ఇబ్బంది పడుతున్న కార్తీక్ సర్కార్ - నరేంద్ర బర్మన్ స్వస్థతల కొరకు
2. దైవ వాక్యానికి ఎదురవుతున్న అనేక అవరోధాల మధ్య సైతం విశ్వాసులు క్రీస్తులో స్థిరంగా నిలబడుటకు.
3. సువార్త వ్యతిరేకులందరూ క్రీస్తు ప్రేమతో స్పృశించబడి నిజమైన, జీవము గల దేవుడ్ని విశ్వసించుటకు
4. ఈ ఫీల్డ్‌లో చర్చి నిర్మాణం కోసం అనువైన స్థలం దొరుకుటకు.
5. రాజ్ బన్సి ప్రజా సమూహం మధ్య దేవుడు గొప్ప ఆత్మీయ ఉజ్జీవాన్ని  తీసుకువచ్చుటకు.
6. మన మమిషనరీలైన రెవ అనిల్ కుమార్ బిసోయి - శ్రీమతి ఆలిస్ బిసోయి గార్లు, వారి కుటుంబాన్ని దేవుడు తన పరిచర్యలో అత్యద్భుతంగా వినియోగించుకొనుటకు.

# జాతీయ రైతు దినోత్సవం



**రైతులే మన దేశ అసలైన సంపద**

రైతులు మన దేశానికి వెన్నుముక వంటి వారు.  దేశంలోని ప్రతి ఒక్కరికీ ఆహారాన్ని అందించి,  దేశానికి ఆహార భద్రత కల్పించడం కోసం నిరంతరం అవిశ్రాంతికరంగా పరిశ్రమిస్తూ ఉంటారు రైతులు. మన భారతదేశంలో ప్రతీ

ముగ్గురిలో ఇద్దరు  వ్యవసాయ సంబంధిత పనులనే జీవనోపాధిగా కలిగి ఉంటారు. భారతదేశంలోని అత్యధిక శాతం మంది రైతులు గోధుమలు, పప్పు ధాన్యాలు, వరి మరియు సుగంధ ద్రవ్య పంటలను పండిస్తూ ఉంటారు. వీటితోపాటు పత్తి, చెరకు, తేయాకు, పాలు- పాల సంబంధిత పదార్థాలు, మత్స్యసంపద మరియు పశుసంపద వంటి వాటిలో కృషి చేస్తూ ఉంటారు. ఈ పనులన్నీ ఎంతో శారీరక శ్రమతో కూడినవైనప్పటికీ వారు మన దేశానికి ఆహారాన్ని పశుగ్రాసాన్ని మరియు మన ఆర్థిక రంగానికి సహాయకరమైన అన్ని విధాల వనరులను పండించి అందిస్తూ ఉంటారు.

రైతులు మనకు ప్రాణదాతలైనప్పటికీ సమాజంలో వారికి అతి తక్కువ స్థాయి గుర్తింపు ఉంటుంది. అన్నిటికంటే విచారకరమైన విషయం ఏంటంటే, వ్యవసాయం అతితక్కువ స్థాయి వృత్తి అని ఎంచబడుతూ ఉంటుంది. ఎందుకంటే నేటి ప్రపంచంలో వ్యక్తికి లేదా వృత్తికి వారు సంపాదించే ఆదాయమే విలువనిస్తూ ఉంటుంది. వ్యవసాయం నుండి వచ్చే లాభాలు తక్కువగా ఉంటాయి కాబట్టి రైతును విలువతక్కువగా చూస్తున్నారు. ప్రజలు తమ పళ్ళెంలోకి వచ్చే ఆహారం, రైతు  చెమటోడ్చి చేసిన శ్రమ, కృషి వలన వస్తోందని మర్చిపోతున్నారు. దేశ ప్రగతిలో రైతుల భాగస్వామ్యం, వారి వంతును గుర్తిస్తూ భారతదేశ ప్రభుత్వం 2001వ సంవత్సరంలో జాతీయ రైతు దినోత్సవం (కిసాన్ దివస్) ను నిర్వహించడం మొదలుపెట్టింది. ఇది భారతదేశ 5వ ప్రధాని రైతుయైన చౌదరి చరణ్ సింగ్ గారి పుట్టిన రోజైన డిసెంబర్ 23న నిర్వహించబడుతూ ఉంటుంది. గ్రామీణ భారతదేశ ఆర్థిక స్వశక్తీకరణ, ఆహార భద్రత విషయాలలో కీలకపాత్ర వహిస్తున్న రైతుల కోసం ఈ దినం అంకితం చేయబడింది.

మన దేశంలో ఆర్థిక సమతూకాన్ని నిర్వహించటం, భారతదేశ అభివృద్ధిలోనూ ఎంతో కీలకమైన పాత్ర పోషిస్తున్న రైతులను గుర్తించే దినంగా జాతీయ రైతు దినోత్సవం నిర్వహించబడుతూ ఉంటుంది. అదేవిధంగా వారు ఎదుర్కొంటున్న ప్రతికూల వాతావరణ పరిస్థితులు, పెరుగుతున్న పెట్టుబడులు, వ్యవసాయ మార్కెట్లలో వారు ఎదుర్కొంటున్న అనేక కష్టాలను కూడా ఈ సందర్భంగా మనం జ్ఞాపకం చేసుకోవాల్సిన అవసరత ఎంతో ఉంది. వ్యవసాయ రంగం, మన దేశ మూల విలువకు ఎంతో ఘనంగా సహకార సహాయ సహకారాలు అందిస్తూ, భారతదేశ కోట్లాదిమందికి జీవన రేఖగా ఉండే రంగం. ఈ రోజును మనం వేడుకగా జరుపుకోవడం మాత్రమేకాక, వారి భద్రతాభివృద్ధి మరియు శారీరిక బలాల కోసం కూడా తప్పక ప్రార్థించాలి.

**ఏ దేశమైతే తమ రైతుల్ని గౌరవిస్తుందో, ఆ దేశం తన పునాదులను తానే గౌరవిస్తుంది అనే విషయాన్ని మనం జ్ఞాపకం ఉంచుకుందాం.**

## ప్రార్థనాంశాలు

1. రైతులు ఆరోగ్యకరమైన బలవర్ధకమైన పంటలను పండించడానికి అవసరమైన సరైన వర్షం, ఎండల కొరకు.
2. రైతుల పంటలకు- మిడతలు వంటి చీడపీడలు పాడు చేసే తెగుళ్లు మరియు వరదల నుండి కాపుదల కొరకు.
3. మంచి పంటలు పండుటకై ఖనిజాలతో నిండిన సారాన్ని భూమి ఇచ్చుటకు.
4. సమృద్ధికరమైన పంటలు పండుటకు, రైతు పంటకు న్యాయమైన విలువ దక్కుటకు మరియు వ్యవసాయ మార్కెట్లో స్థిరమైన ధరలు నెలకొని ఉండుటకు.
5. రైతుల పంటలకు మరి ముఖ్యంగా త్వరగా పాడైపోయే పంటకు త్వరగా తగిన మద్దతు ధరలు లభించుటకు మరియు దళారీల నుండి భద్రత కొరకు.
6. ప్రతీ రైతు కుటుంబంపై దేవుని ఆశీర్వాదాలు మెండుగా ఉండుటకు మరియు వారికి ఆహారలేమి ఎదురవ్వకుండుటకు
7. కష్టనష్టాలు ఎదురైన సమయాల్లో సైతం, రైతు తన ఆత్మవిశ్వాసాన్ని కోల్పోకుండా నిరీక్షణ కలిగి ఉండటకు మరియు నిరాశా నిస్పృహలలో ఆత్మహత్యలు చేసుకోకుండా ఉండుటకు.
8. ప్రభుత్వాలు సైతం రైతు క్షేమాభివృద్ధి, వ్యవసాయ సహాయక పథకాలను అమలులోకి తెచ్చుటకు.

# రాలిపోయిన గోధుమ గింజ



## రెవ నాథన్ కుమార్ బేబర్త
## (1972-2025)

*"గోధుమ గింజ భూమిలో పడి చావకుండినయెడల అది ఒంటిగానే యుండును. అది చచ్చినయెడల విస్తారముగా ఫలించును." యోహాను 12:24*

నాథన్ కుమార్ బేబర్త గారు, ఒడిశా రాష్ట్ర నౌరంగాపూర్ జిల్లాలోని మోహెందారి గ్రామంలో నివసించే ఇశ్రాయేల్ బేబర్త - శ్రీమతి మౌనిక బేబర్త దంపతులకు 1972 జనవరి 2వ తారీఖున జన్మించారు. వీరికి ముగ్గురు సోదరులు ముగ్గురు సోదరీలు కూడా ఉన్నారు. క్రైస్తవ కుటుంబంలో పుట్టి పెరిగి నప్పటికీ, తొలినాళ్ళలో యేసుక్రీస్తు గురించి వ్యక్తిగతంగా తెలుసుకోలేకపోయిన ఆయన, నిస్సారమైన ఖాళీ జీవితాన్ని జీవిస్తూ ఉండేవారు.

ఒకరోజు, వారి గ్రామంలో ఒక సువార్తికుడు యేసుక్రీస్తు జనన మరణ పునరుత్థాన రక్షణ సువార్తను ప్రకటిస్తూ ఉన్నారు. దానిని విన్న నాథన్ గారి హృదయం చలించిపోయింది, పరిశుద్ధాత్మతో కదిలింపబడిన ఆయన తన పాపాలను ఒప్పుకొని యేసుక్రీస్తును తన సొంత రక్షకునిగా అంగీకరించారు. అప్పటికి 20 సంవత్సరాల వయస్సున్న నాథన్ గారు, తన పాపాల కొరకు యేసుక్రీస్తు సంపూర్ణ రుణాన్ని చెల్లించి తనను పరలోకానికి అర్హులు చేశారని సంతోషంగా సాక్ష్యం ఇచ్చారు. తాను ఏ రోజు చనిపోయినా తప్పక పరలోకంలో ప్రవేశిస్తాననే దృఢమైన నిశ్చయతను కలిగి అందరి యెదుట సువార్తా సాక్ష్యమిచ్చారు.

ఆ క్షణం నుండి ఆయన ప్రార్థన, దైవ వాక్య ధ్యానాలలో నిమగ్నమై ఉండేవారు. దేవుని మార్గాలను తెలుసుకోవడానికి, వ్యక్తిగత జీవితంలోని అనేక సమస్యలకు సమాధానాలను పొందడానికి ప్రార్థన మాత్రమే ఏకైక మార్గమని ఆయన దృఢంగా నమ్మేవారు. తన పాపాల నుండి తనకు విమోచన కలిగించిన యేసుక్రీస్తు గురించి, ఆయన రక్షణ మార్గం గురించి తెలియని అనేకులకు సువార్త ప్రకటించాలనే హృదయవాంఛతో ఆయన రగిలిపోయేవారు. యేసుక్రీస్తును ప్రకటించడమే తన జీవితకాల పిలుపు అని నిశ్చయత పొందిన ఆయన, తన జీవితాన్ని సంపూర్ణ పరిచర్యకు సమర్పించుకున్నారు.

ప్రభువు పరిచర్యకు తనను తాను సన్నద్ధం చేసుకోవడానికి ఆయన 1995 నుండి 1998 వరకు సాలిడ్ రాక్ థియొలాజికల్ సెమినరీలో వేదాంత విద్య అభ్యసించి, బిటిహెచ్ పట్టా అందుకున్నారు. ఆ తర్వాత మధ్యప్రదేశ్, ఒడిస్సా రాష్ట్రాల్లో 2 నెలల పాటు అత్యుత్సాహంతో సువార్తను పంచుతూ సువార్తికునిగా పరిచర్య చేశారు.

దేవుని నడిపింపు ప్రకారం నాథన్ గారు 1998 ఏప్రిల్ 16వ తారీఖున ఎఫ్ఎంపిబిలో చేరారు. 2002 వరకు ఆయన ఎఫ్ఎంపిబి కేంద్ర కార్యాలయంలోని ఆర్థిక విభాగంలో విశ్వసనీయ పరిచర్య చేశారు. 2001 ఏప్రిల్ 20వ తారీఖున ఆయన ఒడిశా రాష్ట్ర నౌరంగాపూర్ జిల్లా మోసాగూడ గ్రామ దంపతులైన శ్రీ నఫ్తాలి ఖోస్ల - శ్రీమతి సులోచన ఖోస్ల గార్ల కుమార్తె, కుమారి నిరుపమా ఖోస్ల గారిని వివాహం చేసుకున్నారు.

వివాహానంతరం ఈ దంపతులు, 2002- 2003లలో ఉత్తరప్రదేశ్‌లోని కచ్చవలో మిషనరీ శిక్షణ తీసుకున్నారు. ఆ తర్వాత, అస్సాంలోని బలిపర, లోక్రా, గోఫూర్ ధేమాజీ, నారాయణపూర్ లలో నివసించే అస్సామీస్, మిషింగ్, నైషీ ప్రజా సమూహాల మధ్య పరిచర్య చేశారు. ఎంతో నిబద్ధతతో చేసిన ఆయన పరిచర్య కారణంగా వందలాది మంది మారుమనస్సు పొందారు. 2007వ సంవత్సరంలో ఎన్ఈఎల్‌సి చర్చి వారు దైవ పరిచర్యకై ఆయన్ని ప్రతిష్ఠించారు. ఆ తరువాత దైవ వాక్య పరిచర్యలో తనను తాను మరింతగా బలపరచుకోవటం కోసం, ఆయన బెంగుళూరులోని ఎస్ఏబిసి బైబిల్ కళాశాలలో( 2017-2020) బ్యాచిలర్ ఆఫ్ డివినిటీ విద్యను అభ్యసించారు. దేవుడు ఈ దంపతులను ఇద్దరు బిడ్డలతో ఆశీర్వదించారు. 2002 జనవరి 28వ తారీఖున జన్మించిన క్లాట్సన్ బేబర్త, ఇప్పుడు వేల్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ నందు బిపిటి విద్యను అభ్యసిస్తున్నాడు. 2003 నవంబర్ 25న జన్మించిన నహాలియేల్ నాన్సీ బేబర్త, ఇప్పుడు లథియానాలోని ఎస్కేఎస్ శరభ డెంటల్ కళాశాల నందు బిడిఎస్ విద్యను అభ్యసిస్తోంది.

పరిచర్యలో ఎన్నో అవరోధాలు, గడ్డు పరిస్థితులు ఎదురైనప్పటికీ నాథన్ గారు తన పరిచర్యా జీవితంలో

2 చర్చిలను స్థాపించి అనేకమందిని రక్షణ మార్గంలోకి నడిపించారు. ప్రతీ కష్టం నుండి మనల్ని తప్పించి బలపరిచేది క్రీస్తే అన్నట్లుగా, ఆయన హృదయమంతా ఉత్సాహ సంతోషాలతో నిండి ఉండేది. ముఖంలో ఎన్నడూ చెరగని చిరునవ్వు తొణికిసలాడుతూ ఉండేది.

2025 అక్టోబర్ 25వ తారీకు తెల్లవారుజామున ఆయనకు చాతిలో తీవ్రమైన నొప్పి మొదలవ్వటంతో ఆయన్ని వెనువెంటనే అస్సాంలోని గోగాముక్ ఆసుపత్రికి తీసుకువెళ్లడం జరిగింది. ఆయన ప్రాణాలు నిలబెట్టడం కోసం డాక్టర్లు చేసిన అనేక ప్రయత్నాలు విఫలమవ్వడంతో అదే రోజు ఉదయం 2:00కు ఆయన ప్రభువు సన్నిధికి చేరుకున్నారు. 2025 అక్టోబర్ 31 తారీకు ఉదయం 11 గంటలకు, పునరుత్థాన నిమిత్తమైన ఆయన పార్థివ దేహాన్ని ఒడిషా రాష్ట్ర నౌరంగాపూర్ జిల్లా మూసాగూడ గ్రామంలో భూస్థాపన చేయడం జరిగింది.

అస్సాం రాష్ట్ర ప్రజల రక్షణార్థం, రెవ నాథన్ కుమార్ బేబర్త గారి జీవితం అస్సాం నేలలో గోధుమ గింజవలె రాలి పోయింది. రానున్న రోజుల్లో, ఆయన చూపిన దైవ నిబద్ధత, త్యాగాలు ఎంతో గొప్ప కోతఫలాన్ని అందించగలవు. ఆయన విడిచి వెళ్లిన ఆయన భార్య, పిల్లలను దేవుడు ఆదరించి బలపరిచి తన స్థిరమైన నడిపింపులతో ముందుకు తీసుకు వెళ్ళగలుగునట్లు మీ ప్రార్థనలను కోరుతున్నాం.

"యెహోవా భక్తుల మరణము ఆయన దృష్టికి విలువ గలది" కీర్తనలు 116:15

**– రెవ ఆల్బర్ట్ ప్రభాకరన్,**
సమాచార విభాగం- ముద్రణ శాఖ

# విజన్ 2030 - వెయ్యి మిషనరీ హృదయాలు

భారతదేశంలోని విభిన్న, నిర్దిష్ట ప్రజా సమూహాల మధ్య పరిచర్య చేసేందుకై దేవుని పిలుపు అందుకున్న యువ్వనస్తులను ఐక్యం చేసే విశేష వేదికగా స్నేహితుల సావార్థిక ప్రార్థన బృందం ఎదుగుతోంది. భారతదేశమంతటా క్రీస్తు మిషన్ ను నెరవేర్చడం కోసం వేలాదిమంది ఉత్సాహవంత మిషనరీల అవసరత ఎంతో ఉంది. భారతదేశ ప్రజల రక్షణార్థం, విభిన్న సంస్కృతీ సాంప్రదాయాల ప్రజల రక్షణ మరియు వారి స్వశక్తీకరణ కోసం 2030 నాటికి 1000 మంది క్రొత్త మిషనరీలను గుర్తించి సేవకై పంపించాలన్నదే మన లక్ష్యం. తమిళనాడు మొబిలైజేషన్ మిషనరీలు మరియు ప్రార్థనా బృంద నాయకులు, ప్రార్థనా సమావేశంలో మన పరిచర్యకై ప్రార్థించి దేవుని నడిపింపును కోరుకున్నప్పుడు, ఈ దర్శనం దేవుని చేత ఇవ్వబడింది.

"తన కోతకు పనివారిని పంపుమని కోత యజమానుని వేడుకొనుడని తన శిష్యులతో చెప్పెను" మత్తయి 9:38 మనకు జ్ఞాపకం చేస్తున్నట్లు, ఈ దర్శన నెరవేర్పుకై మీ అందరి ప్రార్థనలను వెనువెంటనే కోరుతున్నాం.

దయచేసి ఈ దర్శనాన్ని మీ యవ్వన క్రైస్తవ సమాజంలోనూ, మరిముఖ్యంగా 12వ తరగతి ఆపై చదువుతున్న విద్యార్థులతో పంచుకోగలరు. తద్వారా వారందరూ మనం నిర్వహించబోయే యువ్వనస్థుల కూడికకు హాజరై, మన పరిచర్య గురించి తెలుసుకుని, ఇందులో పాల్గొనునట్లు ప్రోత్సహించండి.

మరిన్ని వివరాలకు మమ్మల్ని తప్పక సంప్రదించగలరు

## ఈ క్రింది అంశాల కొరకు ప్రార్థిద్దాం

- క్రైస్తవ యువత, స్పష్టమైన మిషనరీ పిలుపు - దర్శనాన్ని పొందుటకు
- నశించిపోతున్న ఆత్మల రక్షణకైనా లోతైన భారాన్ని పొందుటకు
- పరిచర్యకు సంబంధించిన నిబద్దత, భారాల నుండి యువ్వనస్థులను దారి తప్పిస్తున్న అనేక ఆకర్షణల తొలగింపు కొరకు.
- క్రైస్తవ తల్లిదండ్రులు, దేవుని సేవ- ఆయన పరిచర్య కొరకు తమ పిల్లల్ని ప్రతిష్టించుటకు
- మనమందరం కలిసి ఎంతో ముఖ్యమైన ఈ మిషన్ దర్శన నెరవేర్పుకై ప్రభావవంతంగా పాటుపడదాం.

**రెవ డేనియల్ థామస్,** కార్యదర్శి- తమిళనాడు పాండి మొబిలైజేషన్

ఆరాధనా పూర్వక నివేదిక

# నవోదయ శిబిరం 2025 - లోతైన అన్వేషణ



2025 నవోదయ క్యాంపును విజయవంతం చేసిన రాజుల రాజు ప్రభువులకు ప్రభువైన యేసుక్రీస్తు వారి నామానికి స్తుతి మహిమలు కలుగును గాక! తూర్పు కనుమల పాద లోగిట్లో, రాజమండ్రికి దగ్గర్లో ఉండే అడ్డతీగలలో అక్టోబర్ 2 నుండి 4 తారీఖుల మధ్య ఈ శిబిరం నిర్వహించబడింది. ఈ శిబిరానికి 300 మంది యవ్వనస్థులు, 50 మంది వాలంటీర్లు, బోధకులతో కలిపి మొత్తంగా 350 మంది ఆహుతులు, ఆంధ్రప్రదేశ్- తెలంగాణలోని వివిధ ప్రాంతాల నుండి హాజరయ్యారు.

తరువాతి తరం క్రైస్తవ యువతను- సంగీతం, ఆరాధన, వాక్యం, సహవాసం, శిక్షణా శిబిరాల ద్వారా ప్రోత్సహిస్తూ సన్నద్ధం చేయాలన్నదే ఈ శిబిరం యొక్క ముఖ్య ఉద్దేశ్యం. ఈ శిబిరంలో పరిశుద్ధాత్మ దేవుని యొక్క శక్తివంతమైన కదలికలను అనుభవించాం. తద్వారా - 18 మంది క్రీస్తును అంగీకరించారు, 77 మంది తమ జీవితాన్ని క్రీస్తుకు సమర్పించుకున్నారు, 145 మంది మన మిషనరీలు కోసం అనుదినము ప్రార్థిస్తామనే ప్రతీన బూనారు, 53 మంది మిషనరీ పరిచర్యకు సమర్పించుకున్నారు, 65 మంది మిషనరీ పరిచర్యకు సహాయ సహకారాలు అందిస్తామనే నిబద్ధత చూపారు, 77 మంది ప్రార్థన బృందాల్లో చేరారు, 30 మంది ప్రతి నెలా రూ. 1350/- ఆర్థిక సహాయాన్ని పంపించేందుకు సిద్ధమైనారు.

ఈ శిబిరానికి వచ్చిన యవ్వనస్థులు, శ్రీ జేమ్స్ ఎబినేజర్, శ్రీమతి యూనిస్, శ్రీ నతానియల్, శ్రీమతి శాలీ గార్ల చే నిర్వహించబడిన శిక్షణా శిబిరాలు, దైవ వర్తమానాలతో ఆశీర్వదించబడ్డారు. హైదరాబాద్, వైజాగ్ నుండి వచ్చిన నవోదయ సంగీత బృందం, శ్రీ జాన్ లాంగ్వేజ్ గార్ల చే నిర్వహించబడిన ఆరాధన, స్తుతి కీర్తనలు అక్కడి వాతావరణాన్ని సంతోషానందాలు దైవ భయభక్తులతో నింపివేశాయి. ఈ అద్భుతమైన కార్యాన్ని బట్టి దేవుని ఎంతో స్తుతిస్తున్నాం.
- షిభు వర్ఘీస్

కొన్ని సాక్ష్యాలు: నవోదయ శిబిరంలో పాల్గొనడం ఒక మరుపురాని, జీవితాన్ని మార్చివేసే అద్భుత అనుభవం.అది ఆహుతులకు క్రీస్తు పట్ల ఉన్న నిబద్ధతను బలపరుస్తూ సాగిన అద్భుతమైన ప్రభావభరితమైన కార్యక్రమం. ఈ శిబిరానికి సామెర్లకోట నుండి వచ్చిన సామ్ సందీప్, ఈ శిబిరం 3 రోజులపాటు నిర్వహిస్తే ఎంతో బాగుండేదని అన్నాడు.

ఈ శిబిరం నన్నెంతో లోతుగా మార్చేసింది. మొట్టమొదటిసారిగా దేవుని ఉనికిని ఎంతో దగ్గరగా అనుభవించాను. నా పిలుపు పట్ల, నా పట్ల దేవునికున్న ఉద్దేశాన్ని ఎంతో స్పష్టంగా కనుగొన్నాను. నా హృదయం పూర్తిగా స్పష్టత పొందింది. నా జీవితంలోని ప్రతీ చీకటి భాగాన్ని దేవుడు తన వెలుగులో చూపించారు మరియు ఆయన తన మృదువైన స్వరంతో నా సొంత పేరుతో మాట్లాడడాన్ని నేను వినగలిగాను.

**- శ్రీమతి సోమానం మధుర శాంతి,** మొబిలైజేషన్ విశాఖపట్నం.

# మందిర ప్రతిష్ట



మహారాష్ట్రలోని సితార ప్రాంత ఎఫ్ఎంపిబి కేంద్ర మిషన్ ఫీల్డ్ పరిధిలో ఉన్న పల్సర్ ఫీల్డ్ గ్రామమైన లక్తీయాలో ఒక చర్చిని నిర్మించడానికి కన్యాకుమారి ప్రాంత నాగర్ కోయిల్ జిల్లా శ్రీ డేవిడ్ నేసమణి గారు ఎంతో ఉదారంగా ఇతోధిక సహాయ సహకారాలు అందించారు. ఈ నూతన మందిరం 2025 ఆగస్టు 10వ తారీఖున దైవ మహిమార్థం ప్రతిష్టించబడింది. ఈ ప్రతిష్టాపనా కార్యక్రమానికి నాగర్ కోయిల్ నుండి డేవిడ్ నేసమణి గారితో పాటు 13 మంది విచ్చేశారు. ఈ ప్రతిష్టాపనా కూడికను మన మిషనరీ శ్రీమతి జెబరోస్ విజయన్ గారు, ఇతర మిషనరీలు, స్థానిక సువార్తికులు, విశ్వాసులు ఎంతో సంతోషంగా కలసి నిర్వహించారు దేవునికే మహిమ కలుగును గాక!

– రెవ.టి.ఆల్విన్,

మొబిలైజేషన్ కార్యదర్శి, కన్యాకుమారి ప్రాంతం

## FINANCE DEPARTMENT




**FMPB Bank Account details for sending the offering through online transaction**

A/c Name: **FRIENDS MISSIONARY PRAYER BAND**

**ICICI - A/c No. 602701216912** - IFS Code ICIC0006027 - Branch: Anna Nagar

**ICICI Bank UPI ID: fmpb@icici**

**SBI - A/c No. 10402752621** - IFS Code SBIN0000987 - Branch: Ambattur

**Indian Bank - A/c No. 406157474** - IFS Code IDIB000A599 - Branch: Vijayalakshmipuram, Ambattur

Kindly contact us: **finance@fmpb.org, WhatsApp: 7904648270**

## QR Code

**facilities to send your offertory**

**Kindly avail the BARCODE facility also to send your offertory to the ministries of FMPB.**




**పుట్టిన రోజు**

శ్రీమతి నిషా మోంగ్వై ఫోం, జున్మోని మిలి

# జమ్మూ

## రియాసి

### షేక్ సుభానీ & ఎమి బ్యాక్యా

కొన్ని గ్రామాలలో సువార్త ప్రకటించగలిగాము. అనేక సవాళ్లు ఉన్నప్పటికీ, కొంతమంది ప్రభువైన యేసుక్రీస్తుపై తమ విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకుని చర్చికి వస్తున్నారు. రాజిని మూత్రపిండాల వ్యాధి నుండి స్వస్థపరిచినందుకు. ధిర్మాపూర్‌లో సువార్తపై ఆసక్తి కనబరుస్తున్న ఇద్దరు వ్యక్తులను బట్టి. పడిపోవడం వలన చేతులు కదలలేకపోయిన మనీషా శస్త్రచికిత్స మరియు ప్రార్థన ద్వారా ఇప్పుడు బాగా కోల ుకుంటున్నందుకు.

రాజ్‌పుత్, మాషా, సామ్యార్, వాల్మిగి, ఇస్లాంలు, గుజ్జర్, ప్రమాణర్ మరియు భగత్ సమాజాలలో, ఛత్తీస్‌గఢ్ మరియు ఉత్తరప్రదేశ్ నుండి వలస వచ్చిన వారిలో కొనసాగుతున్న సువార్త పరిచర్య కొరకు. మన స్థానిక సువార్తికుడు సువేష్ మాసిహ్ కొడుకు శరీర అవయవాలు ఎదగుదల సరిగా లేనందున ప్రభువు కృప కొరకు మరియు ఆరోగ్యకరమైన పెరుగుదల కోసం. గౌరవ్ కుమార్‌ను వణుకు నుండి, అంజలిని రొమ్ము క్యాన్సర్ నుండి, రెండేళ్ల ముహమ్మద్‌ను ఛాతీ ఎముక సమస్య నుండి మరియు కమలేష్‌ను రక్తస్రావం సమస్య నుండి స్వస్థత కొరకు. ప్రతి ఒక్కరూ ప్రభువు యొక్క స్వస్థత స్పర్శను అనుభవించేలా.

## ధర్

### లుంజలాల్ సాంగ్‌థాట్ & మేరీ నెంగ్నేకిమ్

వ్యతిరేకత ఉన్నప్పటికీ కొన్ని గ్రామాలలో సువార్తను పంచుకోగలిగాము. కేదర్‌నాథ్ కుటుంబంతో కొత్త పరిచయం ఏర్పడటానికి మరియు ఝుగి ప్రజా సమూహంలో కొత్తగా ఆదివారం ఆరాధన సేవను ప్రారంభించగల్గినందుకు.

తీవ్రమైన వ్యతిరేకత ఉన్న దురోనా, మట్టి, కోట్, పుంగల్, అవంగ్వారియల్ మరియు హర్యాల్ గ్రామాలలో సువార్త కోసం ప్రభువు తలుపులు తెరవాలని. ఆధ్యాత్మిక ప్రయాణాలలో మా మిషన్ ఫీల్డ్‌ను సందర్శించే అనేక మంది కోసం, వారు నిజమైన మరియు సజీవ దేవుడిని తెలుసుకునేలా. బిమల్ ప్రకాష్ పక్షవాతం నుండి స్వస్థత మరియు విముక్తి కోసం మరియు దేశ్‌రాజ్ మద్యపాన వ్యసనం నుండి విముక్తి పొందాలని. ట్రోతి ఆరాధన సేవ ఎటువంటి ఆటంకాలు లేకుండా కొనసాగాలని మరియు వ్యతిరేకతల మధ్య సేవ చేస్తున్న మిషనరీలందరిపై ప్రభువు రక్షణ కోసం.




### పుట్టిన రోజు

జాన్సన్ రాజదుర్రై, శ్రీమతి భుసారే షైలా చింతామన్, థాంగ్‌బియాక్‌ముయాన్, శ్రీమతి అనామిక పెగు నెహెమ్యా

# హిమాచల్

## రాంపూర్

### డౌజాపావో గైట్ & ఫ్లోరెన్స్

ప్రార్థన ద్వారా శివరాం నిరంతర జ్వరం నుండి స్వస్థత పొందినందుకు. గత రెండు నెలలుగా వెన్నునొప్పితో బాధపడుతున్న బైదేవిని ఆమె పూర్తిగా కోలుకున్నందుకు. అహెర్ ప్రాంతంలో నిర్వహించిన రాత్రి ప్రార్థన సమావేశం. మిషనరీ కుమారుడు జోయెల్ యొక్క విజయవంతమైన కంటి శస్త్రచికిత్సను బట్టి మరియు క్రీస్తును తన వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించి విశ్వాసుల సహవాసంలో చేరిన ఒక వ్యక్తిని బట్టి.

పుల్త్రై మరియు అతని కుమార్తె యేసుక్రీస్తు ప్రేమను అనుభవించాలని. షేర్సింగ్ మరియు అతని కుమారుడు అజయ్ మూత్రపిండాల వ్యాధి నుండి స్వస్థత పొందాలని. అమృత దుష్టశక్తుల బానిసత్వం నుండి విముక్తి పొందాలని. మా స్థానిక సువార్తికుడి కుటుంబం స్వస్థత మరియు నూతన బలాన్ని పొందాలని. సేత్రీ పేగు శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తి కావాలని. కళా దేవి భర్త మద్యపాన వ్యసనం నుండి విముక్తి పొందాలని మరియు ప్రభువుపై విశ్వాసంలో ఎదగాలి.

## జియోరి

### జామ్‌ఖోంగం హోయ్‌కిప్ & ఐరీన్ లెట్థెన్‌ముంగ్

కాశీ వివాహం మంచిగా జరిగినందుకు. యువకుల సమావేశంలో ఏడుగురు వ్యక్తులు పాల్గొని దేవుని ఆశీర్వాదం పొందారు. నాలుగు సంవత్సరాల న్యాయ పోరాటం తర్వాత మన స్థానిక సువార్తికుడు హీరాలవ్ పొందిన అనుకూల మైన న్యాయ తీర్పును బట్టి. పంట కాలంలో మన విశ్వాసులపై ప్రభువు రక్షణ కోసం.

బసు పశ్చాత్తాపపడి, విశ్వాసంలో స్థిరంగా ఉండటానికి మరియు పూర్తిగా ప్రభువు వైపు తిరగడానికి. సీవ్ దేవి తన కుటుంబంతో తిరిగి కలవడానికి. వృద్ధాప్యం కారణంగా అనారోగ్యాలతో పోరాడుతున్న ఉమా, జ్ఞాన్ దేవి, శ్యాం, దిల్బు దేవి, సుక్రి దేవి మరియు హరిదాస్ లకు ప్రభువు మంచి ఆరోగ్యాన్ని ప్రసాదించాలని. విశ్వాసంలో వెనక్కు వెళ్ళిన అమర్ సింగ్ కుటుంబం తిరిగి వచ్చునట్లు.

ఉపవాస
ప్రార్థన దినం




*పుట్టిన రోజు*
శ్రీమతి బ్యూలా అన్నా శాంతిని బ్రైట్

# పంజాబ్

## బగపురాణం

### శివశంకరన్ & మెర్సీ ఎలిజబెత్

రెండు రోజుల పాటు నిర్వహించిన లేఖన పోటీలలో అనేక మంది విశ్వాసులు సంతోషంగా పాల్గొన్నందుకు. మొదటిసారి జరిగిన సత్సంగ్ కార్యక్రమానికి మంచి స్పందన వచ్చినందుకు. హార్వీందర్ కుటుంబానికి వారసత్వంగా ఆశీర్వదించబడినందుకు, చర్చిలో జరిగిన విశ్వాసి రికేష్ కుమార్తె వివాహం మంచిగా జరిగినందుకు. జ్వరం మరియు తక్కువ రక్త గణనతో బాధపడుతున్న అనుప్ బజాకర్‌ను విశ్వాసుల ప్రార్థనల ద్వారా స్వస్థపరిచబడినందుకు.

అన్ని అడ్డంకులను అధిగమించడానికి తమ విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకోవడానికి సిద్ధమవుతున్న వారి కోసం. ఈ మిషన్ ఫీల్డ్‌లో స్థానిక సువార్తికులుగా మరియు స్వచ్ఛంద సేవకులుగా నమ్మకంగా సేవ చేయడానికి ప్రభువు యువకులను మరియు స్త్రీలను సిద్ధపరచునట్లు. విశ్వాసంలో వెనుతిరిగిన వారు పశ్చాత్తాపంతో ప్రభువు వద్దకు తిరిగి రావడం కోసం. మన విశ్వాసి కుమార్తె హీనాకు శాశ్వత ఉద్యోగం మంజూరు చేయబడటం కోసం. రాబోయే శిబిరం మరియు శిక్షణ కార్యక్రమం హాజరయ్యే వారందరికీ ఆధ్యాత్మిక వృద్ధికి మరియు ఆశీర్వాదం కొరకు.

## అహ్మద్‌ఘర్‌మండి

### కృపా రక్షణ & షకేనా

లలిత్‌పూర్, ఉమర్‌పాడ మరియు నాథుమాజ్రే గ్రామాలలో సువార్తను ప్రకటించడంలో ప్రభువు సహాయాన్ని బట్టి. డెంగ్యూ జ్వరంతో బాధపడుతున్న సుఖ, మన్‌ప్రీత్, రీనా మరియు చోటా లాల్ పూర్తి స్వస్థతను బట్టి. జోత్‌కు కంటి శస్త్రచికిత్స విజయవంతంగా జరిగింది. ఒక ముళ్లపంది కాటుకు గురైన గుర్మీత్ సింగ్‌ను ప్రభువు రక్షించాడు మరియు అతనికి ఎటువంటి తీవ్రమైన గాయం కాకుండా కాపాడాడు.

డెంగ్యూ, వైరల్ జ్వరం మరియు తక్కువ రక్త గణనలతో బాధపడుతున్న విశ్వాసులందరిపై ప్రభువు స్వస్థత కోసం. మన్‌ప్రీత్ కుమారుడు రెండేళ్ల రాజ్‌వీర్ తలకు గాయం నుండి పూర్తిగా కోలుకోవడానికి. విశ్వాసులు ఐక్యత కలిగియుండునట్లు. రాబోయే పరిచర్య ప్రణాళికలు అడ్డంకులు లేకుండా సజావుగా ముందుకు సాగడానికి. మలౌత్‌లోని చర్చి త్వరలో తెరవబడటానికి మరియు అక్కడి విశ్వాసులు ప్రభువు దయతో కలిసి ఆరాధించడానికి.




***పుట్టిన రోజు***
శ్రీమతి బేబి సెలీనా అరుల్‌రాజ్

# అమృత్‌సర్

## చిత్తరంజన్ టాండీ & తేజస్విత బెబోర్తా

క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించిన వ్యక్తును బట్టి. మూడు కొత్త గ్రామాలలో సువార్త ప్రకటించబడింది మరియు రెండు సత్సంగ్‌లు నిర్వహించబడ్డాయి. ప్రార్థన ద్వారా కుషి కౌర్ తీవ్రమైన కడుపు నొప్పి నుండి స్వస్థత పొందింది. మా విశ్వాసియైన మణి విమానాశ్రయంలో ఉద్యోగం సంపాదించింది. నేహా కౌర్‌కు సురక్షితమైన ప్రసవం జరిగింది.

టెర్రస్ నుండి పడి నుదిటిపై గాయంతో బాధపడుతున్న రెహమత్ కౌర్ పూర్తి స్వస్థత పొందాలని. కొత్త విశ్వాసి సంసేర్ సింగ్ నిరాశ నుండి విముక్తి పొందాలని. గుర్మీత్ సింగ్, రోషన్ సింగ్, మన్ప్రీత్, సంజు, మంజిత్ మరియు మాన్సింగ్ మద్యపాన బానిసత్వం నుండి విముక్తి పొందాలని. ప్రస్తుతం సువార్తను వ్యతిరేకిస్తున్న రాజ్ కౌర్, పాల్వాన్, సన్నీ మరియు దల్వీర్ సింగ్ పశ్చాత్తాపం కొరకు. స్థానిక సువార్తికులుగా నమ్మకంగా సేవ చేయడానికి అంకితభావంతో ఉన్న యువకులను ప్రభువు లేవనెత్తాలని.

# బుధ్లాడ

## ప్రతాప్ రహంగ్ & రష్మీ ప్రవ

బుధ్లాడ చర్చి యొక్క 25వ వార్షికోత్సవ వేడుకను సంఘం ఆనందంగా జరుపుకుంది. బాప్యాన్ మరియు కాత్రీవాలా గ్రామాలలో సువార్త ప్రకటించబడింది. బైండర్ కౌర్ కుటుంబంలో సమస్యలు ప్రార్థన మరియు కౌన్సెలింగ్ ద్వారా పరిష్కరించబడ్డాయి. విశ్వాసంలో వెనక్కి తగ్గిన పాల్ కౌర్ పశ్చాత్తాపపడి చర్చి సేవలకు తిరిగి హాజరు కావడం ప్రారంభించింది. కుల్దీప్ సింగ్ ప్రార్థనలకు ప్రతిస్పందనగా తగిన వేతనంతో మంచి ఉద్యోగాన్ని పొందుకున్నాడు.

సంతానం కొరకు ఎదురుచూస్తున్న నికు సింగ్, విక్కీ సింగ్, శీతల్ మరియు కాజోల్ కుటుంబాల కొరకు. రాబోయే సత్సంగ్‌లు, మహిళా మరియు యువకుల సమావేశాలు సజావుగా మరియు ఫలవంతంగా జరగడానికి. ప్రభువు స్థానిక సువార్తికులు- రాంసింగ్, సుదేష్ రాణి మరియు జస్పాల్ సింగ్‌లను బలపరచి తన పరిచర్య వాడుకొనునట్లు.




## బర్నాలా

### బిధాన్ హన్స్‌డా & పన్సురి మోహ్లిన్

జస్బీర్ కౌర్, మహిందర్ మరియు సందీప్ కుటుంబ సభ్యులు టైఫాయిడ్ మరియు వైరల్ జ్వరం నుండి స్వస్థత పొందారు. అనేక అడ్డంకుల మధ్య జస్బీర్ కౌర్ తన ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేయడానికి దేవుడు సహాయం చేశాడు. పరిచర్యలో సహాయం చేయడానికి కొత్తగా చేరిన స్వచ్ఛంద సేవకుడిని బట్టి. బైందర్ సింగ్ దురాత్మ బారినుండి విముక్తి పొందాడు.

తమ జీవితంలో క్రీస్తును స్వీకరించడానికి ఆసక్తిగా ఉన్నవారు యేసుపై తమ విశ్వాసాన్ని ధైర్యంగా ప్రకటించగలిగేలా. సత్బీర్ సింగ్ మాదకద్రవ్యాల వ్యసనం నుండి విముక్తి పొందాలని. సత్సంగ్, శిక్షణా శిబిరాలు, రాత్రి సమావేశాలు మరియు ఔట్రీచ్ పరిచర్యలు ఎటువంటి అడ్డంకులు లేకుండా కొనసాగాలని. భారీ వర్షం కారణంగా ధ్వంసమైన తన ఇంటిని పునర్నిర్మించడానికి తాలిదేవికి సహాయం అందాలని. దివంగత తనో దేవి మరియు జశ్వంత్ కౌర్ కుటుంబసభ్యుల ఆదరణ కొరకు.

## బటాలా

### జీతేంద్ర దిగల్ & ఉర్బాసి దిగల్

చర్చి పెద్దల శిక్షణ సమావేశం, మహిళల శిక్షణ సమావేశం మరియు సెక్వాన్ చర్చి సమావేశం విజయవంతంగా నిర్వహించగల్గాము. పంట కోస్తున్నప్పుడు తన చేతికి అయిన గాయం నుండి ప్రభువు మన విశ్వాసిని రక్షించాడు. వర్షాలలో కూలిపోయిన తన ఇంటిని దేహాట్ట తిరిగి నిర్మించుకునేలా దేవుడు సహాయం చేశాడు మరియు పీటర్‌కు మూత్రపిండాల వ్యాధి నుండి పూర్తి స్వస్థతను పొందాడు.

కొత్త పరిచయస్తులు - సుమన్, ప్రేమ్కు మరియు రాజ సింగ్ యేసుక్రీస్తును రక్షకునిగా అంగీకరించాలని. ప్రమాదంలో గాయపడిన పరంజిత్, రామన్, రేఖ మరియు మోహిత్ పూర్తిగా కోలుకునేట్లు. నేహా ఛాతీ నొప్పి నుండి, పరంజిత్ మైగ్రేన్ నుండి మరియు మంచం పట్టి మరియు శరీరంలో మంటతో బాధపడుతున్న మా మిషనరీ తల్లి రుకామాను ప్రభువు పూర్తిగా స్వస్థపరచునట్లు.




# ఉత్తరాఖండ్

## నాంక్‌మట్ట

### వి. రామసామి & ఆంథోని రాజం

బాటియా గ్రామంలో సువార్త ప్రకటించబడింది. అన్ను దురాత్మ ప్రభావం నుండి విముక్తి పొందాడు. ఆవు దాడి వల్ల కాలికి లోతైన గాయమైన సుందర్ నగర్‌కు చెందిన జిత్ సింగ్ ప్రార్థన ద్వారా స్వస్థత పొందాడు. 10వ తరగతి విద్యార్థి రోహిత్ కాలిన గాయాల నుండి త్వరగా కోలుకుంటున్నాడు. రెండు వారాలుగా అనారోగ్యంతో మంచానికే పరిమితమైన ఫ్లోరెన్స్‌ను ప్రభువు పూర్తిగా స్వస్థపరిచాడు.

నానక్‌మట్ట చర్చికి తగిన భూమిని సేకరించడం కోసం. దేయోరి మరియు హరియా గ్రామాల్లో ఆదివారం సేవలు ఎటువంటి వ్యతిరేకత లేకుండా తిరిగి ప్రారంభమవ్వడం కోసం. బజన్ కౌర్ (విరిగిన అవయవాలు) మరియు అమర్‌జిత్ కౌర్ (మూత్రపిండాలు మరియు పిత్తాశయంలో రాళ్ళు) వైద్యం కోసం. అక్కు మరియు సిమ్లో కౌర్ కు తగిన జీవిత భాగస్వాములు కొరకు. కంప్యూటర్ చదువు పూర్తి చేసిన అమిత్ మంచి ఉద్యోగం పొందుకునేటట్లు.

# హర్యాన

## జీవన్ నగర్

### అలియాకిం జెనా & దీపిక

ఇటీవలి రోడ్డు ప్రమాదం నుండి మన మిషనరీలు రక్షించబడ్డారు. మా మిషనరీలు మరియు విశ్వాసుల ప్రార్థనల ద్వారా, విశ్వాసంలో వెనకకు వెళ్ళిన అలికా గ్రామానికి చెందిన మదంగోపాల్ మరియు లాంబి గ్రామానికి చెందిన గుర్జిత్ కౌర్ కుటుంబాలు పశ్చాత్తాపంతో ప్రభువు వద్దకు తిరిగి వచ్చి, చర్చిలో సహవాసాన్ని తిరిగి ప్రారంబించాయి. దేవుని కృపతో మా మిషనరీ దీపిక ఆరోగ్యం స్థిరంగా కోలుకుంటున్నది.

తన భర్త మరియు పిల్లల నుండి విడిపోయిన మన విశ్వాసులలో ఒకరి కుమార్తె మంజు తన కుటుంబంతో శాంతితో రాజీపడేలా. నోటి క్యాన్సర్ నుండి జాషా స్వస్థత కొరకు. ఈ ప్రాంతంలో స్థానిక సువార్తికులుగా సేవ చేయడానికి అంకితభావంతో ఉన్న విశ్వాసులు కొరకు. పరిచర్యకు ఉన్న వ్యతిరేకత తగ్గించబడడం కొరకు మరియు మన విశ్వాసులు మరియు మిషనరీల భద్రత కోసం.




***పుట్టిన రోజు***

శ్రీమతి జీనాక్షి బి. వసావె సునీల్, బిదన్ హన్స్డా

## తోషం

### అజయ్ బర్డే & షైతుల్ గెహ్లాద్

యువజన శిబిరానికి హాజరైనవారు ఆత్మీయంగా ఎంతో ఆశీర్వదించబడ్డారు. మన విశ్వాసి అజయ్‌కు తగిన జీవిత భాగస్వామిని అందించినందుకు. ప్రార్థన ద్వారా లక్ష్మికి మంచి ఉద్యోగం లభించింది. కంధకు మూత్రపిండాల్లో రాళ్ల నుండి మరియు ఇషికకు కడుపు నొప్పి నుండి స్వస్థత కలిగినందుకు.

యువత మరియు మహిళా శిబిరాలకు హాజరైన వారందరి జీవితాల్లో నిజమైన పరివర్తన కొరకు. అపార్థం కారణంగా విడిపోయిన సన్నీ- మోనికా మధ్య సయోధ్య కలిగి వారు కుటుంబంగా ఐక్యంగా జీవించడానికి. ముఖేష్, ప్రవీణ్, లక్ష్మణ్, పూనం, కాంధ, విజయ్ మరియు లక్ష్మి మారుమనస్సు కొరకు. సన్నీ తల్లి పక్షవాతం నుండి మరియు పుల్లా తీవ్రమైన తలనొప్పి నుండి స్వస్థత కొరకు. నికానా మరియు రివాసా గ్రామాలలో సువార్త ప్రకటనకు ద్వారాలు తెరవబడునట్లు.

# రాజస్థాన్

## ఉదయపూర్

### ఆశిష్ కుమార్ & సవితా దేవి

రెండు కొత్త గ్రామాలలో సువార్త ప్రకటించ గల్గినందుకు. మన విశ్వాసి కుమారుడు శ్యాం వ్యవసాయ శాఖలో పదోన్నతి పొందినందుకు. స్థానిక సువార్తికులైన సుశీల్ కసోడా మరియు శ్యాం లాల్ బజాత్ కుటుంబాలకు వారసత్వ బహుమతిని పొందుకున్నందుకు. క్షయవ్యాధి నుండి సుశీల్ గోద్రాను, మూత్రపిండాల్లో రాళ్ల నుండి నిరాదాను, మలేరియా మరియు మధుమేహం నుండి ప్రకాష్ రాయ్ మరియు ఆనంది లాల్‌ను ప్రార్థన ద్వారా స్వస్థపరిచినందుకు. రెండు కొత్త కుటుంబాలు కూడా కట్కియాబాలా చర్చి వస్తున్నాయి.

పెరుగుతున్న హింసల మధ్య భిల్ ప్రజా సమూహం తమ విశ్వాసంలో స్థిరంగా ఉండాలని. రాజస్థాన్‌లో రాబోయే సర్పంచ్ ఎన్నికలలో ప్రభువు తాను ఎంచుకున్న ప్రతినిధులను నియమించడం కొరకు. ఎటువంటి అడ్డంకులు లేకుండా చర్చి నిర్మాణ ప్రాజెక్టులను ముందుగానే ప్రారంభించడం కొరకు. డెంగ్యూ మరియు మలేరియా బారిన పడిన విశ్వాసుల స్వస్థత మరియు గర్భస్రావమైన లీలా, నీలా మరియు సోనియాలకు ఓదార్పు కొరకు. మన స్థానిక సువార్తికులు- ఆనంది లాల్, మోహన్ లాల్, శ్యాం లాల్ మరియు ఆశిష్ తమోర్‌ను ప్రభువు బలపరచి తన పరిచర్యలో వాడుకునేటట్లు.




*పుట్టిన రోజు*

డోన్‌జాచిన్, శ్రీమతి లీనా అరోన్‌సింగ్

## ఖేర్వాడ

### కెనోజ్ స్టాన్లీ ఇన్నరాజ్ & గల్వాడి చాందిని

లక్ష్మణ్ బాయ్ ప్రభువైన యేసును విశ్వాసంతో ప్రార్థించినప్పుడు, తన మద్యపాన వ్యసనం నుండి విముక్తిని పొందాడు. నిద్రలేమి నుండి శిశువు యామిన్ జితు, హెమటేమిసిస్ నుండి సంగీత బెన్, మూర్ఛ నుండి ఆశా బెన్, మలేరియా నుండి దిల్కుష్ బాయి, చర్మ సంక్రమణ నుండి బన్నాలాల్ మరియు తీవ్రమైన దురద నుండి కమలా బెన్ యొక్క అద్భుతమైన స్వస్థతను బట్టి. మనీషా బెన్ యొక్క ఆవు తినలేని స్థితిలో నుండి ప్రార్థన ద్వారా స్వస్థత పొందింది.

మన విశ్వాసి నిషా బెన్ కాలు వాపుతో బాధపడుతున్న ఒక సంవత్సరం వయసున్న బిడ్డ స్వస్థత కోసం. కొత్తగా ఆరాధనకు వస్తున్న కల ుబాయి, దుర్గా బెన్ మరియు నారాయణ్ బాయి కుటుంబాల రక్షణ కోసం. లీనా బెన్ రక్తహీనత నుండి మరియు మూడు నెలల పాటు కొనసాగే నిరంతర జ్వరం నుండి పాయల్ స్వస్థత కోసం. గర్భం దాల్చి నాల్గవ నెలలో కడుపు నొప్పితో బాధపడుతున్న ఇందిరా బెన్ కొరకు. గాంధీ, రమేష్, అశోక్, హక్రా మరియు శాంతిలాల్ మద్య వ్యసనం నుండి మరియు రాకేష్, తరుణ్, నీలేష్, జితేంద్ర, గుగా, దుర్గా బెన్, రమిలా బెన్ మరి యు లీలా బెన్ దురాత్మ ప్రభావం నుండి విముక్తి చేయబడడం కొరకు.

## టిడి

### దేబాషిస్ హెబ్రోం & షెఫాలీ హన్స్‌డా

బందు బెన్ మరియు శంకర్ దురాత్మ ప్రభావం నుండి విడుదల చేయబడ్డారు. మంచం పట్టిన రమిలా బెన్, తీవ్రమైన తలనొప్పి నుండి ప్రియాంక బెన్, చర్మ వ్యాధుల నుండి నరేష్ మరియు మమత; మోకాలి నొప్పి నుండి సాము బెన్ మరియు టైఫాయిడ్ నుండి కుషి బెన్ స్వస్థత పొందినందుకు. లీనా బెన్ కు సంతానంతో ఆశీర్వదించబడినందుకు.

కడుపులోని కణితి నుండి తులాజీ, నోటి పుండు నుండి షము, మలేరియా నుండి తోర్వి బెన్ మరి యు చర్మ వ్యాధి నుండి ఆశా మరియు మహిమ స్వస్థత కొరకు. మమతా బెన్ మరియు సముద్ర బె న్ లను సురక్షిత ప్రసవం కొరకు. కార్పినా మరియు కాకితార్ గ్రామాలలో కొత్త ఆరాధన సమూహాల ను స్థాపించడం కోసం. ఆశా తన నర్సింగ్ విద్యను విజయవంతంగా పూర్తి చేయడానికి. కోకియా మరియు పాటియా గ్రామాలలో చర్చిల నిర్మాణానికి అనుమతుల కోసం. అమర్‌పారా, పారా, స్నట్టా మరియు గయా గ్రామాలలో సువార్త ప్రకటనకు ద్వారాలు తెరువబడునట్లు.




# ఉత్తర ప్రదేశ్

## హసేరన్

### సురేష్ మాల్టో & ప్రేమలత మాల్టో

మిషనరీ సురేష్ మాల్టో విజయవంతమైన గుండె శస్త్రచికీత్సను బట్టి మరియు మంచిగా కోల ంకుని తిరిగి ఫీల్డ్‌కు రాగల్గినందుకు. చర్చి పెద్దలు విశ్వాసంలో బలపడటానికి మరియు దేవుని కృప ద్వారా దేవుని వాక్యంలో స్థిరపడటానికి. ఈ ఫీల్డ్‌లో స్థానిక సువార్తికుడిగా పనిచేయడానికి ముకుత్ సింగ్ నియామకం జరిగినందుకు.

మూసి వేయబడిన డకర్వాపూర్ చర్చిని తిరిగి ప్రారంభించునట్లు. హసేరన్ మరియు మోటెక్‌పూర్వా చర్చిలలో ఆరాధన క్రమంగా జరుగునట్లు. సురేష్ మాల్టో ఆరోగ్యంలో నిరంతర మెరుగుదల కొరకు.

## గోండా బాయ్స్ హాస్టల్

### ఓంప్రకాష్ గుప్తా & తుంపా చౌదరి

నట్ మరియు మోరియా సమాజాల నుండి వచ్చిన మన విశ్వాసుల సాక్ష్య జీవితాల ద్వారా, చాలామంది చర్చికి హాజరు కావడం ప్రారంభించారు. మా హోం పిల్లలు మరియు సిబ్బందిపై ప్రభువు రక్షణను బట్టి. జీసస్ ఫిల్మ్ పరిచర్య, బైబిల్ అధ్యయన సమూహాలు మరియు చిన్న ప్రార్థనా సమూహాలు ఎటువంటి అడ్డంకులు లేకుండా సజావుగా జరుగుతున్నందుకు.

మా పిల్లల విద్యా మరియు ఆధ్యాత్మిక వృద్ధి కొరకు. గ్రామ పరిచర్యలో నిమగ్నమైన మా బృందంపై దేవుని రక్షణ కొరకు. స్థానిక విశ్వాసులు వారి యొక్క తమ బంధువులు మరియు పొరుగువారితో సువార్తను పంచుకునేటట్లు. మా మిషనరీ ఓం ప్రకాష్ తల్లిదండ్రుల రక్షణ కొరకు.

## భర్తన

### రాజన్ ఎస్ & జెబ మలర్ ఎస్

పింకి మరియు సుగియా మరియు కొత్తగా మా చర్చికి వస్తున్న శ్రీబలి కుమార్తె సప్నం దురాత్మ ప్రభావం నుండి విడుదల పొందినందుకు. జోనీ మద్యపాన వ్యసనం నుండి విముక్తి కోసం. 60 మంది పెద్దలు రెండు రోజుల ఎల్డర్స్ శిక్షణా శిబిరానికి హాజరయ్యారు మరియు అది వారికి ఎంతో ఆశీర్వాదకరంగా ఉన్నందుకు.

మేగాన మరియు బైసోలి చర్చిలలో ఆరాధన సేవలు తిరిగి ప్రారంభించబడాలని. మోహిని సురక్షిత ప్రసవం కొరకు. స్థానిక సువార్తికుడు షియాం సుందర్ యొక్క చట్టపరమైన కేసుకు అనుకూలమైన ముగింపు కొరకు. మనీషా మరియు మమత కుటుంబాలకు దేవుడు సంతానం అనుగ్రహించునట్లు. హింస వలన వెనుకబడిన మథిరాంపూర్ విశ్వాసుల పునరుద్ధరణ కొరకు. కర్మేగపూర్వ చర్చి నిర్మాణం సజావుగా సాగునట్లు మరియు యువత రక్షణ కొరకు.

ఉపవాస ప్రార్థన దినం

10 డిసెంబర్ బుధవారం

## జిన్‌జాక్

### పంసోన్‌చిన్ & లున్‌చింగ్ ఎన్

కొంతమంది క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించారు. పోలా నగర్ చర్చిలో జరిగిన సండే స్కూల్ టీచర్స్ శిక్షణ మరియు స్థానిక సువార్తికుల శిక్షణ విజయవంతంగా పూర్తయినందుకు. ఎట్టావా గ్రామంలో ఆరాధన సేవలను ప్రారంభించడానికి మరియు చర్చి నిర్మాణ పనులు పూర్తి చేయడానికి.

సువార్తను వ్యతిరేకించే వారి పశ్చాత్తాపం మరియు రక్షణ కోసం. చర్చిపై ఉన్న సిలువను విరుగగొట్టి విశ్వాసులను బెదిరించిన వారి కొరకు. ప్రమాదంలో కాలు మరియు తొడ గాయాల నుండి కుట్టి పూర్తిగా కోలుకోవడం కొరకు. టైఫాయిడ్ మరియు ఇతర అంటు వ్యాధులతో బాధపడుతున్న మన విశ్వాసులకు స్వస్థత కొరకు. ఎట్టావా గ్రామంలో ఆరాధన సేవ అభివృద్ధి చెందడానికి మరియు స్థిరపడటానికి. పరిచర్యను వ్యతిరేకించే సునీల్ కుమార్ మరియు జయకరన్ మారుమనస్సు కొరకు.

## రానియా

### అనిల్ కుమార్ & కవిత

రఘునాథ్‌పూర్ ను చూడలేదు: రఘునాన్పల్లో జరిగిన యువజన శిబిరం ఆశీర్వాదకరంగా ఉంది. బరాజోర్ గ్రామంలో 15వ వార్షికోత్సవ వేడుక ప్రభువుకు మహిమకరంగా జరిగింది. 10 సంవత్సరాల వివాహ జీవితం తర్వాత లల్లికి ఒక బిడ్డతో ఆశీర్వదించబడింది.

ప్రార్థన

దురాత్మ ప్రభావం నుండి సుమిత్ర, సునీత మరియు రీనా విడుదల కొరకు. పక్షవాతం నుండి మీనాకు పూర్తి స్వస్థత కొరకు. హర్నాం కుటుంబం విశ్వాసంలో బలపడునట్లు. అక్బర్‌పూర్ గ్రామంలో కొత్తగా ఏర్పడిన సువార్త వ్యతిరేకుల సమూహం నుండి మా మిషనరీ బృందానికి ప్రభువు రక్షణ కొరకు. అనారోగ్యం కారణంగా వెనక్కి తగ్గిన ఊర్మిళ కుటుంబం విశ్వాసంలో పునరుద్ధరించబడునట్లు మరియు స్వస్థత పొందుకునేటట్లు.

## దేవుని సమక్షంలో, అన్నీ సాధ్యమే!

పంజాబ్‌లోని బట్టల మిషన్ ఫీల్డ్‌లోని జోహన్ నాగల్ గ్రామానికి చెందిన 35 ఏళ్ల విశ్వాసి పరాన్జిత్ ముగ్గురు పిల్లల తల్లి. ఆమెకు జరిగిన ఘోర ప్రమాదంలో ఆమె తల చీలిపోయింది. ఆసుపత్రిలో వైద్యులు మొదట ఆమెను రక్షించలేమని చెప్పారు. కానీ విశ్వాసులు కన్నీళ్లతో ప్రార్థించినప్పుడు శస్త్రచికిత్స చేయడానికి ప్రభువు వైద్యులను ప్రేరేపించాడు. సమాజం యొక్క హృదయపూర్వక ప్రార్థనల ద్వారా, ఆపరేషన్ విజయవంతంగా పూర్తయింది మరియు పరాన్జిత్ మంచి ఆరోగ్యంతో ఇంటికి తిరిగి వచ్చింది. హల్లెలూయా!




## బస్తీ

### శ్రీనివాసన్ జె & షీబా జి చంద్ర

శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడుతున్న సునీతపై వైద్యులు ఆశలు వదులుకున్నప్పుడు, విశ్వాసులు ప్రార్థనల ద్వారా ప్రభువు అద్భుతమైన స్వస్థతను అందించాడు. వ్యతిరేకత మధ్య ఫాలోఅప్ పరిచర్య స్థిరంగా కొనసాగుతోంది. ప్రార్థనల ద్వారా సంగీతకు ముగ్గురు కుమార్తెలు పుట్టిన తర్వాత ఒక మగబిడ్డ పుట్టాడు.

మన విశ్వాసి రేఖ భర్త మరియు ఇద్దరు కుమార్తెలు తమ తల్లిని కోల్పోయినందున ఆదరణ కొరకు. కాలేయం మరియు రక్త ఇన్ఫెక్షన్లతో బాధపడుతున్న రామరాజ్ మరియు సీమ స్వస్థత కోసం. గృహ ప్రార్థన సమూహాలు ఎటువంటి ఆటంకాలు లేకుండా కొనసాగునట్లు. రాబోయే చర్చి పెద్దలు మరియు యువత శిక్షణ సమావేశం ఒక ఆశీర్వాదంగా ఉండునట్లు. తన క్రైస్తవ విశ్వాసం కారణంగా తన పొరుగు వారి నుండి బెదిరింపులు మరియు వ్యతిరేకతను ఎదుర్కొంటున్న పుల్మతికి రక్షణ కొరకు.

## పోఖ్రాయన్

### శాంత కుమార్ & జిన్సీ

మాంజా గ్రామంలో జరిగిన విశ్వాసుల సమావేశంలో చాలామంది విశ్వాసులు పాల్గొని ఆధ్యాత్మిక ఆశీర్వాదం పొందారు. మా విశ్వాసి కుమారుడు రంతిత్ వివాహం మంచిగా జరిగింది. నట్ పంచాయతీ పెద్ద ఇంట్లో జరిగిన సత్సంగ్ సమావేశం సువార్త విన్న అనేక మందిని ఆకర్షించింది మరియు ప్రయాగ్రాజ్ ప్రాంతంలో కొత్త ఆరాధన సమూహాన్ని స్థాపించడానికి ప్రభువు సహాయం చేశారు. వినీత వివాహం క్రైస్తవ పద్ధతిలో ఘనంగా జరిగింది. యువజన శిబిరానికి చెందిన డాలీ అనే యువతి రక్తంలో చక్కెర తక్కువగా ఉండటం వల్ల శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కారణంగా సమీపంలోని ఆసుపత్రిలో ఆమెకు చికిత్స చేయలేనప్పుడు, దూరంగా ఉన్న మిషన్ ఆసుపత్రికి తీసుకెళ్ళగా, అక్కడ ఆమెకు తగిన చికిత్స అందించడం ద్వారా స్వస్థత పొందుకుంది.

పోఖ్రాయన్ సిడిసి లో నిర్వహణ పనులు సకాలంలో పూర్తి కావడానికి మరియు మా సంస్థ ఆధ్వర్యంలో చర్చి పత్రాల బదిలీ కోసం. మాన్సా చర్చి వద్ద కాంపౌండ్ వాల్ నిర్మాణం త్వరలో పూరి కావడానికి. సువార్త ఇంకా ప్రకటించబడని నట్ ప్రజా సమూహం గ్రామాలలో సువార్త ప్రకటన కొరకు మరియు నట్ కమ్యూనిటీ పిల్లల కోసం ఒక హాస్టల్ నిర్మించబడటానికి. మా వృద్ధ విశ్వాసుల కోసం వయోజన అక్షరాస్యత కార్యక్రమాలు మరియు కుట్టు తరగతుల ప్రారంభించునట్లు. మరణించిన సంజయ్ కుటుంబానికి ప్రభువు యొక్క దైవిక ఓదార్పు కోసం.




# మధ్యప్రదేశ్

## దబ్రా

### సతికాంత పరిచ్ఛా & సాగరిక ప్రధాన్

సుతన్‌పూర్, కితేంద్ర, నాయగావ్ మరియు పితార్వర్ గ్రామాలలో విశ్వాసుల సమావేశాలు నిర్వహించగలిగాము మరియు రెండు ప్రాంతాలలో పెద్దల శిక్షణా శిబిరం జరిగింది. సానన్ మరియు సెక్రా గ్రామాలలో జరిగిన సత్సంగ్ సమావేశాలలో చాలామంది ఆసక్తిగా పాల్గొన్నారు. హసీనా కుటుంబానికి ప్రభువు ఒక బిడ్డను అనుగ్రహించాడు. విశ్వాసులు లేఖనాలను కంఠస్థం చేయడానికి ఆసక్తిని చూపిస్తున్నారు.

మమతా బాయి దురాత్మ ప్రభావం నుండి మరియు వెన్ను నొప్పి నుండి స్వస్థత కోసం. సోదరులు అనిల్ మరియు మహేష్ మధ్య దైవిక శాంతి మరియు సయోధ్య కోసం. జీర్ణ సంబంధిత వ్యాధి నుండి అనిల్ స్వస్థత కోసం. డాక్రా మరియు బిధర్వర్ ప్రాంతాలలో సేవ చేయడానికి నిబద్ధత కలిగిన స్థానిక సువార్తికులను ప్రభువు లేవనెత్తునట్లు. ప్రేమ్ నగర్‌లో చర్చి నిర్మాణ పనుల ప్రారంభం కొరకు.

## ఖర్గోన్

### బినిత్ ప్రసాద్ బర్ధన్ & అమోజితా నాయక్

తెలియని వ్యాధితో బాధపడుతున్న అవాన్ బాయి, క్రీస్తును అంగీకరించి ప్రార్థించినప్పుడు పూర్తి స్వస్థతను పొందాడు. సాతాను శక్తులచే హింసించబడిన ఉమా ఉపవాస ప్రార్థన సమావేశానికి వచ్చి అద్భుతమైన విడుదలను అనుభవించింది. నిరంతరం భయంతో బాధపడుతున్న రమేష్ బాయి ప్రార్థన ద్వారా విముక్తి పొందాడు. సరి మెడలోని కణితి స్వస్థత పొందుకుంది మరియు ప్రార్థనలకు ప్రతిస్పందనగా ప్రభువు అర్జున్‌కు అతని పాపపు స్థితి నుండి పశ్చాత్తాపానికి తీసుకువచ్చాడు.

నోటి క్యాన్సర్ నుండి బెలార్సింగ్ స్వస్థత కోసం, ప్రశాంత్ తల్లి రొమ్ము క్యాన్సర్ నుండి మరియు తరచుగా అపస్మారక స్థితిలో ఉన్న నేహా కోసం. కామెర్లు కారణంగా ప్రస్తుతం కోమాలో ఉన్న అనిత బిడ్డకు దేవుని స్వస్థత కొరకు. 12 సంవత్సరాలుగా సంతానం కోసం చూస్తున్న సమితాబెన్ మరియు హీనాబెన్ పిల్లలతో ఆశీర్వదించబడాలని. పాలక్‌పాడ, పయ్యురియా మరియు బిష్ఠాన్ ప్రాంతాలలో వ్యతిరేకత ఆగిపోవాలని మరియు సువార్తను వ్యతిరేకించే వారు పశ్చాత్తాపపడునట్లు.




*పుట్టిన రోజు*

శ్రీమతి షీబా జాస్మిన్ జుబరాజ్

# బీహార్

## రాణిగంజ్ / అరారియా

### ధర్మేంద్ర & మధు స్మిత

దురాత్మ ప్రభావం నుండి పూనం దేవి మరియు సంజన్ దేవి విడుదలను బట్టి. పంజాబ్ నుండి పని కోసం వెళ్ళిన మన విశ్వాసులు శాంతన్ రిషిదేవ్, వినోద్ రిషిదేవ్ సురక్షితంగా తిరిగి రావడానికి. ఒక వ్యక్తి క్రీస్తును తన వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించి బహిరంగంగా తన విశ్వాసాన్ని అంగీకరించాడు. డెథిమ్ కాట్మై, కజ్బి మరియు జైప్రకాష్ నగర్‌లలో ఆరాధన సేవలు ఎటువంటి ఆటంకం లేకుండా కొనసాగుతున్నాయి.

బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్న కొత్త పరిచయస్తుడైన బబ్లు రిషిదేవ్‌కు అద్భుతమైన స్వస్థత కొరకు. ఇటీవలే చనిపోయిన బిడ్డను ప్రసవించిన రిము దేవికి ఆదరణ కొరకు. కెందుల దేవి తక్కువ బ్లడ్ కౌంట్ నుండి కోలుకోవడానికి. మన విశ్వాసుల విశ్వాసాన్ని తప్పుదారి పట్టించే మరియు అడ్డుకునే స్థానిక పాస్టర్ల పశ్చాత్తాపం కోసం. సల్దేవ్, రిషిదేవ్ మరియు బిందు రిషిదేవ్ కుటుంబాలు ప్రభువులో ఎదగడానికి మరియు విశ్వాసంలో స్థిరంగా ఉండటానికి.

# జార్ఖండ్

## చందోపని

### జ్ఞానపండితన్ & శాంతి

22 గ్రామాలలో ఫాలోఅప్ పరిచర్య నిర్వహించడానికి మరియు రెండు ప్రదేశాలలో జీసస్ ఫిల్మ్‌ను ప్రదర్శించడానికి అవకాశం లభించినందుకు. రామచంద్ర రాయ్ మరియు సానిశార్య రాయ్ సువార్త వినడానికి ఆసక్తి చూపిస్తున్నారు. ప్రార్థన ద్వారా మన స్థానిక సువార్తికుడి కుమారుడు ఇమ్మాన్యుయేల్‌ను కాలి గాయం నుండి ప్రభువు స్వస్థపరిచాడు.

లోక్య దేబి శారీరక బలహీనత నుండి కోలుకోవాలని మరియు ఆమె ఆరాధనకు క్రమంగా హాజరు కాగలగాలి. కరెన్ టైఫాయిడ్ నుండి స్వస్థత పొందాలని. మానసికరుగ్మతకు చికిత్స పొందుతున్న ప్రేమ్‌రాయ్ పూర్తిగా కోలుకోవాలని. రోహన్ రాయ్ స్వస్థత పొందాలని. దేశీ పూజర్ ప్రభువుపై విశ్వాసం తిరిగి పొందాలని.

## యెహోవా రాఫా

పంజాబ్‌లోని భాగ్‌పూర్ణ మిషన్ ఫీల్డ్‌లోని ముస్లిం సమాజానికి చెందిన దన్యా సీనాజ్ అనే యువతి అనేక సంవత్సరాలుగా పక్షవాతంతో బాధపడుతోంది మరియు ఆమె రెండు కాళ్ళను కోల్పోయింది. ఆమె లుకేమియా (రక్త క్యాన్సర్) తో కూడా పోరాడుతోంది. మా మిషనరీ కుటుంబం ఆమెను కలిసి ఆమె కోసం ప్రార్థించింది. ఆమెకు ఒక బైబిల్ ఇచ్చింది మరియు దానిని చదవమని ప్రోత్సహించింది. దన్యా లేఖనాలను చదివుతూ విశ్వాసంతో ప్రార్థించింది. దేవుడు ఆమెను పక్షవాతం నుండి అద్భుతంగా స్వస్థపరిచాడు మరియు ఆమెను క్యాన్సర్ నుండి స్వస్థపరుస్తూ ఉన్నాడు. వైద్య పరీక్షలు ఇప్పుడు ఆమె 70% కోలుకున్నట్లు చూపిస్తున్నాయి. తాన్య పూర్తి స్వస్థత కోసం విశ్వాసంతో ప్రార్థిస్తూనే ఉందాం.




*పుట్టిన రోజు*

శ్రీమతి రాణి జెసిల్ట్ పాల్ ఆల్బర్ట్

## డోని బిచాకాని

### టింగ్గేయు జెమ్ & ఎల్లా జెమె

ప్రభువు దయతో నాలుగు ప్రదేశాలలో రాజ్‌మహల్ ప్రాథమిక పాఠశాలలు విజయవంతంగా పూర్తి కావడానికి. 21 కేంద్రాలలో జరిగిన బిబి ఎస్ ఉపాధ్యాయ శిక్షణ మరియు విబిఎస్ ఫలవంతమైన నిర్వహణను బట్టి. చాలా సంవత్సరాల ప్రార్థన మరియు విజ్ఞప్తి తర్వాత, ప్రభుత్వం పోచోకురియా గ్రామంలో సిమెంట్ రోడ్డును నిర్మించింది. పిల్లలు లేఖన పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

మొదటి బిడ్డను కోల్పోయిన అసిరియా ప్రేమల మరియు విల్సన్ మాల్టోకు దేవుని ఓదార్పు కొరకు సాన్నిహిత్యం. వివిధ కేంద్రాలకు సరుకులను రవాణా చేయడానికి నాలుగు చక్రాల వాహనం ఏర్పాటైనందుకు. 21 ప్రాథమిక పాఠశాలల్లో పనిచేస్తున్న 77 మంది స్థానిక ఉపాధ్యాయులు మరియు 44 మంది వంటవారి ఆధ్యాత్మిక వృద్ధి కొరకు. 6 కేంద్రాలలో ఆంగ్ల ఉపాధ్యాయుల నియామకం కోసం.

## అమలాగాచి

### గజెన్ చంపామరీ & రోషిలా

సంబహార్ గ్రామ ప్రజలు రోజువారీ సాయంత్రం సమావేశాలలో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. మన మిషనరీలను రోడ్డు ప్రమాదం నుండి ప్రభువు రక్షించాడు. ఒకప్పుడు సంబహార్ గ్రామంలో క్రైస్తవులను తృణీకరించిన మాంత్రికుడి హృదయంలో మార్పు జరుగుతోంది. ఆధ్యాత్మిక మేళా నుండి తిరిగి వస్తున్న విశ్వాసులు ప్రమాదానికి గురైనప్పుడు స్వల్ప గాయాలతో రక్షించబడినందుకు.

క్రీస్తుపై తమ విశ్వాసాన్ని కొత్తగా ఒప్పుకున్న వారు ఆత్మీయ ఎదుగుదల కొరకు. మన చర్చి పెద్ద భార్య సలోమి అధిక రక్తపోటు నుండి కోలుకోవడానికి. చర్చి పెద్ద శామ్యూల్ బహారీ కుటుంబంతో ఉండటానికి, అతని భార్య ఇరవై సంవత్సరాల వివాహం తర్వాత గర్భం దాల్చింది కానీ పుట్టిన వెంటనే విచారకరంగా బిడ్డను కోల్పోయింది. విశ్వాసం యొక్క బహిరంగ ఒప్పుకోలుకు సిద్ధమవుతున్న వారిని అడ్డుకునే మాంత్రికుడి పశ్చాత్తాపం మరియు పరివర్తన కొరకు. మన మిషనరీ చంపామరీ మూత్రపిండాల్లో రాళ్ల నుండి మరియు అతని భార్య రోషిలాకు అధిక రక్తపోటు నుండి స్వస్థత కొరకు




*పుట్టిన రోజు*

శ్రీమతి ఏంజెల్ రొంజయ్ నర్జారీ

## అమరపద

### వ్యాసుబాబు & సౌందర్య

కలిడోగ వద్ద చర్చి నిర్మాణం పూర్తయింది మరియు దేవుని మహిమ కోసం ప్రతిష్ట జరిగింది. తిలైపారా గ్రామంలో చర్చి నిర్మాణం కోసం భూమి సేకరణ జరిగింది. ఉక్కిల్ ముర్ము పక్షవాతం నుండి, బాబులాల్ టుడును మూర్ఛ నుండి మరియు సునీతా సోరెన్, ధోన్ను టుడు పాము కాటు నుండి అద్భుతంగా స్వస్థత పొందారు.

తప్పుడు బోధనల ద్వారా విశ్వాసులను తప్పుదారి పట్టించిన సునీల్ హన్స్‌డా, మున్ని హెంబ్రోమ్ మరియు పుడాన్ టుడు పశ్చాత్తాపం కొరకు. రాత్రిపూట వితంతువు హెూబన్‌పాటి ముర్మును ఇబ్బంది పెట్టే వారి నుండి దేవుని రక్షణ కొరకు. న్యుమోనియా నుండి జాయ్ మరాండి మరియు అపెండిసైటిస్ శస్త్రచికిత్స తర్వాత కోలుకుంటున్న సురేష్ ముర్ము స్వస్థత కొరకు. దురాత్మ ప్రభావం నుండి మనోజ్ డెహ్రీ విడుదల కొరకు.

## ఖరోని

### యెల్ములర్ స్వప్నిల్ & తాడ్వి మనీషా

కాగర్ గ్రామంలో నిర్వహించిన సోల్ విన్నర్స్ శిక్షణలో చాలామంది విశ్వాసులు పాల్గొని ఆశీర్వదించబడ్డారు. మూడు రోజుల పిల్లల శిబిరంలో వివిధ మిషన్ ఫీల్డ్‌ల నుండి సుమారు 180 మంది పిల్లలు పాల్గొన్నారు. ప్రార్థన ద్వారా దుర్గా దెహ్రీని కంటి వ్యాధి నుండి ప్రభువు పూర్తిగా స్వస్థపరిచాడు. దేవుని స్వస్థత స్పర్శ కూడా మహాదేవ్ దెహ్రీ కుటుంబంపై ఉంది, వీరిలో చాలామంది అనారోగ్యంతో ఉన్నారు.

చాలా రోజులుగా తీవ్రమైన కడుపు నొప్పితో బాధపడుతున్న రంజిత్ దెహ్రీ స్వస్థత కోసం. కొత్తగా విశ్వసించిన ప్రదీప్ కుమార్ కుటుంబం విశ్వాసంలో బలంగా ఎదగడానికి. బాసిత్‌గుండి, నిమ్దుంగా, కోల్వార్ మరియు నమోధి గ్రామాలలో చర్చి నిర్మాణానికి తగిన భూమిని సేకరించడం కొరకు. తల్లిదండ్రులకు అవిధేయత చూపి ఆరాధనను నిర్లక్ష్యం చేస్తున్న అమోస్ దెహ్రీ పశ్చాత్తాపం మరియు పునరుద్ధరణ.




**పుట్టిన రోజు**
శ్రీమతి కవిత తిమ్మేష్, ఫెలిక్స్ కమలియోల్ ఎడ్వర్డ్

## పకురియా

### ఇమ్మాన్యుయేల్ ముర్ము & నీలా హన్స్‌డా

చాలామంది విశ్వాసులు ప్రార్థన ద్వారా కామెర్లు మరియు టైఫాయిడ్ నుండి స్వస్థత పొందారు. రెండు కేంద్రాలలో జరిగిన సమావేశాలకు హాజరైన పిల్లలు ఆసక్తిగా లేఖనాలను కంఠస్థం చేస్తున్నారు. పిల్లల మేళా, ప్రార్థనా బృంద నాయకుల సమావేశం మరియు యువజన శిబిరం దేవుని కృపతో సజావుగా జరిగాయి.

నిరాశ నుండి బకులు టుడు, రూబెన్ హెంబ్రోమ్ మరియు సుందరి ముర్ము; పక్షవాతం నుండి సోనోట్ టుడు; రాత్రి సమయంలో అంధత్వం నుండి రాణి మరాండి; చర్మ సంక్రమణ నుండి పుల్మని ముర్ము స్వస్థత కొరకు. సంధాపూర్ గ్రామంలోని విశ్వాసులు క్రీస్తును అంగీకరించకుండా నిరోధించి, పరిచర్యను అడ్డుకునే లోకీరాం హన్స్‌డక్ పశ్చాత్తాపం కోసం. చర్చి పెద్ద జెక్కం టుడు ఎదుర్కొంటున్న భూమి సమస్య యొక్క శీఘ్ర పరిష్కారం కోసం. ఫిలిప్ హన్స్‌డాక్ కుటుంబం క్రీస్తుపై తమ విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకొనునట్లు

## హన్స్‌దిహా

### సెంథిల్ కుమార్ & ముత్తు సెల్వి

దివాన్ ముర్ము తప్పిపోయిన ఆవు రెండు రోజుల ప్రార్థన తర్వాత సురక్షితంగా దొరికింది. మా విశ్వాసుల పొలాల్లో పంటలను ప్రభువు ఆశీర్వదించాడు. ఎముక విరిగి చాలా నెలలుగా నడవలేని స్థితిలో ఉన్న సంజలి కిస్కు అద్భుతంగా కోలుకుంది. వివిధ వ్యాధులను ఎదుర్కొంటున్న మా మిషనరీ కుటుంబాలపై ప్రభువు దయగల రక్షణను బట్టి.

ఒక వారం వ్యవధిలో తన సోదరిని మరియు ఆమె భర్తను కోల్పోయిన మిషనరీ చార్లెస్ కుటుంబానికి దైవిక ఓదార్పు కొరకు. చర్చి పెద్ద హోప్నా మరాండి దీర్ఘకాలిక అనారోగ్యం నుండి స్వస్థత కొరకు. పేగు శస్త్రచికిత్స కారణంగా ఏడాదిన్నరకు పైగా బాధపడుతున్న శ్రీమతి ముర్ము దైవిక స్వస్థత కొరకు.

ఉపవాస
ప్రార్థన దినం




## మెర్సీ గర్ల్స్ హాస్టల్ - రంగా

### పీటర్ ప్రభాహరన్ & విమల జె

యువజన శిబిరానికి హాజరైన పిల్లలు అంకితభావ సమయాన్ని మరియు వారి రక్షణ యొక్క నూతన నిశ్చయతను అనుభవించారు. బ్రదర్ నవనీథర్ నేతృత్వంలోని శిబిరంలో చాలామంది పూర్తికాల పరిచర్యకు తమను తాము అంకితం చేసుకున్నారు. ప్రభువు సోనాల్ హన్స్డాను మూర్ఛ వ్యాధి నుండి స్వస్థపరిచాడు మరియు గత నెల రోజులుగా అనారోగ్యంతో ఉన్న 65 మంది పిల్లలను దయతో పునరుద్ధరించాడు. ప్రభువు తన కృపతో జనరేటర్ మరియు ట్రాన్స్ఫార్మర్ను కూడా అందించాడు.

తగిన మరియు నిబద్ధత కలిగిన వార్డెన్ మరియు ఉపాధ్యాయుని నియామకం కోసం. రాబోయే చల్లని శీతాకాలంలో మా పిల్లలపై దేవుని రక్షణ కొరకు. అల్బిన్ సోరెన్ మరియు సుశిలా మరాండి, వారి నర్సింగ్ కోర్సులను కొనసాగిస్తున్నప్పుడు దైవిక జ్ఞానంతో నిండి ఉండటానికి. తరచుగా అనారోగ్యానికి గురయ్యే అల్బినా, బేటీ కిస్కు మరియు శాంతి మరాండిలకు స్వస్థత కొరకు. మా హోం వంటవాడు బాబులాల్ సోరెన్ కుటుంబానికి దేవుడు సంతానాన్ని అనుగ్రహించునట్లు.

## మాణిక

### వేదమాణిక్యం & అప్పదురై జెబా

కుమారేహి గ్రామానికి చెందిన ప్రియతం కుమారి ప్రార్థన ద్వారా దురాత్మ ప్రభావం నుండి విముక్తి పొందారు. ద్వారకా గ్రామానికి చెందిన కిరణ్ దేవి 15 సంవత్సరాల వివాహ జీవితం తర్వాత గర్భం దాల్చింది. శిక్షణకు హాజరైన యువకులలో కొద్దిమంది ఆరాధన సేవలను నడిపించగల ంగుతున్నారు. దేవుడు మన మిషనరీలలో చాలామందిని విషపూరిత పాము కాటు నుండి రక్షించాడు.

వినీతా దేవి, కరిష్మా కుమారి మరియు రింకు దేవి మూర్ఛ నుండి స్వస్థత పొందాలని. మన కొత్త విశ్వాసి సీమా దేవిని కాలేయ సమస్య నుండి మరియు సానిచర్ను 8వ సారి చికిత్స పొందుతున్న టిబి నుండి దేవుడు స్వస్థపరచాలని. విశ్వాసంలో వెనక్కి తగ్గిన రూబీ దేవి తిరిగి రావాలని. లఖన్, అండు బుయాన్, సంజయ్ బుయాన్, శివశంకర్ రామ్, సాథెర్న్ బుయాన్, అజయ్ బుయాన్, మందు బుయాన్, రంజానం బుయాన్ మరియు బీరేందర్ పార్థి రక్షణ కొరకు.




# పశ్చిమ బెంగాల్

## మాల్డా

### ఉదీప్త కుమార్ & సుర్జ్యకాంతి

ప్రమాదం నుండి మిషనరీ కుటుంబం అద్భుతం రక్షించబడినందుకు. క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించిన వారిని బట్టి. అబిజీ బహారియా మరియు రీనాలకు బలహీనత నుండి లభించిన స్వస్థతను బట్టి. సీతల్‌పూర్ గ్రామంలో చాలామంది దురాత్మ ప్రభావం నుండి మరియు వివిధ వ్యాధుల నుండి విముక్తిని అనుభవించారు. మాల్డా ప్రాంతంలో కామెర్లు మరియు టైఫాయిడ్ వ్యాప్తిని ప్రభువు అరికట్టడానికి మరియు వరదల మధ్య మిషనరీలు మరియు విశ్వాసులపై ఆయన నిరంతర రక్షణ కోసం. సువార్తికుల శిక్షణ కొరకు.

## ఇటాహార్

### సోలమన్ ఎ & సుగంధి

6 గ్రామాలలో జరిగిన రాత్రి సమావేశాలు మరియు ఒక కొత్త గ్రామంలో సువార్త ప్రకటన జరిగాయి. రక్త సంక్రమణ నుండి సుక్లాల్ మారండికి మరియు మంచం పట్టిన ముని సోరెన్‌కు స్వస్థత లభించింది. ప్రభువు సహాయంతో యువత శిక్షణ, చర్చి పెద్దల శిక్షణ మరియు చిన్న సమూహ నాయకుల శిక్షణ రెండు గ్రామాలలో విజయవంతంగా నిర్వహించబడ్డాయి.

ఉత్త్రర్తిజ్‌పూర్ జిల్లాలో లోత్తైన ఆధ్యాత్మిక పునరుజ్జీవనం కోసం, సువార్తను వ్యతిరేకించే హెలాప్నా కిస్కు, బోరోట్ ముర్ము, మోజ్లా ముర్ము, జైమోన్ మరాండి మరియు సుసుత్ మరాండి పశ్చాత్తాపపడి క్రీస్తు ప్రేమను అనుభవించాలని. స్వచ్ఛంద సేవకురాలు మెల్కో సోరన్, చర్చి పెద్ద అరోతి సోరెన్ మరియు ఆమె సోదరీమణులు తగిన జీవిత భాగస్వాములను కనుగొనడంలో దేవుని సహాయం కొరకు. పక్షవాతం మరియు ఆమె కుటుంబం విడిచిపెట్టిన కొత్త విశ్వాసి పుట్టు ముర్ముకు పూర్తి స్వస్థత కొరకు.

## స్తుతి త్యాగం!

మహారాష్ట్రలోని తలోడా మిషన్ ఫీల్డ్‌కు చెందిన వీణాబాయి దయ్యాల అణచివేతకు గురై ఐదు సంవత్సరాలుగా అడవిలో తిరుగుతోంది. ఆమె తల్లిదండ్రులు అనేక ప్రదేశాలలో సహాయం కోరారు మరియు చాలా డబ్బు ఖర్చు చేసినా ఏదీ ఉపశమనం కలిగించలేదు. మన విశ్వాసులు ఉపవాస ప్రార్థన కోసం చేరినప్పుడు, వారు ఆమె కోసం హృదయపూర్వకంగా ప్రార్థించారు. దేవుడు ఆమెకు అద్భుతమైన విముక్తిని ప్రసాదించాడు. కృతజ్ఞతగా, వీణా బాయి తన ఇంట్లో ప్రార్థన సమావేశాన్ని ఏర్పాటు చేసి తన బంధువులను ఆహ్వానించింది. హాజరైన వారు మొదటిసారి సువార్తను విన్నారు. దేవునికి మహిమ కలుగుగాక!




*పుట్టిన రోజు*

శ్రీమతి నిషా డేవిడ్ మసీహ్

## బాలూర్ఘాట్

### దీపరత్న & మిథ్లేష్

జోనాథన్ ముర్ము క్రీస్తు యేసును తన వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించాడు. గత నెలలో జరిగిన అన్ని మిషన్ కార్యక్రమాలు సజావుగా, ఎటువంటి ఆటంకాలు లేకుండా జరిగాయి. రెండు గ్రామాలలో జరిగిన రాత్రి సమావేశాలలో చాలామంది ఆసక్తిగా పాల్గొన్నారు. రాత్రి ప్రార్థనలలో చేరిన మిండీ హెంబ్రోమ్ మరియు ఆమె కోడళ్ళు దురాత్మ ప్రభావం నుండి విముక్తిని అనుభవించారు.

బాదల్‌పూర్, డాంగి, దడుకేడోలా, తరజ్‌పూర్, బోలిడంగ మరియు కోయిరామ్ గ్రామాల ప్రజలు ప్రభువైన యేసుక్రీస్తుపై పూర్తి హృదయంతో విశ్వాసంతో సువార్తను స్వీకరించడానికి. చర్చి పెద్దలు మరియు విశ్వాసులు దేవుని వాక్యంలో దృఢంగా ఎదగడానికి. స్థానిక సువార్తికుడు శాంసన్ హన్స్‌డా మరియు అతని కుటుంబాన్ని ప్రభువు పరిచర్యలో శక్తివంతంగా ఉపయోగించుకోవడానికి.

## పకువాహాట్

### దిహే ఎస్ & చరణి

13 గ్రామాలలో ప్రదర్శించబడిన జీసస్ ఫిల్మ్ మరియు 4 గ్రామాలలో నిర్వహించిన కొత్త విశ్వాసుల ఆధ్యాత్మిక సమావేశాలను బట్టి. విశ్వాసంలో వెనక్కి తగ్గిన నలుగురు వ్యక్తులు ప్రభువు వద్దకు తిరిగి వచ్చి ఇప్పుడు సంతోషంగా చర్చికి హాజరవుతున్నారు. మా ప్రార్థనలకు సమాధానంగా స్థానిక సువార్తికుడు బిరిడాన్ టుడు మరియు అతని కుటుంబం పరిచర్య కోసం లేవనెత్తబడ్డారు. ప్రభువు మిషనరీలను ప్రమాదాలు మరియు అనారోగ్యాల నుండి రక్షించాడు.

మన విశ్వాసులు తమ సాక్ష్యాల ద్వారా అనేకులను క్రీస్తు వైపు నడిపించడానికి. కొత్త విశ్వాసులు విశ్వాసంలో ఎదగునట్లు. ఈ ఫీల్డ్‌లోని ప్రజలు క్రీస్తును అంగీకరించకుండా నిరోధించే మద్యపానం, మూఢ నమ్మకాలు మరియు వ్యతిరేకత కొరకు. తప్పుడు సువార్తను ప్రకటించి, విశ్వాసులను మభ్యపెడుతున్న పాస్టర్ల కోసం.

# ఛత్తీస్‌ఘర్

## చంపా

### వినోద్ కుమార్ సింగ్ & ప్రవతి

సోర్వట్టి గ్రామంలో ఒక కొత్త ఆరాధన సమూహం స్థాపించబడింది. ఈ సమావేశాన్ని వ్యతిరేకించిన కొందరు ఉన్నప్పటికీ, ప్రభువు ఆరాధనను రక్షించి దానిని కొనసాగించేలా చేశాడు. 6 గురు వ్యక్తులు క్రీస్తు యేసును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించారు మరియు రెండు రోజుల ఆధ్యాత్మిక మేళా ద్వారా చాలామంది ఆధ్యాత్మికంగా బలపడ్డారు.

ఇళ్లలో ఇప్పటికీ ఆరాధన సేవలు జరిగే గ్రామాలలో చర్చిల వేగవంతమైన నిర్మాణం కోసం. పెరుగుతున్న హింసల మధ్య విశ్వాసులు మరియు స్థానిక సువార్తికులు విశ్వాసంలో స్థిరంగా ఉండునట్లు. తమ విశ్వాసం యొక్క బహిరంగ ఒప్పుకోలుకు సిద్ధమవుతున్న వారి ఆధ్యాత్మిక నడకలో పరిణతి చెందడానికి మరియు రాబోయే అన్ని పరిచర్య ప్రణాళికలు అడ్డంకులు లేకుండా జరుగునట్లు.




*పుట్టిన రోజు*

శ్రీమతి దేవ కిరుబాయ్ విజయ్ బాబు

## హోతి

### దినేష్ కుమార్ & నీతు కె.ఎం.

కిరారి, కిట్కావారి మరియు లాపెట్ గ్రామాలలో ఆరాధన సేవలలో చాలా మంది కొత్తవారు చేరారు. 2 గ్రామాలలో మూడు రోజుల ఉపవాస ప్రార్థన సమర్థవంతంగా నిర్వహించబడింది మరియు 2 కొత్త గ్రామాలలో సువార్త ప్రకటించబడింది. చాలా సంవత్సరాల ప్రార్థన మరియు నిరీక్షణ తర్వాత ప్రభువు సార్థి కుటుంబానికి ఒక బిడ్డను అనుగ్రహించాడు మరియు విశ్వాసి తేజకు తగిన జీవిత భాగస్వామిని అందించాడు.

దురాత్మ ప్రభావం నుండి నందు రథ్య విముక్తి కోసం మరియు పక్షవాతం నుండి సఖేల్ సింగ్ స్వస్థత కోసం. సత్యం మరియు బలరాం వారి పాపపు అలవాట్ల నుండి విముక్తి కోసం. రథ్య ప్రజా సమూహాలలో ప్రభువు ఆధ్యాత్మిక పునరుజ్జీవనాన్ని తీసుకురావడం కోసం. మన మిషనరీలకు తగిన అద్దె ఇల్లు మరియు వారి వృద్ధ తల్లిదండ్రులకు దేవుని నిరంతర రక్షణ మరియు మంచి ఆరోగ్యం కోసం.

## పాలీ

### డితుంగ్‌బౌ మలంగ్‌మేయ్ సనాలుంగ్

కజన్‌పూర్ గ్రామంలో జరిగిన ఆత్మ విజేతల శిక్షణకు నాలుగు గ్రామాల నుండి విశ్వాసులు హాజరై ఆశీర్వదించబడ్డారు. మా మిషనరీ కుటుంబాన్ని, స్థానిక సువార్తికుడు బహెరాన్ కుటుంబాన్ని మరియు విశ్వాసి మోతిరాంను ద్విచక్ర వాహన ప్రమాదం నుండి ప్రభువు అద్భుతంగా రక్షించాడు. మూడు నెలలుగా నిరాశతో బాధపడుతున్న సుబాకుమారి ఉపవాస ప్రార్థనకు హాజరైన తర్వాత పూర్తిగా స్వస్థత పొందింది.

మద్యపానం మరియు తల్లిదండ్రుల పట్ల తిరుగుబాటు ప్రవర్తనతో ఉన్న మోహన్ మరియు సురేష్ పశ్చాత్తాపపడి ఈ అలవాటును విడిచిపెట్టునట్లు. కార్త్-పచాలి, సబోరా, విష్పూర్, సల్కి, పుక్బారా, సిర్బాని, పైనాషిజార్, బోండి మరియు బరేముడా గ్రామాలలో సువార్తకు తెరిచిన ద్వారాల కోసం. విశ్వాసులను అడ్డుకునే ఆలయ పూజారి సోమనాథ్ మన ప్రభువు ప్రేమను అనుభవించడానికి. సామ్రోకు నిరాశ నుండి, రాజ్‌కుమార్‌కు టైఫాయిడ్, కామెర్లు నుండి మరియు మణిరాంకు చర్మ వ్యాధి నుండి పూర్తి స్వస్థత కోసం.

**21**
**డిసెంబర్**
ఆదివారం

# ఒడిస్సా

## రిములి

### అరవింద్ కుమార్ & హెలెన్ మరియం

కోకోనా గ్రామానికి చెందిన గోబి ముండాకు సురక్షితమైన ప్రసవంను బట్టి. ప్రభువు దయతో సునియా ముండా మరియు సులోచన బెంగారాలను వాంతులు మరియు కడుపు నొప్పి నుండి, థాన్సా బెంగారా మరియు మోసెస్ బిరువాను టైఫాయిడ్ జ్వరం నుండి మరియు ఇమ్మాన్స మరియు లిన్నా బెంగారాను జలుబు మరియు జ్వరం నుండి స్వస్థపరిచాడు. చెన్నై ప్రార్థన సమూహాలతో ఉత్కల్ ఫీల్డ్ పరిచర్య గురించి పంచుకోవడానికి మన మిషనరీకి ప్రభువు సహాయం చేశారు.

సము ముండా తలపై ఉన్న కురుపుల నుండి స్వస్థత కోసం. కార్తీక్ కుమారుడు మరియు బత్బిలా గ్రామానికి చెందిన రాజా హానికరమైన స్నేహాల నుండి విముక్తి పొంది, హృదయపూర్వకంగా ప్రభువు వైపు తిరగడం కోసం. అడవి ఏనుగుల నుండి మరియు వర్షాకాలంలో కాలానుగుణ వ్యాధుల నుండి విశ్వాసుల పొలాలపై దైవిక రక్షణ కోసం. ఇటీవల కొత్త మిషన్ ఫీల్డ్‌కు బదిలీ చేయబడిన మిషనరీలపై ప్రభువు మార్గదర్శకత్వం మరియు అభిషేకం కోసం.

## బీజతల

### శివశంకర్ & కాంతిదేవి

ఏడు ప్రదేశాలలో ఉపవాస ప్రార్థనలు సమర్థవంతంగా జరిగాయి. దేవుని దయవల్ల, కుంజుకోచా గ్రామంలో మా విశ్వాసి అంత్యక్రియలు సజావుగా జరిగాయి. లక్ష్మి, బెస్రా, తులారి హెంబ్రోమ్ మరియు లక్కీ సోరెన్ నిరాశ నుండి స్వస్థత పొందారు. ఏడుగురు వ్యక్తులు క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించారు.

క్షయ వ్యాధి నుండి సాల్కే సోరెన్, క్యాన్సర్ నుండి షార్బ్ టుడు, నిరాశ నుండి సాంబా నాయక్ మరియు తీవ్రమైన కడుపు నొప్పి నుండి సురై టుడు స్వస్థత కోసం. లక్ష్మి హెంబ్రోమ్ మరియు లక్షు హెంబ్రోమ్ సుఖప్రసవం కొరకు. బంధ, కుదురియా, కనికపూర్, కుంజుకోచా, లోసాడి, సందిగమాన్, తోడసాయి, మనిసాక్, బెల్పహాడి, కిజిరియా, కోడి, పలుజోడి, సంపుడా మరియు లోహగాని గ్రామాలలో చాలామంది క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించునట్లు.

## పరిచర్య అత్యంత విలువైనది!

కైలాష్ మధ్యప్రదేశ్‌లోని ఖర్గోన్ మిషన్ ఫీల్డ్‌లోని ప్రేమ్ నగర్‌కు చెందిన కొత్త విశ్వాసి. ఒకరోజు అతని భార్య తమ ఒకటిన్నర సంవత్సరాల కుమార్తెను ఇంట్లో వదిలి బట్టలు ఉతకడానికి బయటకు వెళ్ళింది. ఆ బిడ్డ ఇంట్లో ఆడుకుంటుండగా, ప్రమాదవశాత్తు నీటి తొట్టిలో పడిపోయింది. తల్లి ఇంటికి తిరిగి వచ్చినప్పుడు, తన కుమార్తె మాట్లాడకుండా చలనం లేకుండా పడి ఉండడం చూసి బిడ్డ కోసం ఏడుస్తోంది. గ్రామస్తులు గుమిగూడారు. అప్పుడు కైలాష్ ఇంటికి తిరిగి వచ్చి తన కుమార్తె కోసం ప్రార్థించాడు. నాలుగు గంటల ప్రార్థన తర్వాత, ఆ బిడ్డ స్పృహలోకి తిరిగి వచ్చింది. గుమిగూడిన గ్రామస్తులు ఆ అద్భుతాన్ని చూసి ఆశ్చర్యపోయారు మరియు యేసుక్రీస్తును మహిమపరిచారు. దీని ద్వారా దేవుడు ఇప్పుడు గ్రామంలో కొత్త ప్రార్థనా బృందం ఏర్పడటానికి సహాయం చేశాడు.

**22**
**డిసెంబర్**
**సోమవారం**

# గుజరాత్

## ఆహ్వా

### విఘ్నేశ్వరన్ ఎన్ & ఏంజెలిన్ ఎం

ఆనంది బెన్ శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది మరియు రక్త వాంతులు నుండి ప్రభువు దయతో స్వస్థపరిచాడు మరియు మొగుపడ గ్రామానికి చెందిన బాను బెన్ ను ప్రార్థన ద్వారా క్యాన్సర్ నుండి ప్రభువు స్వస్థతపర్చాడు. 12 సంవత్సరాల నిరీక్షణ తర్వాత జయసం బాయి మరియు బన్నిలా కుటుంబాలు బిడ్డతో ఆశీర్వదించబడ్డాయి. సీతారాం బాయి మరియు గుండా బెన్ పక్షవాతం నుండి స్వస్థత పొందారు మరియు మోహన్ బెన్ కంటి వ్యాధి నుండి కోలుకున్నారు. మాంధ బెన్ ను పాము కాటు నుండి కూడా ప్రభువు రక్షించాడు. నాలుగు సంవత్సరాల జప్నా బెన్ దేవుని దయతో నడవడానికి మరియు వినేష్ బాయి చేతి పగులు నుండి పూర్తిగా కోలుకోవడానికి. రమేష్ బాయి నిరాశ నుండి స్వస్థత కోసం మరియు వరదల ముప్పులో ఉన్న విశ్వాసుల వ్యవసాయ పొలాలపై ప్రభువు రక్షణ కోసం. క్యాన్సర్ చికిత్స పొందుతున్న హరితా బెన్ పూర్తిగా కోలుకోవడానికి మరి యు కణితి శస్త్రచికిత్స తర్వాత క్యాన్సర్ లేదని నిర్ధారించడానికి రఘుబాయి బయాప్సీ ఫలితాల కోసం.

## వసావ అనువాదం

### దెబోర విజయ రాణి

1 దినవృత్తాంతములు 24-29 మరియు 2 దినవృత్తాంతములు 1 లోని లేఖన భాగాలను పూర్తి చేసి తనిఖీ చేసినందుకు, 1 సమూయేలు 18-31 యొక్క అనువాదం, సమీక్ష మరియు డిజిటల్ టైప్‌సెట్టింగ్‌ను బట్టి, కట్యాచ్ చర్చికి చెందిన కాళీ బెన్‌ను గర్భాశయంలో సమస్య నుండి స్వస్థత పొందుకున్నందుకు. వర్షాకాలంలో అంటు వ్యాధులు మరియు విషపూరిత కీటకాల నుండి మన విశ్వాసులకు రక్షణను బట్టి.
2 దినవృత్తాంతములు అనువాదంలో దేవుని మార్గదర్శకత్వం మరియు జ్ఞానం కోసం. సీనియర్ అనువాదకుడు రెవరెండ్ రాజేంద్రన్ మరియు అతని సహాయకుడు దేజ్జీబాయి వసావకు దేవుని నడిపింపు కొరకు. కట్యాచ్ విశ్వాసులైన సోమి బె న్ తుంటి నొప్పి నుండి మరియు మంజు బెన్ తల తిరుగుడు నుండి స్వస్థత కోసం. గజ్రీ బెన్ కుమార్తె కల్పేష్ తన కుటుంబంతో కలిసి ఆరాధనలో చేరడానికి మరియు విశ్వాసంలో ఎదుగునట్లు.

## యెహోవా షమ్మా!

ఉత్తరాఖండ్‌లోని నానక్‌మట్ట ఫీల్డ్‌లోని దేవోరి గ్రామానికి చెందిన విశ్వాసి కుల్దీప్ సింగ్ రిక్షా పుల్లర్‌గా పనిచేస్తున్నాడు. ఒక రాత్రి 8 గంటల ప్రాంతంలో ఇంటికి తిరిగి వస్తుండగా, అకస్మాత్తుగా రోడ్డుకు అడ్డంగా నిలబడి ఉన్న ఒక పెద్ద పులిని ఎదుర్కొన్నాడు. భయపడి, యేసు తనను రక్షించమని హృదయపూర్వకంగా ప్రార్థించాడు. తక్షణమే పులి అతనికి హాని చేయకుండా అడవిలోకి తిరిగి నడిచింది. తనను రక్షించిన దేవుడిని స్తుతిస్తూ కుల్దీప్ సింగ్ సురక్షితంగా ఇంటికి చేరుకున్నాడు. దేవునికి మహిమ కలుగుగాక!




*పుట్టిన రోజు*

శ్రీమతి అర్చన మోహన్

## మానస

### చెల్లదురై జె & కనకనేశం

పూనం బెన్ సుఖప్రసవంను బట్టి, పోలీసు శాఖలో పనిచేస్తున్న మన విశ్వాసి ప్రియాంక బెన్ కు మంచి జీవిత భాగస్వామిని ఇచ్చినందుకు. కలత్రా గ్రామంలో సువార్తకు అనుకూల పరిస్థితుల ను బట్టి, అక్కడ మంగజ్ మరియు అతని భార్య సుశీలా బెన్ ఉత్సాహంగా సువార్తను విన్నారు. పటేల్ ఇంట్లో ఆదివారం ఆరాధన సేవలు జరుగుతున్నాయి.

పార్వతి బెన్ మరియు సంజయ్ బాయి పటేల్ మానసికరుగ్మత నుండి స్వస్థత పొందాలని దక్ష నిరాశకరమైన పరిస్థితి నుండి బయటకు వచ్చునట్లు. పాము కాటు నుండి పునాజర పూర్తిగా కోలుకోవాలని. పర్మార్, వాగరి, పటేల్, టక్కూర్, సెన్మా మరియు రాయల్ సమాజాల ను క్రీస్తు ప్రేమ ద్వారా చేరుకోగలుగునట్లు. మంగాజీ బాయి కుమారులు యేసుక్రీస్తులో రక్షణను అనుభవించాలని మరియు శాంతన్ బెన్ మరియు నవీన్ బాయిలకు స్పష్టమైన దృష్టిని పునరుద్ధరించాలని.

## సూరత్

### మాథవరాయ్ (రిటైర్డ్) & జెబతంగం

మహిళా సమావేశానికి హాజరైన కుషుం ఇప్పుడు చర్చి సేవలలో క్రమంగా హాజరవుతున్నది. నిషా బెన్ను పెద్ద ప్రమాదం నుండి ప్రభువు రక్షించాడు మరియు ఆదివారం విబిఎస్ టీచర్స్‌కు ఫల వంతమైన శిక్షణను ఇవ్వడం జరిగింది. మహిళా సమావేశం గొప్ప ఆశీర్వాదకరంగా జరిగింది. తీవ్రమైన గుండె నొప్పి నుండి జమునా బెన్ను ప్రభువు స్వస్థపరిచాడు మరియు ఇరవై రోజులుగా మంచం పట్టిన ఈము బాయి స్వస్థతను పొందుకుంది. ధంజీ బాయికి మంచి ఉద్యోగాన్ని ప్రభువు అనుగ్రహించాడు.

ఈ ఫీల్డ్‌లో నమ్మకంగా పరిచర్య చేయడానికి అంకితభావంతో ఉన్న స్థానిక సువార్తికుల ను ప్రభువు సిద్ధపరచునట్లు. తమ కుమార్తెను కోల్పోయిన జమునా బెన్ మరియు సుర్జీ బాయిలకు దైవిక ఓదార్పు కోసం. పండైసారా ప్రాంతంలో ఆదివారం సేవలు సజావుగా మరియు అంతరాయం లేకుండా నిర్వహించడం కోసం మరియు నౌసారి మరియు సనా ప్రాంతాలలో పరిచర్య ఫలవంతంగా జరుగునట్లు. చర్చి పెద్దలు, మహిళల శిబిరం మరియు యువజన శిబిరం మరియు జరగబోయే సమావేశాలపై దేవుని ఆశీర్వాదం కోసం.

ఉపవాస
ప్రార్థన దినం




***పుట్టిన రోజు***

శ్రీమతి వేణి జాన్, సిఫార జెన

## మెహసానా

### శంభునాథ్ నాయక్ & రాజేశ్వరి ప్రధాన్

తీవ్రమైన మోకాలి నొప్పి కారణంగా నడవలేక పోయిన ఆనంది మాసి ప్రార్థనల ద్వారా కోలుకుంది. ప్రభువు సోనాల్ బెన్‌ను మానసికరుగ్మత నుండి విడిపించాడు, ఆమె తన పనిని తిరిగి ప్రారంభించేలా చేశాడు. ఇపుడోడా గ్రామంలో జరిగిన అన్వేషకుల శిబిరంలో చాలామంది సువార్తను విన్నారు మరియు ఆకాష్, కమల్ సువార్త ఆసక్తిగా వింటున్నారు.

ఈ ఫీల్డ్‌లో ఆరాధనకు తగిన స్థలాన్ని ప్రభువు అందించాలని మరియు పాలన్పూర్ ప్రాంతంలో సువార్త పరిచర్య కొరకు. ఆకాష్ తగిన జీవిత భాగస్వామి కొరకు. గీతా బెన్, లక్ష్మణ్ బాయి, వర్ష బెన్, గోకిలా బెన్, పర్మార్ బెన్, బిందు బాయి మరియు దినేష్ బాయి రక్షణ కొరకు. సోనా బెన్ అనారోగ్యం నుండి స్వస్థత పొందాలని మరియు వితంతువు విశ్వాసి సుందరి బెన్ మరియు ఆమె పిల్లల విద్య మరియు భవిష్యత్తు కొరకు, ప్రభువు ఆమెకు మంచి ఉద్యోగం అనుగ్రహించునట్లు.

## మోటపొండా

### మార్కస్ మాల్టో & సారా మాల్టో

గోర్భోర్లి గ్రామానికి చెందిన సంజయ్ పనిలో ఉన్నప్పుడు విద్యుత్ షాక్‌కు గురై 15 అడుగుల దూరంలో పడినప్పుడు ప్రభువు అతనిని అద్భుతంగా రక్షించాడు. విశ్వాసులు ప్రభువుకు కృతజ్ఞతతో పంట పండుగను ఆనందంగా జరుపుకున్నారు మరియు బాబిర్కడక్ గ్రామంలో జరిగిన మూడు రోజుల ఉపవాస ప్రార్థన ద్వారా చాలామంది విశ్వాసంలో బలపడ్డారు.

శిబిరానికి హాజరైన యువత ప్రభువుకు పూర్తిగా అంకితభావంతో జీవించాలని మరి యు ఉద్యోగాల కోసం చూస్తున్నవారు తగిన ఉద్యోగాలతో ఆశీర్వదించబడాలని. వెనుకబడిన విశ్వాసులు పశ్చాత్తాపపడి ప్రభువు వద్దకు తిరిగి రావాలని. దేవుని పిలుపును నెరవేర్చడానికి మిషనరీలు శ్రమిస్తున్నప్పుడు దేవుని నిరంతర ఆశీర్వాదం కోసం మరియు మిషనరీ సారా మాల్టో కాలులో నిరంతర దురద నుండి పూర్తిగా స్వస్థత పొందాలని.




***పుట్టిన రోజు***

శ్రీమతి లిబెని జెమి జాన్ ఎజుంగ్

## బోడేలి & దభోయ్

### యేసు బాబు & ఉషా ఎస్

పాము కాటు నుండి విశ్వాసులను రక్షించినందుకు మరియు దురాత్మ ప్రభావం నుండి బిమ్లి పొందిన విముక్తిని బట్టి. మొటిమలతో బాధపడుతున్న సమీర్ శస్త్రచికిత్స తర్వాత కూడా ఎటువంటి ఫలితం లేని స్థితిలో చర్చిలో ప్రార్థన చేసి అద్భుతంగా స్వస్థత పొందాడు. థాల్నగర్ గ్రామంలో జరిగిన రాత్రి సమావేశంలో అనేక మంది ఆలయ పూజారులు మరియు మత గురువులు హాజరై సువార్తను విన్నారు.

అక్కట గ్రామంలోని రణజిత్ కుటుంబానికి స్వస్థత కోసం, తన భార్యను కోల్పోయిన సర్దార్ బాయి మరియు అతని ముగ్గురు పిల్లలకు ఓదార్పు కొరకు. గృహ హింసను ఎదుర్కొంటున్న మంజులీకి ధైర్యం మరియు రక్షణ కోసం. రైతుల గురించి తప్పుడు వార్తలను వ్యాప్తి చేసే మరియు యువత మరియు చర్చి పెద్దల మధ్య శత్రుత్వాన్ని ప్రోత్సహించే వారు పశ్చాత్తాపపడి మన ప్రభువు ప్రేమను అనుభవించడానికి.

## ఝులోద్

### ఆల్బర్ట్ సంతోష్ రాజ్ & ఏంజెల్‌రాజ్

మువాడా గ్రామానికి చెందిన సుక్రం మరియు జలంపురి గ్రామానికి చెందిన మహీంద్రా బాయి కుటుంబాలు విశ్వాసుల గుంపులో చేరాయి. టైఫాయిడ్ నుండి వనితా బెన్‌ను, ఛాతీ నొప్పి నుండి శాంతారికా బెన్‌ను మరియు మంచం పట్టిన దర్సింగ్ బాయిని ప్రభువు స్వస్థపరిచాడు.

జలంపురి గ్రామంలో చర్చి నకాలంలో పూర్తి కావడానికి మరియు దినేష్ బాయి మరియు పాయల్ బెన్ కుటుంబాలకు వారసత్వ బహుమతిని ప్రభువు అందించాలని. పక్షవాతం నుండి కల్పేష్ బాయికి, క్యాన్సర్ నుండి మంజులా బెన్ మరియు టైఫాయిడ్ నుండి రాంసింగ్ బాయికి వైద్యం కోసం. సుమితా బెన్ తగిన జీవిత భాగస్వామి కొరకు. ఉష సురక్షితమైన ప్రసవం కొరకు, అనిల్ బాయి పరీక్షలలో రాణించడానికి మరియు సిమ్మాన్ బాయి క్రమం తప్పకుండా చర్చికి హాజరు కావడానికి. జలోత్ చిల్డ్రన్స్ హోం స్థాపించడానికి ప్రభువు సరైన భూమిని అందించాలని.




*పుట్టిన రోజు*

శ్రీమతి స్వాతి జయప్రకాష్

# దాద్రా నగర్ హవేలి

## సిల్వస్సా

### డేవిడ్‌సన్ రాజాసింగ్ & కన్మణి

20 చర్చిలలో యువత కోసం బైబిలు అధ్యయన బృందాలు క్రమం తప్పకుండా జరుగుతున్నాయి మరియు 21 గ్రామాల్లో రాత్రి సమావేశాలు నిర్వహిస్తున్నారు. నందా చిల్డ్రన్స్ హెూమ్‌లో మూడు రోజుల పాటు జరిగిన యువజన సమావేశంలో చాలామంది విద్యార్థులు ఆసక్తిగా పాల్గొన్నారు. ప్రార్థన ద్వారా పారు బెన్ మరియు సవిత బెన్ దంపతుల ముగ్గురు పిల్లలను దుష్టశక్తుల ఆక్రమణ నుండి ప్రభువు విడిపించాడు. హౌతల్ బెన్ పైల్స్ నుండి స్వస్థత పొందాడు మరియు అన్మోల్ న్యుమోనియా నుండి కోలుకున్నాడు.

మూర్ఛ వ్యాధితో బాధపడుతున్న మన స్థానిక సువార్తికుడి కుమారుడు విశ్వాస్ స్వస్థత కోసం, రెండు సంవత్సరాలుగా తుంటి నొప్పి కారణంగా నడవలేని సయ్యదా బాయి మరియు మూల వ్యాధితో బాధపడుతున్న కాంచన్ బెన్ స్వస్థత కోసం. ఇటీవల చనిపోయిన 17 సం॥రాల స్నేహల్ తల్లిదండ్రులపై ప్రభువు ఓదార్పు కోసం. సుమితా బెన్ మెడ పుండు నుండి స్వస్థత కోసం, వందన బెన్ సాతాను బానిసత్వం నుండి విముక్తి కోసం మరియు కాంగి బెన్ నిద్రలో నడవడం నుండి పూర్తిగా కోలుకోవడం కోసం.

## ఖాన్వెల్

### అరుల్ అసీర్ & సుగుణ ఎల్

కాలి పగులుతో బాధపడుతున్న శాంతి బెన్ ప్రార్థనల ద్వారా స్వస్థత కోసం. కిన్నోలి గ్రామానికి చెందిన మన విశ్వాసి కుమార్తెను పాము కాటు నుండి దేవుడు రక్షించినందుకు. ఈ మిషన్ ఫీల్డ్‌లో జరిగిన యువజన శిబిరంలో 450 మందికి పైగా యువకులు పాల్గొన్నారు మరియు వారిలో 19 మంది తమ జీవితాలను క్రీస్తుకు అంకితం చేశారు. గర్భాశయ కణితి మరియు రక్తహీనతతో బాధపడుతున్న నగర్ గ్రామానికి చెందిన బాలి బెన్ స్వస్థత కోసం.

ఆరు నెలల వయసున్న దీపక్ ఎక్కిళ్ళు రావడం వల్ల పాలు తాగలేకపోతున్నందున స్వస్థత కొరకు. నిరాశతో బాధపడుతున్న రజిలి బెన్, గత మూడు సంవత్సరాలుగా క్షయవ్యాధితో బాధపడుతూ నడవలేని స్థితిలో ఆసుపత్రిలో చేరిన బౌని బెన్, వివిధ వ్యాధులతో బాధపడుతున్న నైనా బెన్, రఘుబాయి మరియు రవినియా బెన్, శరీరంలో వాపుతో బాధపడుతున్న కమలి బెన్ స్వస్థత కొరకు.




*పుట్టిన రోజు*

శ్రీమతి శ్వేతా ఉపదేశ్ కుమార్,
శ్రీమతి హేమలత పాల్ రవి రాజ్

# మహారాష్ట్ర

## బోరాడి

### ఓంప్రకాష్ & సప్న

కొన్ని గ్రామాలలో సువార్త ప్రకటించబడింది మరియు దేవుని కృపతో 6 గ్రామాలలో జీసస్ ఫిల్మ్ ప్రదర్శించబడింది. 600 మందికి పైగా విశ్వాసులు విజనరీ బిలీవర్స్ మీట్‌కు హాజరయ్యారు. సతీష్ భాయ్ పొలంలో ఉన్నప్పుడు విషపూరిత పాము కాటు నుండి ప్రభువు అతన్ని రక్షించాడు. కొద్దిమంది క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించి చర్చిలో చేరారు.

షర్మిలా బాయి, వీతల్ బాయి, ప్రదిక్ బాయి మరియు రాంసింగ్ బాయిలు దురత్మ ప్రభావం నుండి, బడియా, సంజయ్, అప్పబాయి మరియు లక్ష్మణ్ బాయిలు మానసికరుగ్మత నుండి స్వస్థత కొరకు. మోహన్‌బాయి మరియు నర్సింగ్ బాయిలు మద్యపాన వ్యసనం నుండి విముక్తి పొందాలని, పాటియా బాయి మరియు బేబి బాయిలు మూత్రపిండాల వ్యాధుల నుండి, కింజల్ మూర్ఛ నుండి మరియు మహేష్ బాయి కామెర్లు నుండి స్వస్థత కొరకు. సచిన్, ధివాన్ బాయి, సుష్మా బాయి మరియు కవితి బాయిలు పక్షవాతం నుండి పూర్తి స్వస్థత పొందాలని.

## రాజౌర / అకోలా

### బసవరాజ కె & సన్మత మనోహర్

అడవి మరియు కొండ ప్రాంతాల గుండా ప్రయాణిస్తున్నప్పుడు మా మిషనరీని రక్షించినందుకు మరియు మహాదేవ్ కోజి ప్రజా సమూహంలో ఇంతరకు జరిగిన పరిచర్యను బట్టి. అనేక సవాళ్ల మధ్య ప్రభువు విశ్వాసులను బలపరిచాడు మరియు బిన్రి గ్రామంలో కొత్త కుటుంబాలు సువార్తను ఆసక్తిగా వింటున్నాయి.

మహాదేవ్ కోళి ప్రజా సమూహంలో గొప్ప ఆధ్యాత్మిక పునరుజ్జీవనం కోసం. పరిచర్య కొనసాగుతున్న గ్రామాలలో ప్రభువు కొత్త పరిచయాలను పెంచుకోవడానికి మరియు కొత్త ఆరాధన సమూహాల ఏర్పాటును నిరోధించే అడ్డంకులను తొలగించడానికి. ఒంటరిగా నివసించే మిషనరీ వృద్ధ తల్లిదండ్రులకు మంచి ఆరోగ్యం మరియు రక్షణ కోసం. ఈ ప్రాంతంలో సమర్థవంతంగా పరిచర్య చేయడానికి అవసరమైన మానసిక బలం, ఆరోగ్యం, విశ్వాసం మరియు రక్షణతో కూడిన స్వచ్ఛంద సేవకులను ప్రభువు దయచేయునట్లు.




*పుట్టిన రోజు*

డేవిడ్ మసీహ్, శ్రీమతి భరుడో చిలభాయ్ రాద్యా

## ధడ్గావ్

### ఎబినేసర్ శామ్యూల్ & జోస్న జయరాణి

చాలామంది విశ్వాసులు దురాత్మ ప్రభావం నుండి విముక్తిని పొందారు. విశ్వాసుల హృదయపూర్వక ప్రార్థనల ద్వారా పశువులను ప్రభావితం చేసే వైరల్ జ్వరం ఆగిపోయింది. వర్షాకాలంలో కూడా ఆధ్యాత్మిక మరియు శిక్షణ సమావేశాలు ఎటువంటి ఆటంకం లేకుండా కొనసాగాయి. ధడ్గావ్, దూడల్ మరియు కడుయియా గ్రామాలలో కొత్తవారు ఆరాధన సేవలకు హాజరు కావడం ప్రారంభించారు.

అరవింద్ మరియు భగత్‌సింగ్ కుటుంబాలు పూర్తికాల పరిచర్యకు తమ నిబద్ధతలో స్థిరంగా ఉండటానికి. దురాత్మల ప్రభావంతో పోరాడుతున్న విశ్వాసులు పూర్తి విమోచన పొందటానికి. వ్యక్తిగత లాభం కోసం ఇతరులను దారి తప్పిస్తున్న స్వార్థపూరిత పాస్టర్లు పశ్చాత్తాపం చెందడానికి. ప్రభువు పనిని అడ్డుకునే చీకటి శక్తులను అరి కట్టడానికి. జీవనోపాధి కోసం అక్రమ మద్యం ఉత్పత్తిపై ఆధారపడే విశ్వాసులు దానిని విడిచి వేరే ప్రత్యామ్నాయాలను చూచుకొనునట్లు.

## తలోడా

### భరణిధరన్ ఎస్ & సెల్వరాణి వి

అంబాబాని గ్రామానికి చెందిన బబ్లీ బాయి రాత్రిపూట విషపూరిత తేలు కాటుకు గురైనప్పుడు సమీపంలో వైద్య సహాయం లేని పరిస్థితుల్లో ప్రార్థన ద్వారా ప్రభువు అతన్ని అద్భుతంగా రక్షించాడు. దేవుడు గణేష్ వసంత్‌ను మద్య వ్యసనం నుండి విడిపించాడు, తద్వారా అతను క్రీస్తును తన వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించగలిగాడు. ప్రభువు సైకా బాయిని విషపూరిత పాము కాటు నుండి రక్షించాడు మరియు మా స్థానిక మిషనరీ ఆషి బాయి ప్రార్థనలకు ప్రతిస్పందనగా కుష్టు వ్యాధితో బాధపడుతున్న ఆమెను స్వస్థపరిచాడు.

గత ఐదు నెలలుగా పక్షవాతంతో బాధపడుతున్న మోహన్ సింగ్ స్వస్థత కోసం. తన విశ్వాసం కారణంగా భర్త విడిచిపెట్టిన ఊర్మిళ కొరకు. కడుపు వాపుతో బాధపడుతూ సరిగ్గా నడవలేని కోమి బాయి, కాళ్ల నొప్పితో బాధపడుతున్న పద్మ, దృష్టి లోపం ఉన్న సునీల్ స్వస్థత కోసం. ఇతర గ్రామాల నుండి వ్యతిరేకతను ఎదుర్కొంటున్న రాయ్ సింగ్ పై దేవుని రక్షణ కోసం మరియు అతను తన విశ్వాసంలో స్థిరంగా ఉండటానికి.




*పుట్టిన రోజు*
శ్రీమతి మణిసెల్వి సారథి

## చాలిస్‌గావ్

### యేసు ప్రకాష్ & సునంద బెల్లి

టైఫాయిడ్ మరియు కామెర్లు కారణంగా తక్కువ రక్త గణనతో బాధపడుతున్న వాహెల్ గ్రామానికి చెందిన వినోద్ స్వస్థత పొందాడు. టిబి నుండి సోనుబావ్ మరియు ఆస్తమా నుండి కామిని స్వస్థత కోసం. రాజాంగవ్, బోర్నార్, అప్కెట్, బోనోట్టి, మోల్డోంగారి, సింగ్గావ్ మరియు బన్రుట్ గ్రామాలలో మిషనరీలు సువార్తను ప్రకటించడానికి వీలు కల్పించినందుకు. దేవుని దయతో చాలామంది కొత్త వారు విశ్వాసుల శిబిరానికి మరియు వివిధ ప్రార్థన సమావేశాలకు హాజరయ్యారు.

శరీరంలో వాపుతో బాధపడుతున్న ఉక్కా స్వస్థత కోసం. టైఫాయిడ్ మరియు ఛాతీ నొప్పితో బాధపడుతున్న అల్కాబీ మరియు దురాత్మ ప్రభావం నుండి సమాధాన్ విముక్తి పొందాలని. అద్భుతాన్ని అనుభవించిన వారు మరియు సువార్తను విన్న వారు నిజమైన సజీవమైన యేసుక్రీస్తుపై విశ్వాసం ఉంచడం కోసం.

# తెలంగాణ

## ఆదిలాబాద్

### సంధ్యా నాయక్ & రత్నమ్మ

వడకం గ్రామంలో మన విశ్వాసి స్వర్ణ కుమార్తె సురక్షితంగా ప్రసవంను బట్టి. చాలా సంవత్సరాల ప్రార్థన తర్వాత జయనూర్ గ్రామానికి చెందిన ఎలీషా – స్వాతిని దేవుని వివాహం చేసుకున్నాడు. గత మూడు నెలలుగా గుండె జబ్బుతో బాధపడుతున్న ఇందిరవల్లి చర్చికి చెందిన సోర్నా స్వస్థత పొందింది.

విశ్వాసంలో వెనుకబడిన ఇందిరవల్లి గ్రామంలోని మూడు కుటుంబాలు పశ్చాత్తాపపడి ప్రభువు వద్దకు తిరిగి వచ్చునట్లు. ఇందిరవల్లి చర్చిలో గందరగోళ పరిస్థితులను కల్పించిన విశ్వాసుల మార్పు కొరకు. చర్చిలోని విశ్వాసులకు దేవుడు తగిన జీవిత భాగస్వాములను అందించడానికి.

## మనల్ని ఎన్నడూ వదులుకోని ప్రభువు!

పంజాబ్‌లోని అమృత్‌సర్ మిషన్ ఫీల్డ్‌లోని బల్లా గ్రామానికి చెందిన కక్కంటి కౌర్, తన భర్తచే వదిలివేయబడి గర్భాశయ క్యాన్సర్‌తో పోరాడుతోంది. ఆమె తీవ్రమైన కడుపు నొప్పి, జ్వరం, ఆకలి లేకపోవడం మరియు దురాత్మచే కూడా పీడించబడింది. మిషనరీలు ఆమెను సందర్శించి హృదయపూర్వకంగా ప్రార్థించినప్పుడు, దేవుడు ఆమెను అద్భుతంగా అన్ని వ్యాధుల నుండి స్వస్థపరిచాడు మరియు దురాత్మ యొక్క హింస నుండి ఆమెను విడిపించాడు. ఆమె ఆదివారం సేవ సమయంలో తన సాక్ష్యాన్ని సంతోషంగా పంచుకుంది మరియు దేవుని నామాన్ని మహిమపరిచింది. ఆమె ఇప్పుడు తన విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకోవడానికి సిద్ధమవుతోంది. హల్లెలూయా!




### పుట్టిన రోజు

పి. అన్నయ్, జి. అరుణ్ కుమార్,
డి. డానియేల్ మార్వెల్‌రాజ్

# ఆంధ్రప్రదేశ్

## పలమనేరు

### పాల్ కుప్పుస్వామి పి & శైలా కె

ముసలిమడుగు చర్చిలో జరిగిన చర్చి పెద్దల సమావేశంలో 50 మంది పెద్దలు పాల్గొని గొప్పగా ఆశీర్వదించబడ్డారు. బేతినపల్లి గ్రామంలో ప్రభువు కొత్తగా పరిచర్యకు ద్వారాలను తెరిచాడు మరియు విశ్వాసి గంగాధర్ అప్పినపల్లి చర్చికి సంగీత వాయిద్యాలను బహుకరించాడు. వెనుకబడిన ఐదు కుటుంబాలు పశ్చాత్తాపపడి ఆనందంగా చర్చిలో సహవాసాన్ని తిరిగి ప్రారంభించాయి.

హరికృష్ణ మరియు కంగనా కుటుంబాలు చర్చితో క్రమం తప్పకుండా ఆరాధనలో ఐక్యంగా ఉండాలని మరియు వెంకట్, రమణ, సుబ్బయ్య మరియు అనిత కుటుంబాలు క్రీస్తుపై తమ విశ్వాసాన్ని ధైర్యంగా బహిరంగంగా ఒప్పుకోవాలని. ఎస్వీ పల్లి మరియు ప్రా కాత్రికా గ్రామాలలో చర్చిల నిర్మాణానికి దేవుడు తగిన భూమిని అందించాలని. విడిపోయిన జంట శ్రావణి – డేవిడ్ యొక్క సయోధ్య కోసం. తలపల్లి విశ్వాసులు ఆరాధన సేవలకు హాజరు కావడంలో స్థిరంగా ఉండాలని. క్యాన్సర్‌తో బాధపడుతున్న జయమ్మ మరియు రుతమ్మ కొరకు; ఆర్థరైటిస్‌తో విశ్వనాథ్, డయాబెటిస్‌తో సుబ్రమణ్యం మరియు సుగుణమ్మ; వృద్ధాప్యంలో మంచం పట్టిన మరక్క మరియు ఆమె శరీరంలో ఒక వైపు పక్షవాతం నుండి స్వస్థత కొరకు.

## రొడ్డం

### దేబదత్తా లిమా & సోనియా రాణి

లికిత గర్భంలో ఉన్న కవల పిల్లలలో ఒకరు చనిపోయినప్పుడు, మరొక కవల మరియు తల్లిని రక్షించడం కష్టమని వైద్యులు చెప్పగా విశ్వాసులు తీవ్రంగా ప్రార్థించారు మరియు ప్రభువు లికితకు సురక్షితమైన ప్రసవాన్నిచ్చాడు. అంటు వ్యాధితో బాధపడుతున్న మంజు శిశువు ప్రార్థన ద్వారా కోలుకుంది, ఆకాష్ కుమారుడు రక్త రుగ్మత నుండి నయమయ్యాడు మరియు అరుణ యొక్క మేకలు అనారోగ్యం నుండి కోలుకున్నాయి. దేవుడు మన మిషనరీలను రోడ్డు ప్రమాదం నుండి రక్షించాడు.

శ్రీనివాస్ కిడ్నీ వ్యాధి నుండి, సబ్రిష్ కంటి వ్యాధి నుండి, ఎలిజబెత్ కాలు విరిగిపోయినందుకు, సీతప్ప కామెర్లు నుండి, దివ్య రొమ్ము కణితి నుండి కోలుకోవాలని. సవితమ్మ, రాజశేఖర్, రాంబాబు, అరవింద్, సువతి మరియు లక్ష్మి యేసుక్రీస్తులో రక్షణను అనుభవించాలని. చాలా కాలంగా బిడ్డల కొరకు ఎదురుచూస్తున్న సునీత కొరకు. రాజప్ప కుటుంబం ఆర్థిక ఇబ్బందుల నుండి విముక్తి కోసం మరియు రాజి, రామాంజీ, వేణుగోపాల్ మద్యపాన వ్యసనం నుండి విముక్తి పొందాలని.

ఉపవాస
ప్రార్థన దినం

31
డిసెంబర్
బుధవారం

*పుట్టిన రోజు*
చౌదరి రాజేష్ ధల్లేభాయ్, అనిల్ మహలి

## కొత్తచెరువు
### దేశాయ్ దిలీప్‌భాయ్ &
### విన్యాభాయ్ రంధే లక్ష్మీబెన్

ప్రార్థన ద్వారా అధిక రక్తపోటు నుండి లక్ష్మీ అమ్మకు దేవుడు ఇచ్చిన స్వస్థతను బట్టి. ఇంట్లోకి పాము ప్రవేశించినప్పుడు ఆమె నిస్సహాయంగా ప్రార్థనలో ప్రభువు వైపు చూసినప్పుడు లక్ష్మీ దేవమ్మకు దేవుడు ఇచ్చిన రక్షణను బట్టి. జ్వరం మరియు పక్షవాతం నుండి అంజినీయాను దేవుడు స్వస్థపరిచాడు.

అజయ్, ధనంజయ్ మరియు పీటర్ కు తగిన ఉద్యోగాలు లభించేలా దేవుడు సహాయం చేయునట్లు. ఉపేంద్ర మరియు నరసింహ మూర్ఛవ్యాధి నుండి స్వస్థత పొందుకొనునట్లు. ప్రార్థన సమావేశాలు నిర్వహించకుండా ఇబ్బందులకు గురిచేస్తూ అడ్డుకుంటున్న లింగ పహారీ ప్రజల పశ్చాత్తాపం కోసం. కుటుంబంలో మరియు గ్రామ ప్రజలతో సమస్యల కారణంగా వెనుకబడిన నరసమ మరియు గంగాధరి కుటుంబం కోసం.

# తమిళనాడు
## అంచెట్టి
### డేవిడ్ నికల్సన్ ఐవీ

కొన్ని కొత్త గ్రామాలలో సువార్త ప్రకటన జరిగింది. ఫాలోఅప్ పరిచర్య బృందాలు నాలుగు గ్రామాలలో ఫాలోఅప్ సందర్శనలు నిర్వహించాయి. జిక్కందపల్లి చర్చిలో పూర్తి రాత్రి ప్రార్థనలలో ముప్పై మందికి పైగా పాల్గొన్నారు. వివిధ అనారోగ్యాలు మరియు ప్రమాదాల నుండి మన విశ్వాసులపై ప్రభువు రక్షణను బట్టి.

పులికల్, కావేరిపురు, బెల్పట్టి, తిమ్మంతోట్టి, దేవంతోట్టి, గౌరిపాళయం, పూంజోలై మరియు మంజుకొండహళ్లి గ్రామాలలో సువార్త ప్రకటించడానికి ద్వారాలు తెరువబడునట్లు. క్యాన్సర్ నుండి ధమ్‌దాన్ మరియు ధరాబాయిల వైద్యం కోసం. గుండె జబ్బుల నుండి శేఖర్, బాబు, తంగ కుమార్ స్వస్థత కొరకు. షెమిలా చెవి మరియు వెన్నుముక వ్యాధుల నుండి మోహనమ్మ డయాబెటిక్ కాలు గాయం నుండి, పీటర్ మరియు అన్నల్ బలహీనత కారణంగా నడవలేని స్థితి నుండి. సదాశివం, రాజన్, నాగరాజ్, గోపీనాథ్, సెల్వం, కృష్ణన్ మరియు తిరునావుక్కరసు మద్య వ్యసనం నుండి విముక్తి కొరకు.

# 413
# మిషనరీ ఆల్బం



## శ్రీ హరి బాబు & శ్రీమతి పంకజం గార్ల కుటుంబం

సహో. గుండ్ర హరిబాబు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పల్నాడు జిల్లా గోగుల పాడు గ్రామంలో నివసించే శ్రీ.చంద్రయ్య (మత్తయ్య, లేటు) - శ్రీమతి అంకమ్మ దంపతులకు 5వ సంతానంగా, 1980 అక్టోబర్ 10 వ తారీఖున జన్మించారు. చిన్ననాట, నోటి మాంద్యంతో బాధపడుతూ ఉన్న హరిబాబు ఎంతో బాధతో, స్వాంతనకై ఎదురుచూస్తూ ఉండేవాడు. కళాశాలలో చదువుతున్నప్పుడు, 2000 జనవరి 28వ తారీఖున ఆయన ఒక ప్రార్థనా కూడికకు హాజరవ్వడం జరిగింది. అక్కడ ఆయన నిజమైన శాంతి- సమాధానాలతో పాటు తాను కోరుకున్న స్వాంతననీ పొందారు.

నరసరావుపేట యుఇఎస్ఐ పరిచర్యలో ఎంతో ఆత్మీయంగా ఎదిగిన ఆయన, తన బంధువులు స్నేహితులతో సువార్తను పంచుకుంటూ ఉండేవారు. దేవుడు ఆయనతో, తన వ్యక్తిగత దైవధ్యానాల్లో అబ్రహాము జీవిత గాధ (ఆది 12:1-4) మోషే (నిర్గమ 3-4) ల ద్వారా మాట్లాడటంతో, ఆయన తన దైవ పరిచర్యా పిలుపును నిశ్చయం చేసుకున్నారు. మొదట్లో వీరి కుటుంబ సభ్యులు ఆయన మిషనరీ పరిచర్యా ప్రయాణాన్ని అడ్డుకున్నా, తర్వాత వారూ ఆయనకు సహాయ సహకారాలు అందించడం ప్రారంభించారు. 2005 సంవత్సరంలో, గుంటూరులోని ఆంధ్ర క్రైస్తవ కళాశాలలో నిర్వహించబడిన ఎఫ్ఎంపిబి రాష్ట్ర సదస్సుకు హరిబాబు హాజరయ్యారు. ఆ తర్వాత 2006 వ సంవత్సరంలో, ఎఫ్ఎంపిబి వారి సాధారణ వాలంటీరుగా పరిచర్య చేస్తూ 2007 జూన్ 13 వరకు గుంటూరు- విజయవాడ ప్రాంతాల్లో ఎఫ్ఎంపిబి పరిచర్యా ప్రోత్సాహక మిషనరీగా ఎంపికయ్యారు. ఆ తరువాత ఎన్ఐఎం నందు ఒక సంవత్సరం పాటు మిషనరీ శిక్షణ తీసుకుని, 2009లో ఉత్తర గుజరాత్ లోని లుసాడియ మిషను ఫీల్డ్‌లో పథనిర్దేశక మిషనరీగా పరిచర్య చేయుటకై పంపబడ్డారు. ఈ పరిచర్యా సమయంలోనే వీరి తల్లిదండ్రులు కూడా రక్షింపబడ్డారు. శ్రీ హరి బాబు వివాహం కుమారి పంకజం గారితో 2010 సెప్టెంబర్ 24వ తారీఖున జరిగింది. అప్పటికే ఆమె గుజరాత్ రాష్ట్ర ఝూవ్డా ఎఫ్ఎంపిబి పాఠశాలలో మిషనరీగా పరిచర్య చేస్తూ ఉన్నారు.

సహోదరి పంకజం గారు తమిళనాడు రాష్ట్ర తిరునల్వేలి జిల్లా శివంతిపురం గ్రామ వాస్తవ్యులైన శ్రీ ఆర్ జి. సుబ్బురాజు (లేటు) - శ్రీమతి రాజమ్మ (లేటు) దంపతులకు రెండవ సంతానంగా, 1982 మే 13 వ తారీఖున జన్మించారు. పాఠశాలల్లో చదువుతున్నప్పుడే ఆమె తన తల్లిని కోల్పోవడంతో ఎంతో విచారభరిత జీవితాన్ని జీవిస్తూ ఉండేవారు. ఆమె ఇంటి ప్రక్కన ఉండే శ్రీమతి బ్యూలా పాన్ రాజు గారి నడిపింపులో, 2004వ సంవత్సరంలో క్రీస్తుని తన సొంత రక్షకునిగా అంగీకరించి శాంతి సమాధానాలు పొందారు. 2007వ సంవత్సరంలో ఆమె సంపూర్ణ కాల పరిచర్యా పిలుపు పొందారు. అందుకు మొదట్లో వారి తండ్రిగారు అంగీకరించకపోయినా, ఆమె సోదరుడు గోతాంద రామరాజు ఆమె నిర్ణయానికి సహకారిగా నిలిచారు. దానితో ఆమె ఎఫ్ఎంపిబి వారి ఇంటర్వ్యూకు హాజరై 2007 జూన్‌లో మిషనరీగా ఎంపికయ్యారు. ఝూన్సీలోని ఎన్ఐఎం లో ఒక సంవత్సర కాల శిక్షణ తీసుకున్న ఆమె, కొంతకాలం పాటు చించిపాద ఎఫ్ఎంపిబి చిల్డ్రన్ హోం లో పరిచర్య చేశారు. ఆ తరువాత 2008 జులై 8వ తారీఖున ఝూవ్డా పాఠశాలలో మిషనరీ ఉపాధ్యాయురాలిగా నియమించబడ్డారు.

2010లో హరిబాబు గారితో వివాహానంతరం ఈమె 2012 ఆగస్టు వరకు లుసాడియా మిషన్ ఫీల్డ్‌లో తమ పరిచర్యను కొనసాగించారు. ఆ తరువాత, ఝూవ్డా పాఠశాల అవసరాల నిమిత్తం వీరిని ఝూవ్డాకు బదిలీ చేయడం జరిగింది. 2017 మార్చి 22 నుండి 2022 జులై 16 వరకూ వీరు పీపల్‌వాడ బాలికల హాస్టల్ నిర్వహణా బాధ్యతలు కూడా చేపట్టారు. దానితో పాటు పాఠశాల నిర్వహణా బాధ్యతలు కూడా తీసుకుని దైవ పరిచర్య చేశారు.

ప్రస్తుతం వీరిరువురూ ఝూవ్డా లో పరిచర్య చేస్తున్నారు. అక్కడ హరిబాబు ఎఫ్ఎంపిబి వారి సెయింట్ థామస్ ఇంగ్లీష్ మాధ్యమిక మరియు మాధ్యమికోన్నత పాఠశాలకు ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తూ ఉండగా పంకజం గారు ఝూవ్డా హాస్టల్ ను పర్యవేక్షిస్తున్నారు. దేవుడు ఈ దంపతులను ఇద్దరు కుమారులతో ఆశీర్వదించారు. 2011 నవంబర్ 11న జన్మించిన ఇస్సాక్ రాజ, ఇప్పుడు 9వ తరగతి చదువుతున్నాడు. 2017 జనవరి 22న జన్మించిన జాన్ మాథ్యూ, ఇప్పుడు 6వ తరగతి చదువుతున్నాడు. వీరిద్దరూ దోహ్నపూర్ సంతోష విద్యాలయాలోనే విద్యాభ్యాసం చేస్తున్నారు.

ఈ మిషనరీ కుటుంబాన్ని, వారి పరిచర్యను మీ ప్రార్థనలలో ఎత్తి పట్టుకోగలరు.

మేలు చేయుట నీ చేతనైనప్పుడు దాని పొందదగిన వారికి చేయకుండ వెనుక తియ్యకుము.
సామెతలు 3:27

జార్ఖండ్ రాష్ట్రంలోని మాల్తో విశ్వాసుల పిల్లల ప్రాథమిక విద్యకు సహకరించే సదుద్దేశ్యంతో...

**FMPB కాకినాడ సమర్పించు**

# కార్నివల్ 2026

మిషనరీ సాక్ష్యములు,
పసందైన ఆహార పదార్థములు,
స్నాక్స్, నోరూరించే బిర్యానీ, వివిధ వంటకాలు,
వీడియో ప్రెజెంటేషన్స్, వేలం పాటలు.

## 2026 జనవరి

**26** సోమవారం
ఉ॥ 8 గం॥ల నుండి
సా॥ 4 గం॥ల వరకు









**స్థలం**
క్రెగ్ మెమోరియల్
బాప్టిస్టు చర్చి,
కాకినాడ.

**రండి పాల్గొనండి**

పాస్టర్ శామ్ చిన్ని 98491 87377 | డా॥ ప్రసన్న కుమార్ 93947 40317 | బ్రదర్ డి.వి.డి. సుధాకర్ 99517 55411

ఆహ్వానించువారు : కాకినాడ FMPB ప్రార్థనా దళ సభ్యులు

రాష్ట్ర కార్యాలయం : 6-21-2/1, ఈస్ట్ పాయింట్ కాలనీ, చిన వాల్తేర్, వైజాగ్ - 17
సెల్ : 94903 87594, 94903 73347.
లోకల్ వాలంటీర్ : బ్రదర్ ఎమ్. శ్యామ్ కుమార్, సెల్ : 9908063368

Wishing you a joyful Christmas and a blessed New Year 2026 filled with peace, hope, and new beginnings!

***Published by:*** S. John Berlin on behalf of Friends Missionary Prayer Band from 29, High School Road, Ambattur, Chennai 600 053. Tel. 044-2657 0404 E-mail: info@fmpb.org ***Printed by:*** Rasi Graphics (P) Ltd. No. 40, Peters Road, Royapettah, Chennai - 600014. ***Editor: S. John Berlin***